R. N. D. Reg

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 18-12-70

కుమార్ ఏజన్సీస్
Tel 1033
చిన్నబజారు - నెల్లూరు.
దాశప్రకాశ్ ఐస్‌క్రీమ్,
డ్రై ఫ్రూట్సు, బిస్కెట్సు,
జనరల్ మర్చంట్సు.
-: స్టాకిస్టులు :-
రూబీ రెడీ ఫుడ్స్ - మద్రాసు.

సంజీవని

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 50

20-12-70 ఆదివారంనుండి
ఉదయం ఆటతో ప్రారంభం
నెల్లూరు శ్రీ లీలామహల్లో
The Ten Commandments
ది టెన్ కమాండ్‌మెంట్సు
ఇదే ఆఖరుసారిగా ఇండియాలో
చూపబడును.
ఆటలు: 2 గం. 6 గం. 10 గం.

పార్టీ సమావేశ చర్చలు

మంత్రులమీద దాడి, నాయకుని పొగడ్త

-ఇందులో ముఖ్యమంత్రి ప్రేరణవుందా?

పర్యవసానం మంత్రివర్గంలో మార్పులు

మంత్రులు పెరుమాళ్లు, రాజనరసింహ, పురుషోత్తమ రెడ్డి నిష్క్రమించవలసి వస్తుందా? హోంశాఖ వెంగళరావుగారికింద వుండకుండా పోతుందా?

కాంగ్రెస్‌పార్టీ సమావేశాల్లో నిర్దుష్టమైన విషయాలపైన నిస్సంకోచంగా చర్చలు జరగడం అగిపోయి చాలా కాలమైంది. రాష్ట్ర కాంగ్రెస్‌సంఘం, శాసనసభాపార్టీ సమావేశాలు జరిగితే, నాయకత్వమో, ప్రభుత్వమో చేసిన నిర్ణయాలపైన రబ్బరు ముద్రలు వేయడానికో, లేక ఉపన్యాసాలయినా జరిగితే, నాయకుని గుణగణాలను స్తుతించడానికే పరిమితమవుతాయి.

అలాంటిది క్రితంవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రరాజకీయ పరిస్థితిని మూడురోజులు, రోజు నాలుగు గంటలు చొప్పున సింహావలోకనం చేసింది. పత్రికలవాళ్ళని రానివ్వలేదు కనుక వివరాలు తెలియవు కాని మూడు రోజులు మంత్రులను, మరికొందరు ప్రముఖులను దుయ్యబట్టడానికే వినియోగమయాయని, సభ్యుల ప్రసంగాలు చాలా నిర్మొహమాటంగాను తీవ్రంగాను జరిగాయని తెలిసింది. ఐతే నాయకుని పొగడ్త కూడా జరిగింది.

ఈ చర్చల పర్యవసానంగా ఒక తీర్మానాన్నికూడా ఏకగ్రీవంగా పార్టీ ఆమోదించింది. ఈ తీర్మానాన్ని దినపత్రికలన్నీ ప్రచురించాయి. ఇందులో మొదటి విషయం -కాంగ్రెస్‌సంస్థ ప్రతిష్ఠను ఇనుమడింపజేయవలసిన అవసరముందని, ప్రభుత్వం తన కార్యకలాపాలద్వారా ప్రజల్లో కలిగిందిన సౌహార్దాన్ని ఆధారంగా తీసుకొని, ప్రజలను కాంగ్రెస్‌కు సుముఖులను చేయాలనడం; ముఖ్యమైన పదవుల్లోవుంటూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం, ప్రకటనలు చేయడాన్ని నిరసించడం రెండవది; మూడవది బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంపట్ల అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించడం.

ఈ చర్చలు, తీర్మానం అసలు ఉద్దేశం గూర్చి చాలారకాలుగా చెబుతున్నారు. క్రితం సంవత్సరం జూలైలో పార్టీ సమావేశమై రాష్ట్రంలో ప్రశాంతత చేకూరేవరకు వుండి ఆతరువాత రాష్ట్రనాయకత్వంలో మార్పు కోసం, ప్రధానంగా తెలంగాణావ్యక్తి పార్టీ నాయకుడుగా ఎన్నిక జరిగేటందుకు తోడ్పడమని, బ్రహ్మానందరెడ్డిగారిని కోరింది.

ప్రస్తుతం జరిగిన తీర్మానం మూలంగా పై తీర్మానానికి కాలదోషం పట్టించడమే దాని ప్రధానోద్దేశ్యంగా చెబుతున్నారు.

కేంద్రనాయకత్వం, ముఖ్యంగా ప్రధానమంత్రి తెలంగాణాలో ఏర్పడిన కాంగ్రెస్



వ్యతిరేకత కారణంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిలో మార్పు ప్రవేశపెట్టాలనే ఆలోచనలో వున్నారని అనధికారికంగా వస్తున్న వార్తలదృష్ట్యా పార్టీ తీర్మానం గమనార్హమైనది. అలాంటి మార్పులకు బ్రహ్మానందరెడ్డిగారుకాని అయన అండన సంపూర్ణంగావున్న పార్టీకాని ఏమాత్రం సమ్మతించదని చెప్పడం ఈ తీర్మానోద్దేశమంటున్నారు.

ప్రధానమంత్రికి లోక సభ స్థానాలు తెలంగాణానుంచి ఆంధ్రనుంచికూడా అత్యవసరంగా కావలసినవే. తెలంగాణా సీట్లు కోసం బ్రహ్మానందరెడ్డిగారిని తొలగిస్తే, ఆంధ్రలో సీట్లుమాయమైపోతాయనే ప్రశ్న ఎదుర్కొంటున్నది. అక్కడ నీలం సంజీవరెడ్డిగారిని, ఆదార్యరంగాను ఎదుర్కొనగల వ్యక్తి బ్రహ్మానందరెడ్డి మినహా మరొకరు కనిపించడంలేదు.

ఈ విషయమెలావున్నా, కాంగ్రెస్‌పార్టీ సభ్యులు కొందరు మంత్రులను గట్టిగా విమర్శించడమనేది, ముఖ్యమంత్రి ప్రేరణపైనే జరిగిందనీ, ఈ పార్టీలో జరిగిన చర్చల మూలంగాను, అవసరమైన మార్పులుచేసే చర్యలు తీసుకునేటందుకు ముఖ్యమంత్రికి పూర్తి అధికారమిస్తూ తీర్మానంలో పేర్కొనడం మూలంగాను, కొందరు మంత్రులను తొలగింది, కొత్తవారిని వేసుకునే అవకాశం ముఖ్యమంత్రికి లభించిందనీ, కొందరు అభిజ్ఞులు చెబుతున్నారు. వచ్చే ఒకటి రెండు వారాల్లో మంత్రివర్గంలో మార్పులు తథ్యమంటున్నారు.

ఐతే ఏఏ మంత్రులకు వుద్వాసన చెప్పడం జరుగుతుందనికూడా వూహాగానం జరుగుతున్నది. మంత్రులు పెరుమాళ్లు, రాజనరసింహా, పురుషోత్తమరెడ్డి నిర్గమించవలసిరావచ్చునంటున్నారు. తిమ్మారెడ్డిగారి విషయంలోకూడా అనుమానాలు వ్యక్తం చేయబడుతున్నాయి. హోంశాఖ వెంగళరావుగారి క్రిందవుండక పోవచ్చుననికూడా తెలుస్తున్నది.

★

పశ్చిమ గోదావరిజిల్లా ఉండి నియోజకవర్గంనుండి శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో అధికార కాంగ్రెస్ ఢంకా బజాయించి గెల్చింది. తెలంగాణాలో పోయినా, ఆంధ్రలో బ్రహ్మానందరెడ్డిగారి బలానికి తిరుగులేదని చాటుతుంది ఈ ఎన్నిక. అధికారకాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి కె. అండాళమ్మకు 40730 ఓట్లురాగా; ప్రతిపక్ష కాంగ్రెస్-స్వతంత్రపార్టీ-జనసంఘం బలపరచిన అభ్యర్థికి 13398 ఓట్లు వచ్చాయి. అంటే 27 వేల ఓట్లు తేడా అన్నమాట.

ఉండి ఎన్నికలో అధికార కేంద్రీకరణ చాల ఎక్కువగానే వున్నింది. ఆంధ్రలో నైనా తనబలాన్ని చాటుకోవాలనే శాపత్రయం ముఖ్యమంత్రిలో వుండడం సహజం. కృషికి తగిన ఫలితాన్నే పొందాడు ఒక్కో ఎన్నికఫలితం చూచినప్పుడు ఎన్నికలమీదే నమ్మకం పోతుంటుంది. ఎన్నికలను ప్రజలు ఇంకా సీరియస్‌గా తీసుకోవడం లేదేమోననికూడా అనిపిస్తుంటుంది. ప్రజాభిప్రాయమంటూ గొంతులు దించుకోవడంకూడా దండగేమో ననిపిస్తుంది.

ఢిల్లీ డైరీ

ఢిల్లీ సందర్శించడం ఈ విలేఖరికి ఇదే మొదటిపర్యాయం. ఒక దిన్నవనుండి గతపర్యాయం ఢిల్లీ వెళ్లవల్సిన వనతగిలింది, వెళ్లాను. కుర్కునంతరు పోయివచ్చినట్లు-తిరిగొచ్చాను. ఏమిచూడ కుండానే, తిరిగిచూడవల్సిన స్థలాలను ఏమి చూడకుండానే.

ఏదోకొక బస్సులోనో టాక్సీలోనో ఎక్కికూర్చుంటే -అన్నీ వొకసారి తిరిగి చూడొచ్చు -పార్లమెంటు భవనం, రాష్ట్రపతి ప్యాసాదం, ఇండియా గేటు-వగైరాలన్నీ. ఎందుకో నాలో ఆ వుత్సాహం లేదు. ఏముంది వీటిలో గర్వకారణం?-అన్నించింది. వాటిని సందర్శించకుండానే తిరిగొచ్చేశాను. దిన్న వనినుండ వెళ్లానన్నానుగదూ ఆ మహానగరంలో ఈ అనామకుడికి పనిచేసిపెట్టే నాధుడెక్కడ దొరుకుతారు?-నరే అగొడవ పోనిద్దాం.

అప్పుడే సిమ్లాకు కోర్టు వనిమీదవెళ్ళి ఢిల్లికి తిరిగొచ్చి ఆర్. డి. ఆర్. గారిచ్చిన పాసులమీద పార్లమెంటును సందర్శించి వచ్చిన ఇద్దరు నెల్లూరు అడ్వొకేట్ మిత్రులు తారసపడ్డారు. 50 మంది సభ్యులుండే ఎక్కువలేరట పార్లమెంటు చర్చల్లో. అదీ సంగతి.

ఆ రోజు రాత్రి భోంచేసుకుని రూముకు తిరిగొస్తుంటే-వొక సినిమాహాలు ముందర -ముదిగొండ శేఖరంగారి 'భువనసోమ' చిత్రం ఈరోజే ఆఖరు ప్రదర్శన - అనే బోర్డు చూసాను. ఆ ఆఖరు ప్రదర్శనకు ప్రేమ కూడా అయిపోయింది. అయ్యో అనుకున్నాను. అణాకాని ఇంగ్లీషు అమెరికన్ చిత్రాలు ప్రదర్శించే సినిమాహాళ్లు మన దేశంలో కోకొల్లలుగా వున్నాయి కాని మన దేశము, మనతాలి గర్వపడేట్టుగా

—కొరవ 7 వ పేజీలో



స్వర్గీయ శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి

సంస్మృతి

నెరదాతగా పెలుగొంది, భూరి విద్యా వైద్య సంస్థల ప్రధాతగా నెల్లూరుమండల చరిత్రలో పెనవేసుకొన్న దొడ్ల సుబ్బారెడ్డిగారు స్వర్గస్థులై నాలుగేళ్లు నిండాయి. వారి చతుర్థవర్ధంతి (18 తేది) సమయంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

—బంధుమిత్ర అభిమానికోటి.

మా హైదరాబాదు
విలేఖరి

In the Court of Subordinate Judge Nizamabad.

O. S. 62 of 70 I. A. 759 of 70

G. Damodar Reddy—Plaintiff

1. G. Lashmibai, 2. G. Krishna Reddy, 3. Bandari Chinniah —Defendents.

To, G. Lashmibai now represented by L. V. Ramana Reddy S/o Lakshmi Narayan Reddy aged 46 years Occupation business r/o Nellore.

Whereas the plaintiff filed a claim suit against the defendants in the subordinate court Nizamabad, and summons were sent to you several times and the same were returned unserved.

And whereas substitute summons were ordered against you by the court, this is to inform you that the suit was posted to 4-1-71 at 11 a. m. for your appearance. You shall appear on that date either personally or through an advocate and submit your written statement in answer to the claim. Otherwise you will be set ex-parte and the suit will be decided in your absence.

Given under the hand and seal of the court on this day of 14-1.-70 at Nizamabad.

By order Subjudge.

—P. V. RAJ GANESH, Advocate for plaintiff.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

Sc 39 of 70 E. P. 325 of 70

నండూరి సీతాపతిరావు —డి. హో.

నరాలశెట్టి భద్రయ్య వగైరా —జె. డి. లు

1-వ అటాచిమెంటుచెయ్యబడు తాలూకు వేలం వాటేపు స్థిరాస్తి వివరం: గుంటూరు డిస్ట్రిక్టు, బాపట్ల సబ్‌డిస్ట్రిక్టులో చేరిన బాపట్ల మునిసిపల్ ఏరియా లో చేరిన నరాలశెట్టివారిపాలెం పాతవార్డు నెం. 18 కొత్తవార్డు నెం. 17 లో కాలిటీ నెం. 19లో యున్న యిల్లు స్థలముకు హద్దులు: [తూ] నరాలశెట్టి సూర్యనారాయణ యిల్లు స్థలం హద్దు అ. 23-2 అం. [ద] సర్కారుగల్లి హద్దు అ 157 లు, [ప] సర్కారుబజారు అ. 31 లు, [ఉ] నరాలశెట్టి సుబ్బయ్య యిల్లు కొంతవరకు, ఖాళీ స్థలం కొంత వరకు హద్దు అ. 156 లు. ఈ హద్దుల లోని 469 చ॥ గ॥ స్థలముకు సరియగు 392-15 చ॥ మీ॥ స్థలమున్నూ యీ స్థలములోయున్న అసెస్మెంటు నె 8241 రు, తలుపు నెం. 19-2-7/ఎ గల పెంకుటి యిల్లు. వేలంవాయిదా 18-1-71.

—జి. గోపాలకృష్ణమూర్తి, అడ్వకేటు.

శ్రీకాళహస్తి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 24 of 69

ది బాడీ ఆఫ్ క్రెడిటార్సు ఆఫ్ ఇలుపూరు బత్తిరెడ్డి డెవెసెస్డ్ పై ఇలుపూరు వెంకట్రామరెడ్డి అనే పిచ్చిరెడ్డి —వాది.

సుగుణమ్మ, పద్మనాభరెడ్డి, జానాబాస్, నందక్రిష్ణారెడ్డి —ప్రతివాదులు.

పై దావాలో కీ. శే. ఇలుపూరు బత్తిరెడ్డితో లావాదేవీలు కలిగి ఆతనివద్దనుంచి బాకీలు రావలసిన క్రెడిటార్సు ఎవరైనా యుంటే వారు పైకోర్టులో 4-1-71 తేది వచ్చి తాము పార్టీగా చేరవచ్చును. అట్లు ఎవరు రానియెడల వారి పరోక్షములో సదరు దావా విచారించి తీర్మానించడమగును.

—పాగాల భద్రారెడ్డి, వాది న్యాయవాది.

జమీన్‌రైతు

శ్రీ సాధారణ మార్గశిర బహుళ పంచమి శుక్రవారం 18-12-70

సుప్రీంకోర్టు తీర్పు

రాజభరణాలరద్దుకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తరువు చెల్లనేరదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. వారి భరణాలు, ప్రత్యేక హక్కులు హోదాలు వారికివ్వవలసిందని వుత్తరువు చేసింది.

ఇది అనూహితమైనదికాదు. ప్రభుత్వం తొందరపాటుతో ఆచర్య తీసుకున్న ప్పుడే అందరూ అనుకున్నారు; ప్రధాని ఇందిరాగాంధీకూడా అనుకున్నదట- ఇటు వంటి పరిణామం వుంటుందని. అయితే రాజ్యాంగ రాజ్యాంగ సవరణను తిరస్కరించినప్పుడు తొందరపడినట్టుగా, ఈసారి తొందరపడేట్లులేదు. కోర్టు తీర్పును సమగ్రంగా పరిశీలించి, ఏ విధానం అవలంబించవలసివుంటుందో నిర్ణయించుకుంటామని ప్రధాని ప్రకటించింది. అంతవరకు మేలే. ఈలోగా పార్లమెంట్లోను, ఇతరత్రాను అనేక సలహాలు, సూచనలు వస్తున్నాయి. పార్లమెంటు ఈ సమావేశంలో మళ్లీ ఆ సవరణను ప్రవేశ పెట్టవలసిందిగా కొందరు కోరుతున్నారు. దానికోసం పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశ పరచవలసిందిగా మరికొందరు కోరుతున్నారు. అసలు రాజ్యాంగాన్నే తిరుగవ్రాయవలసిందిగా కొందరు సలహాయిస్తున్నారు. సుప్రీంకోర్టుతీర్పు అధికార కాంగ్రెసు, వారి అనుయాయుల్లో తీవ్రమైన అసహనాన్ని కల్గించగా; ప్రతిపక్షాలలో, ముఖ్యంగా, ప్రతిపక్ష కాంగ్రెస్- స్వతంత్ర పార్టీ- జనసంఘం వర్గాలలో ఆనందాతిశయం వెల్లివిరిసింది. ప్రభుత్వంనుండి న్యాయం ధర్మం రక్షింపబడినాయని హర్షం వెలిబుస్తున్నారు.

ప్రీవీ పర్సులది వివాదాస్పదమైన అంశం. రద్దును కొందరు కోరుతుంటే, రాజ్యాంగ బద్ధమైన పాతవాగ్దానాలు భంగంగావించబడడం వుచితంకాదని కొందరు వాదిస్తున్నారు. ఇందిరాగాంధీ తదితర 'అభ్యుదయ కాములు' ఈ సమస్యను పెద్ద సిద్ధాంత విషయంగా చిత్రిస్తున్నారేకాని; నిజం చెప్పవలసివస్తే, ప్రజలు దానికి పెద్ద ప్రాధాన్యత నివ్వడంలేదు. రాజభరణాలు కొనసాగించినా ఒకటే, రద్దు చేసినా ఒకటే, దానివల్ల తమకు వొరగబోయే దేమీలేదని ప్రజలు భావిస్తున్నారు. భరణాలక్రింద సంస్థానాధీశులకు చెల్లిస్తుండేది సంవత్సరానికి నాలుగున్నరకోట్లు. ఈ మొత్తం పోనుపోను తగ్గిపోతుంది. జరుగుతున్న దుబారాల్లో, దుర్నీతిలో ఈ మొత్తం ఏపాటి? ఈ మాత్రానికి దేశసమగ్రతకోసం మహానాయకులిచ్చిన వాగ్దానాలను భంగ పరచాల్నా? రాజ్యాంగబద్ధమైన ఈ హామీలే చెల్లవని చెప్తే; ఈనాటి ప్రభుత్వం యిచ్చే హామీలకు కూడా అదే విలువకదా!- ఈ ధోరణిలో వున్నాయి ప్రజల ఆలోచనలు. సోషలిజంవైపు పురోగమిస్తున్నారనే దుర్భ్రమ కల్గించడానికితప్ప, ఈ భరణాలను రద్దుచేసినందువల్ల సామాన్యుని బ్రతుకు బాగుకాదు. దానికి తీసుకోవలసిన చర్యలు అనేకం వున్నాయి. అవేమీ లేకుండా; అధికార కాంగ్రెస్‌వారి సోషలిజం సీడన సంస్థానాధీశులకంటే మహా

ఈవారం విశేషాలు

కలకత్తా చావులు

కలకత్తాలో నక్సలైట్ల కత్తిపోట్లు, దావులు యీవారంలోకూడా మామూలుగానే వున్నాయి. ఈ వారంలో యింత వరకు (శుక్రవారం వరకూ) మేము సేకరించిన లెక్కలప్రకారం – నక్సలైట్ల వీధి పోరాటాలు, దాడులు, బాంబుల ప్రేలుళ్ల లోనూ పదైనిమిదిమందిదాకా మరణించినట్లు లెక్కతేలింది. విద్యాసంస్థలు, పోలిస్ స్టేషన్లుపైన సాయుధ దాడులు యథావిధిగానే కొనసాగుతున్నాయి. ఇంతవరకు పెద్ద వాణిజ్యవేత్తలు, వ్యాపారస్తులు, పోలీసులు, పోలిస్ ఆఫీసర్లు, ఇతర ఆఫీసర్లు, ఇతర రాజకీయపార్టీల కార్యకర్తలు వగైరాలమీద కేంద్రీకృతమైవుండిన నక్సలైట్ల హింసాకాండ ఇప్పుడు మంత్రుల ఇళ్లకు కూడా ప్రాకింది.

కేంద్రమంత్రి (ఆరోగ్యశాఖలో స్టేట్ మంత్రి, కలకత్తావాసి) పరిమళఘోష్ గారి యింటిమీదపడ్డారు నక్సలైట్లు మొన్న సోమవారం పుదయాన. ఉదయాన్నే టిఫిన్ తీసుకునే సమయంలో ఈదాడి జరిగిందట. మంత్రిగారి భార్య, 23 ఏళ్ల కుమారుడు దీప్తిమయ్‌ఘోష్ (ఈయన వొక పేపరుమిల్లుకు మేనేజింగ్ డైరెక్టరు కూడా) లను కత్తులతో పొడిచి దారికి అడ్డంవచ్చిన వంటమనిషిని ఇనుపకమ్మీతో కొట్టి పారిపోయారట. మంత్రిగారి భార్యకు స్వల్పమైన గాయాలేనటగాని, దీప్తిమయ్ ఘోష్‌కుమాత్రం తీవ్రమైన గాయాలంటున్నారు. ఆస్పత్రిలో ఆయనపరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే వుందంటున్నారు.

ఈవారంలో నక్సలైట్ల కత్తిపోట్లకు గురై మరణించినవారిలో వొక పోలిస్ కానిస్టేబుల్ కూడా వున్నాడు. మరొక కానిస్టేబుల్ కూడా తీవ్రంగా గాయపడి బాంబుల తయారీలో నిమగ్నమైవుండగా అదిప్రేలి ముగ్గురు ముక్కుపచ్చలారని విద్యార్థులు హరీమన్నారు. హరిపూర్ దగ్గర వొకభూస్వామిని కత్తులతో పొడిచి చంపారు; ఇంకో రేషన్‌షాపు యజమానినికూడా చంపారు; పూరి ఎక్స్‌ప్రెస్ కంపార్టుమెంటులో వుండగా హౌరాదగ్గర వొక యువ వాణిజ్యవేత్తను పిస్తోలుతో కాల్చిచంపారట. మార్క్సిస్టులకు నక్సలైట్లకు జరిగిన వీధిపోరాటంలో వొక నక్సలైట్ యువకుడు మరణించాడు. ఇట్లా ప్రతివారం లిస్టు ఇస్తుకుంటూపోవాలంటే అసాధ్యమైన విషయమే.

కలకత్తా, పశ్చిమబెంగాల్‌లోని ఇతర ప్రాంతాలు ఈవిధంగా రక్తపాతంతో మునిగితేలుతుంటే; గవర్నరు భావనను ససేమిరా తీసివేయను పొమ్మంటున్నది ప్రధాని ఇందిరమ్మ!

—కొరవ 12 వ పేజీలో

రాజులవుతున్న కొత్తవర్గాన్ని పెంచిపోషిస్తూ; కోరలులేని, కొందరి విషయంలో కూటికికూడాలేని సంస్థానాధీశుల మీద విరుచుకపడడం న్యాయమా?- ఈ విధంగాకూడా ప్రజలు అభిప్రాయపడడం జరుగుతున్నది. అందువల్లే రాజభరణాల రద్దు సమస్య భిన్నాభిప్రాయాలతో కూడినదని చెప్పవలసి వస్తున్నది. రద్దుకంటే, ప్రజలకు విడ్డూరంగా విపరీతంగా తోచింది- భరణాల రద్దుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అనుసరించిన విధానం ఆ ధోరణి కొనసాగడం ప్రమాదకరమనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది. ప్రధాని ఆ దుందుడుకు ధోరణే కాంగ్రెసును రెండుగా చీల్చింది; విడ్డూరపు రాజకీయ పొత్తులకు దారితీసింది; దేశంలో అలజడిని అవ్యవస్థ పరిస్థితిని తెచ్చిపెట్టింది. రాజభరణాల రద్దుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఆ దుందుడుకుతనాన్నే వేలెత్తిచూపింది. ఈతీర్పునుంచైనాప్రభుత్వంతొందరపాటు విధానాలను విడనాడగలిగితే మంచిది.

జనవాణి

సోమశిల

ప్రతి జనరల్ ఎన్నికముందూ సోమశిల ప్రాజెక్టు వొక ప్రచారసాధనంగా వినియోగపడుతుండడం శోచనీయం. ప్రతిపక్షాలను ఓడించేందుకు అధికారపార్టీకి ఇదొక మంచి సమస్యగా వుపయోగపడి- యీ ప్రాజెక్టు రావాలంటే అధికార పార్టీని గెలిపించాలనే చవకబారు మనస్తత్వాన్ని కల్పించేవారు. అదీ అయిపోయిన తర్వాత- ఫలానావార్ని గెలిపిస్తే మంత్రి అవుతారు గనుక ప్రాజెక్టు తప్పదనేభావం కొంత కాలం పనిచేసింది.

నెల్లూరుజిల్లానుండి వొక ముఖ్యమంత్రి, మరో పి.డబ్ల్యు.డి. మంత్రి, ఇప్పటికీ ఇద్దరు మంత్రులూ వున్నారు. సోమశిల ప్రాజెక్టు పరిశీలన గతంలో ఎన్నిసార్లు జరిగిందో లెక్కలేదుకానీ ఇప్పటికీ ఇంకా సాగుతూనే వుంది. స్వర్గీయ ఎ.సి. హయాంలో పూర్తి చేసినారన్న ప్రాజెక్టు ప్లానులో మెట్టతాలూకాలు, సోమశిలనుండి కుడి-ఎడమ కాలువలు లేకపోవడం వింతగొల్పే విషయం. అదంతా పాత కథన్నారు. ఇప్పుడు జరుగుతున్న విచారణలోకూడా ఆ అవకాశం లేకుండాపోవడం విచారకరం.

ఇంతకూ ఈ ప్రాజెక్టు పని ఇప్పట్లో ప్రారంభించే అవకాశం లేదంటున్నారు. కారణం ఇది నాలుగో ప్రణాళికలో చేర్చబడలేదు. ప్రణాళికలో లేకుండా దీన్ని ఎట్లా ప్రారంభిస్తారో అర్థంకాదు. ఈ అసలు విషయం ఇట్లావుంటే-బెటర్ మెంట్ టాక్సు అనే కండిషన్ వొకటి అంటున్నారు. మరి ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు ఎవరికి? ఎంతవరకు? ధామేమో పెద్దగా కల్గా రట. నేడున్న డెల్టాకు నీరు గ్యారంటీ ఇచ్చి తర్వాత సంగంనుండి కావలి-కనుపూరు కాల్వలకే నీరు ఇస్తారట. పెన్నలో తగిన నీరుండదని, శ్రీశైలంనుండి తేవాల్సివుంటుందని మరోమాట. సంవత్సరంలో కనీసం సగటున వొకనెల పెన్నకు ప్రవాహంగా వచ్చే నీరు సముద్రానికి వృథాగాపోతున్నది గదా. ఈ నీటితో వెనకబడ్డ తాలూకాలకు వొకపైరు గ్యారంటీ ఇవ్వకూడదా? సమగ్ర సోమశిలకోసం రాజకీయ పాక్షిక ప్రయోజనాలకు ప్రచారసాధనంగా గాక విస్తృతమైన ఆందోళన అవసరం.

నెల్లూరు —జి. సి. కొండయ్య

▲

రైల్వేలైను సంగతి కూడా అడగండి!

సోమశిలకొరకు జి. వ. చేర్మెణగారు ప్రధానిమంత్రి వద్దకు స్పెషల్ రైలు నడుపుతున్నారుగదా! పనిలో పనిగా, పానగల్ రాజా మద్రాసు ప్రధానమంత్రిగా వున్నప్పుడు సర్వే జరుపబడిన నెల్లూరు-కడప రైల్వేలైనును నాల్గవ ప్రణాళికలో చేర్చవలసిందిగాకూడా కోరాలని నా విజ్ఞప్తి. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారుకూడా ఆ సమయంలో ఢిల్లీకి రాగలరంటున్నారు కాబట్టి, వారుకూడా ఈ విషయాన్ని ప్రధానికి నివేదించాలని నా కోరిక.

బుచ్చి —ఒక పౌరుడు

▲

తొలి క్రిస్టియన్ మిషనరీలు: సంస్థలు

నెల్లూరులో మొదట డీక్రుజ్ నిర్మించిన ప్రార్థనామందిరం చరిత్ర గూర్చిన వ్యాసం చదివి సంతోషించినవారిలో నేనొకణ్ణి. ఇట్లాంటి వ్యాసాలు కొన్ని విశ్వవిద్యాలయ పరిశోధన సంఘాల్లో, పత్రికల్లో ప్రచురించ తగినవి. మీరు అవలంబించిన చారిత్రక పరిశోధనా పద్ధతి శ్లాఘనీయం. జం. గో. రె. వంటి వుత్సాహవంతులు కొందరైనా ఇట్లాంటి సాంఘిక-సాంస్కృతిక- చారిత్రక ఆధారాలను అన్వేషించి పరిశీలించి కొత్తగా నిర్ణయించగల్గిన విషయాల్ను క్లుప్తంగానైనా నెల్లూరు వారికి తెలియజేస్తారని ఆశిస్తున్నాను. ఇంకా దేవాలయాలు, మఠాలు, కోటగోడలు బురుజులు, పురాతన శిథిలాలు, విద్యా వైద్య సంస్థలు మొదలైనవాట్ని గురించిన సంగ్రహ వ్యాసాల అవసరం ఎంతోవున్నది నేడు.

ఇక ఆ చర్చికి దగ్గర్లోనే క్రిస్టియన్ శ్మశానవాటిక, అందులోవున్న సమాధి రాళ్ళపై చెక్కబడివున్న వివరాలను పరిశీలించి, ప్రకటించినందుకు ఆంధ్ర ప్రభుత్వం వారు ఆంధ్రా హిస్టారికల్ రిసర్చి సొసైటీ వారు మిమ్మల్ని సత్కరించవల్సి వుంది. ఇంతకుముందు బ్రిటిష్ ప్రభుత్వంవారు ఇట్టి పరిశోధనలుచేయించి ప్రకటించివున్నారు.

List of inscriptions on tombs and monuments possessing historical or archaeological interest- అనే శీర్షికక్రింద బెంగాలు, పంజాబు, మద్రాసు రాష్ట్రాల్లో వుండే సమాధులు, పురాతన శిథిలాల్లో చెక్కబడిన వివరాలను ప్రచురించి వున్నారు. ఇంతేగాక మద్రాసు Saint Mary's Cemetry లోను, ఇతర మండలాల్లో వుండే సమాధుల పట్టీలను, అందలి వివరాలను ప్రత్యేక సంపుటాలుగా ఆ వరసలో అనంతపూరు జిల్లా మొదలు విశాఖపట్నం జిల్లా వరకు 20 జిల్లాలకు సంబంధించిన ప్రచురణలు కలవు. కాని నెల్లూరు జిల్లాలోని యూరోపియన్ సమాధులను గురించిన సంపుటం ప్రచురింపబడిందో లేదో తెలియదు. ఈ విషయాన్ని విచారించి ఆ వివరాలను సేకరించి వొక నివేదికగా ప్రచురించడం బాగుంటుంది.

జం. గో. రె. శ్రద్ధగా పరిక్షించిన రాళ్లలో -1814 లో మద్రాసు ఆర్మీకి సంబంధించిన సర్జన్ బాజ్‌గ్రాంట్ అనే ఆయన నెల్లూర్లో చనిపోయినప్పటి శిలాఫలకం- వీర్నిగూర్చి నేను చదివిన రెండు మూడు విషయాలను తెలిపేందుకు కుతూహల పడ్తున్నాను – ఈయన 1797 లో 'సర్టిఫికేట్ ఆఫ్ కార్పొరేషన్ ఆఫ్ సర్జన్స్' అనే పట్టాన్ని పొందినవాడు. 18 శతాబ్దంలో ఇంగ్లాండులోని శస్త్రవిద్యకు సంబంధించిన పరిక్షల్లో వుత్తీర్ణులైనవారికి ఈ పట్టం లభించేది. ఆ శతాబ్దం చివరనుండి ఎం. ఆర్. సి. ఎస్. అనే యోగ్యతా పత్రాన్ని 19 శతాబ్దం మధ్యనుండి ఎఫ్.

—కొరవ 12 వ పేజీలో

ఎన్నికలు పాకిస్థాన్‌ను రెండుగా విడదీసినట్లే!

స్వతంత్ర బెంగాల్ నినాదం ఆఖరుకు ఏవిధంగా పరిణమిస్తుందో!

ఈ వారం విశేషంగా పాక్ పురాణం విందాం.

పాకిస్తాన్ సంస్థాపకుడు ఒక రాజ్యాంగ నిర్మాణ పరిషత్తును ఏర్పరిచింది అందులో అన్నాడు: "ప్రజాస్వామిక పార్లమెంటరీ విధానాన్ని అనుసరించబోతాము. కుల, మతతత్వ, భేదాలు పాటించని పౌరసత్వాలు సమానంగా గల రాజ్యాన్ని నడుపుకోబోతాము." కాని ఆ పరిషత్తు ఆసీమలోని రాజకీయరాయుళ్ళ ఒత్తిళ్ళకు తాళలేక రద్దయిపోయింది. యాహ్యాఖాన్ డిక్టేటరై మళ్ళీ రాజ్యాంగ నిర్మాణానికి ఉత్తర్వు చేయవలసివచ్చింది. ఇప్పటికి స్వతంత్ర పాక్ జీవితంలోని 23 ఏండ్లలో 12 ఏండ్లు మిలిటరీపాలనలో గడచినవి. 1948 సెప్టెంబర్‌లో జిన్నా దేహాంతమైనది. తదుపరి ఎనిమిది ప్రధానులు పతనమైనది. 1958 లో అయూబ్‌ఖాన్ నియంత అయినాడు. అయూబ్ తర్వాత యాహ్యా! యాహ్యా ఉత్తర్వుల ప్రకారం జరిగిన ఎన్నికలలో తూర్పున షేక్ ముజీబుర్ రహమాన్, బాంగ్లాదేశ్ కావాలనే నాయకుడు తన పార్టీకి తన రాష్ట్రంలో అధికారం వశం కావడానికి పిలయ్యే విజయం సాధించాడని అంటున్నారు. స్వయంగా అనేక నియోజకవర్గాలలో నుంచి అయన నెగ్గినాడు. అయన పార్టీ, అవామి పార్టీ తెల్ల బాంగ్లాదేశ్ అభిప్రాయానికి బలాన్ని అత్యధికంగా సంపాదిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

బాంగ్లాదేశ్ అంటే? అది ఉర్దూమాట కాదు, బెంగాలీ పదం. దానికి తెలుగు వంగసీమ. మనదేశంలోనివంగరాష్ట్రాన్ని బెంగాలీపేరుతో ఒప్పుకోవడానికి మనం సోచుకోలేదు. తూర్పుభాగం పాకిస్తాన్‌లో కలిసింది గనక మనకు మిగిలిన భాగాన్ని వెస్ట్‌బెంగాల్ (పశ్చిమ బంగాళం) అని అంటున్నాము. పేర్లలో అంగ్లగంధం మనకింకా పోలేదు. ఆంగ్ల రాజ్యాన్నెదిరించి విప్లవాలు సాగించిన క్షేత్రం పాకిస్తాన్‌లో కలిసింది గనక, స్వచ్ఛమైన బెంగాలీ పేరుతో తాము వ్యవహరించాలనే సంకల్పం వారికి కలిగింది. ఇది పరమతి దొరలకు గిట్టదు.

అందువలన, రహమాన్ గెలిస్తే భారత ప్రధాని అయనను తక్షణం అభ్యంతరపెట్టి భారత ప్రజలు ప్రహ్మరథం పట్టేటు చేస్తుందని, దాని (తూర్పుపాకిస్తాన్ రాజధాని) రేడియోకు రవీంద్ర సంగీత ప్రసారానికి అకాశవాణి భారతదేశం నుంచి పుష్కలంగా ద్రవ్యసహాయం చేస్తున్నదని "ట్రైనింగ్ సంగ్రామ్" అనే ఉమాత్-ఇస్లామి (కరుడుగట్టిన కమ్యూనల్ పక్షం) పత్రికలో ప్రకటించారు. కాని ఆ పత్రిక పేరు గమనించారా? అందులోని రెండుమాటలు సంస్కృతం. ఉమాత్ – ఇస్లామి సంస్కృతం వాడితే, అవామిపార్టీ తన రాష్ట్రవ్యాపుల మాతృభాష అయిన బెంగాలిని అభిమానించి, పాక్‌సీమలో ఒకపెద్ద ప్రతిపత్తిగల రాష్ట్రంగా తనప్రాంతం బాంగ్లాదేశ్ కావాలని అంటే తప్పేముంది?

చైనా పాక్ సీమకు కేవలం మనపై కోపంతోనే సాయపడడంలేదని అన్నాము-చదువరులు గమనించి వుంటారు. చైనా అత్మకు ఆనందం కలిగేపని తూర్పు పాకిస్తాన్‌లో అప్పుడే ఆరంభమైనది. ఆ పాకిస్తాన రహమాన్ నడిపే అవామిపార్టీ గాక, మరొక నేషనల్ అవామిపార్టీ వున్నది. మనం సాహిత్య అకాడమీ అన్నట్లు పాక్‌వారూ నామకరణాలు చేస్తున్నారు. పైపార్టీ పేరులో ఒకటి ఇంగ్లిష్ మాట, రెండవది ఉర్దూమాట, మూడవది మళ్ళీ ఇంగ్లిష్‌మాట- అర్థం జాతీయ ప్రజల పక్షం. దీనికి నాయకుడు మౌలానా భాషాని. ఈయన, ఈ పక్షమూ చైనా అభిముఖమని అంటారు.

ఇప్పుడిందులో నుంచి ఒకభాగం తీది నగ్గలైట్ పక్షాన్ని నిర్మాణం చేసిందని తెలుస్తున్నది. దానిపేరు పాకిస్తాన్ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు). మహమ్మద్ తోసామా దీనికి నాయకుడట. ఇటీవల భాషాని ఢాకాలో ప్రసంగిస్తూ వుండగా విద్యార్థులనేకమంది వచ్చి, సభను భంగపరుస్తూ 'అతడు మిలిటరీ పాలకుల మిత్రుడు. వ్యక్తా విప్లవమనేధర్మానికి ద్రోహి'- అని శేషలుచేసి 'పోరా పో, ఇస్లామాబాద్‌లో వుండే సి యజమానివద్దకు పో' అన్నారు. (ఇస్లామాబాద్-రావల్పిండి పాక్ రాజధాని. 'యజమాని' యాహ్యాఖాన్).

"తూర్పు పాకిస్తాన్ విమోచనానికి సాయుధ విప్లవమే శరణ్యం. ప్రజాశ్వతి శేక శక్తులు ఎన్నికలనే సర్కస్ తెచ్చినవి. భారతదేశంలో వెస్ట్‌బెంగాల్‌లో, త్రిపురలో, ఇతరత్రా సాయుధవిప్లవానికి పూనుకున్నారు. ఆ విధంగానే ఇక్కడా మనం పూనుకోవలెను" అనే నినాదాలు వినిపించినవి.

ఢాకాలో, తూర్పుపాకిస్తాన్‌లోని ఇతర పెద్ద - చిన్న పట్టణాలలో నగ్గలైట్ కార్యకలాపాలు ప్రబలినవని తెలుస్తున్నది.

వారం వారం

ఇన్నప్పటి ఎన్నికలు కాగానే జరిగినవి. తూర్పు, పడమరలందుకూడా ఎన్నికలలో ఎక్కువమంది పాల్గొన్నట్లు తెలిసింది.

పరమతికంటె తూర్పు నకమ్యూనిస్ట్ కెరటిస్టులనబడేవారి పార్టన్యకాండ ఎక్కువగా వున్నట్లు పాక్ కెమరాటిక్ పార్టీ

—కొరవ 8 వ పేజీలో

ఎక్కువ పంటలు పండించే వెంకటేశం తన గొప్పతనాన్ని చెప్పుకోడు. అంతా పొలం చలవ, గ్రోమోర్ చలవ అంటాడు. వెంకటేశం గ్రోమోర్‌ను ఎంతో మెచ్చుకుంటాడు.

ఎందుకో తెలుసా?

ఏటేటా పైర్లు పండించడం వలన భూమిలో కరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయక పోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా సీటిలో కరిగే ధాన్యరాశులు, సమానంగా ఎక్కువగా కలిగి వుంటంచేత పైర్లకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెఱకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.



గ్రోమోర్ ఎరువులు గుల్ల గుల్లగా పుండటం వల్ల, చల్లడానికి, మొక్కలు మొక్కలుగా వేయడానికి, గొబ్బుతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా సీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది.

అరమంచి ఎరువు అని అడగండి, గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ యస్.ఎ.ఇ. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0

coromandel grumor కోరమాండల్ ఫెర్టిలైజర్స్

పొట్టకిచ్చినా, బట్టకిచ్చినా భూదేవే-పొట్టనింపరా భూదేవికి

గ్రోమోర్‌తో



చేనుకు చేవ, రైతుకు రొక్కం
చేకూర్చుటలో పెట్టింది పేరు— గ్రోమోర్

గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

4IYARS-CF-10 Tel

రష్యాలో కమ్యూనిస్టులు తిరుగుబాటు చేయనేచేశారు!

ప్రపంచంలో పెద్దరికం మహా కఠినమైనది. పెద్దరాజ్యాలనేవి ఏ పేరు పెట్టినా లోకం మొయికండ్లతో చూస్తూవుంటుంది. అతిస్వల్పమైనఅంశాలుకూడా చాలపెద్దవిగా కన్పిస్తవి. వాటిమీద తర్జనభర్జనజరగడం, ఆ తర్వాత సద్దుమణగడం జరుగుతూ వుంటుంది. కాని, కొన్ని సంఘటనలు చరిత్రాత్మకమైనవిగా వుంటవి.

అటువంటివాటిలో ఇటీవల మాస్కోలో జరిగిన ఉదంతం ఒకటి. రహస్యంగా ఒక గ్రూప్ నిర్మాణమైనది. ప్రభుత్వం దీనిని గుర్తిస్తే రహస్యం వుండదు. అంతా బహిరంగ మవుతుంది. కొన్నాళ్ళకు గుర్తించవచ్చుకూడా. అట్టి గుర్తింపువల్ల మేలేగాని, కీడురాదు.

రష్యా విప్లవం నెగ్గినతర్వాత కమ్యూనిస్టుద్యమంలో ఒకసమస్య బయలుదేరింది. అధికారంలో వున్నవారిని– పార్టీ అధికారులను గాని, ప్రభుత్వాధికారులను గాని– విమర్శించడానికి స్వేచ్ఛను ఏవిధంగా కమ్యూనిస్టులు పొందవలెను?– అదీ సమస్య.

కమ్యూనిస్టులపై కమ్యూనిస్టుల తిరుగుబాటేది లేదు; ఏమైనాసరే కమ్యూనిస్టు పార్టీలోపలనే విమర్శలన్ని జరగవలసిందే; బెలువలచర్చ అనవసరం; అందుకై ప్రజాస్వామిక కేంద్రీకరణ ప్రకారం పార్టీని నడుపుదాం అని చిత్తశుద్ధితో కమ్యూనిస్ట్ నాయకులు భావించారు. కాని, అది సరిపోలేదు. కడకు కమ్యూనిస్టులపై కమ్యూనిస్టులు తిరుగుబాటు చేయనేచేశారు.

దీనికంతా కారణం కమ్యూనిస్ట్ నడవడిలో వ్యక్తులు గాఢంగా అభిమానించిన అంశాలను చెప్పడానికి, అవసరమైతే అ విధంగా పార్టీ లేక ప్రభుత్వ సీతులలో మార్పులు తేవడానికి అవకాశం లేకపోవడమని భావించి, సోవియట్ యూనియన్‌లో మంది పలుకుబడిగలవారు కొందరు తదాశయ సిద్ధికై ఒక బృందాన్ని సిద్ధం చేశారు.

సోవియట్ రాజ్యంలో మార్పులు ఇటువంటి బృందాలవలననే రాగలవుగాని పాశ్చాత్యరాజ్యాలను అది అనుకరిస్తేరావు. కమ్యూనిస్టేతర రాజ్యాల విశ్వాసం- నడవళ్ళు వేరు; కమ్యూనిస్టురాజ్యాల పోకడలు వేరు. ఆ రాజ్య-పార్టీ పద్ధతులు ఇవ్వాడే ఇక్కడ సరిపోవు. అందువలన కమ్యూనిస్ట్ రాజ్యాలకు సరిపోయే ప్రజాస్వామిక విధానాన్ని కనిపెట్టవలసి వుంటుంది.

ఈ సందర్భంలో చదువరి లడగవచ్చును: "డిక్టేటరీ ప్రజాస్వామ్యాన్ని అంగీకరిస్తుందా?"–అని. ఇక్కడ చదువరులు గమనించవలసిం దేమంటే సోవియట్‌యూనియన్‌లో విశ్వడింది నెపోలియన్, హిట్లర్ లేక డీగాల్‌రకం డిక్టేటరీ కాదు. సామాన్య ప్రజల యోగక్షేమాల నిమిత్తం వారి ప్రతినిధులు ఏర్పరచుకున్న ప్రజాస్వామిక డిక్టేటరీ ఇది. ప్రజాస్వా

—కొరవ 8 వ పేజీలో

సోమశిల-

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

"ఆప్రాంతం ఈప్రాంతం అనిలేదు. ఎంతనీరు లభ్యమవుతుందనే పరిస్థితులనుబట్టి అయకట్టు డిజైన్ చేస్తారు." –మంత్రి సిద్దారెడ్డి.

(సోమశిలనుగూర్చి శాసనసభ ప్రస్తుత సమావేశంలో చాల వరకు అరిగింది. అ ప్రశ్నోత్తరాలను యథాతథంగా దిగువ ఇస్తున్నాము. —సం.)

బెజవాడ పాపిరెడ్డి ప్రశ్నలు:–

1) సోమశిల ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు ప్రారంభించబడుతుంది?

2) ఈ ప్రాజెక్టుకు కాగలఖర్చు ముమారుగా ఎంత?

3) ఇది ఎప్పుడు పూర్తి చేయబడుతుంది?

4) దీనిక్రింద రాగల అవనపు అయకట్టు ఎంత?

5) ద్యాం ఎత్తు ఎంత?

6) గూడూరు, నూట్లూరుపేట, వెంకటగిరి, రాపూరు, ఆత్మకూరు, కావలి చాలా కాలు ఈ స్కీమ్‌లో చేర్చబడినవా?

ఐరిగేషన్‌మంత్రి ఎస్. సిద్దారెడ్డి జవాబులు:-

1, 2, 3 ప్రశ్నలకు: – ఈ స్కీము ఇన్వెస్టిగేషన్‌లోవుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు ప్రారంభమయ్యేది, ఎప్పుడు పూర్తయ్యేది, ఎంతఖర్చయ్యేది- ఈ వివరాలు ఇప్పుడు చెప్పలేము.

4వ ప్రశ్నకు: ప్రస్తుతపు 1,75,000 ఎకరాలకు నమ్మకమైన పారుదలవసతి కల్పించడంతోబాటు, దీనితోకలిపి మొత్తం 2,84,000 ఎకరాలు సాగవుతుంది. (ఇక్కడ జవాబు అసంపూర్ణంగావుంది. 2 లక్షల 84 వేల ఎకరాలంటూ and 2,29,000 అని వుంది. ఈ 2 లక్షల 29 వేల ఎకరాలేందో తెలియదు. ఇది ఇరపాలో, లేక కావలి, కనుపూరుకాల్వలకు వుద్దేశింపబడిన విస్తీర్ణమో తెలిసిలోవలసి వుంది. —సం.)

5, 6 ప్రశ్నలకు జవాబు: సమగ్రమైన ఇన్వెస్టిగేషను పూర్తియై, స్కీము వివరాలు తుదిరూపం పొందేవరకు దీని విషయం చెప్పలేము.

ఇవి మంత్రిగారి జవాబులు. తర్వాత అనుబంధ ప్రశ్నలు. వాటికి సిద్దారెడ్డిగారి జవాబులు క్రింద చదవండి.

శ్రీ వి. పాపిరెడ్డి: ఈ ప్రాజెక్టు విషయములో సెంట్రల్ గవర్నమెంటుకు

—కొరవ 8 వ పేజీలో

నూరేళ్లనాటి నెల్లూరు సంగతులు

నెల్లూరుకు వచ్చిన మొదటి అమెరికన్ బాప్టిస్టు మిషనరీలు : వాళ్ళప్రయాణాలు



నెల్లూరు మొట్టమొదటగా వచ్చిన బాప్టిస్ట్ మిషనరీ రెవరెండు శామ్యూల్ డే

మొదట–నెల్లూర్లో ల్యాన్సీ అస్పత్రి కెదురుగావున్న క్రిస్టు చర్చిగూర్చి, తర్వాత–కపాదిపాళానికి మూలగావున్న 'దీక్రుజ్' రోమన్‌కాథలిక్ చర్చిగూర్చి చదివాము. ఈ వ్యాసాలు చదివిన వాకరిద్దరు మిత్రులు అన్నారు కదా– అది సరేనయ్యా, నూరేళ్ల నాటి క్రిస్టియన్ సంస్థల కబుర్లు వ్రాస్తున్నావు, బాగనేవుంది. కానీ వాటికి సంబంధించిన నేటి అవస్థలు – గొడవలు దాలా వున్నాయి కదా. వీటి విషయం వ్రాస్తావించకుండా కేవలం నూరేళ్ళక్రితంనాటి చరిత్ర కబుర్లు ఎంతబాగున్నా హర్షించలేకున్నాము– అన్నారు వాళ్ళు.

ఇందుకు నేనొచ్చే సమాధానం వాళ్ళకీ– ఈ సమకాలీన గొడవలు చెప్పుకోవల్సినవి ఎన్నివున్నా ఇప్పుడు గాకపోయినా రేపు చెప్పుకోవచ్చును. చరిత్రాన్వేషకుడుగా అప్పటి పాత విషయాలనుగూర్చి దొరికిన సోర్సెస్‌నుబట్టి తెల్సినంతవరకూ చెప్పడం- ఇప్పుడు చెప్పడం అలక్ష్యంచేస్తే మరునాటికి అవి లభ్యంగాకపోవచ్చును, అ చెప్పగలిగినవారు మరునాటికి దిగలక పోవచ్చును- అందుకనే వీపికున్నంత వరకూ అ పాత చరిత్రను తిరగదోడ దల్చుకున్నాను.

ఇక అసలు విషయాని కొస్తాం. ఈవారం అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీలను గూర్చి కొంత చెప్పుకల్చుకున్నాను. ఇప్పుడు నెల్లూరులో వర్ధిల్లుతున్న ఎ. బి. ఎం. (అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీ) సంస్థలు – వివిధవిధ విద్యా వైద్య మత సంబంధమైన సంస్థలు-వున్నాయి విస్తారమైన అవరణల్లో. ఈ సంస్థల వునాదుల వెనుక – కొన్ని వేలమైళ్ళదూరం నుండి మొదట నెల్లూరుకు వచ్చిన మిషనరీలు– వాళ్లు నెల్లూరులో పడ్డ అవస్థలు, ఈ అవస్థల్లోనే వాళ్లు నిర్మించి ప్రోదిచేసి వెళ్ళిన ఈ సంస్థలనుగూర్చి విస్తారమైన సారస్యతమూ, చాలా వివులంగానే వ్రాయబడిన గ్రంథాలు కొన్ని దొరికాయి. వీటిల్లో కేవలం ఆ మిషనరీలకు సంబంధించిన మతైక విషయాలతోబాటు అదృష్టవశాత్తు స్పష్టాస్పష్టంగా అప్పటి నెల్లూరు సాంఘిక చరిత్రాంశాలు కొన్ని వుండడం ఆశ్చర్యకరమైన ఆనందకరమైన విషయం.

తెలుగుదేశంలో మొట్టమొదటగా నెల్లూర్లో బాప్టిస్ట్ మిషన్ స్థాపకులనదగిన వారు కీ. శే. రెవరండ్ సామ్యూల్ ఎస్. డే–అనే అయన. 1835 సెప్టంబరు 20 తేదిన అమెరికాలోని బాప్టిస్ట్ బోర్డువారు ఈ డే గార్నీ, రెవరండ్ ఇ.ఎల్. అబ్బాట్ అనే అయిన్ని తెలుగుదేశంలో మిషనరీలుగా పనిచేసేందుకు పంపించాలని నిర్ణయం తీసుకున్నారు. వీళ్లిద్దరూ, అసియా మొత్తంమీద మిషన్ సంస్థలను చూచేందుకు నియమితులైన రెవరెండ్ హూవార్డ్ మల్కామ్ అనే అయనకల్సి 1835 సెప్టంబరు 22 తేదిన బోస్టన్‌నుండి బయలుదేరి

సేకరణ : బం. గో. రె.

1836 ఫిబ్రవరి 5 తేదిన కలకత్తా చేరుకున్నారు. అబ్బాట్‌గారు కలకత్తానుండి తెలుగుదేశానికి రాకుండానే బర్మా వెళ్లిపోయారు. 'డే' గారు వొక్కరే కలకత్తానుండి మొదట విశాఖ పట్నానికొచ్చారు. అక్కడ అప్పటికే లండన్ మిషనరీ సొసైటీవారు కొంత నిలదొక్కుకొనివున్నారు. 'డే' గారు విశాఖపట్నం, శ్రీకాకుళంప్రాంతాల్లో కొంతకాలం పనిచేస్తుండగా డే గారి భార్య కూడావచ్చి కలుసుకున్నది. కొంతకాలం ఈప్రాంతాల్లోపనిచేసినతర్వాత-మల్కామ్ అదేశంమేరకు విశాఖపట్నంనుండి బయలుదేరి 1837 మార్చి 7 తేదిన డే దంపతులిద్దరూ మద్రాసు చేరుకున్నారు.

మద్రాసులో 'డే' గారు మూడు సంవత్సరాలపాటు వుండినారు. ఇక్కడ వుంటుండగా తెలుగు ప్రాంతాల్లో కొంత పర్యటిస్తూవచ్చారు. తాను తెలుగుదేశానికి ప్రత్యేకంగా నియుక్తులైనందున అచ్చమైన పిడైనా వొక తెలుగు ప్రాంతంలో స్థిరపడవల్సి నెల్లూరుకు తన్ను మార్చుకోరారు. 1840 ఫిబ్రవరి 18 మద్రాసులో బయలుదేరి 26 తేది నెల్లూరు చేరుకున్నారు. నెల్లూరులో అతను నానాతంటాలుపడి స్థాపించిన లోన్ స్టార్ చర్చే బహుకాలం తెలుగుదేశానికంతటికీ ఏకైక బాప్టిస్ట సంస్థగావుంటూ వచ్చింది.

అతని అవస్థలను తర్వాత తెల్సుకుందాం. ముందు మద్రాసునుండి నెల్లూరుకు వచ్చేందుకు 8 రోజుల ప్రయాణాన్ని గూర్చి తెల్సుకుందాం. అప్పటికింకా రైల్లు-బస్సులు– శుద్ధమైన రోడ్లు విస్తరించలేదు. బార్యాపిల్లలతోకల్సి మద్రాసునుండి నెల్లూరుకు 8 రోజులు ఎట్లాప్రయాణించారు-

మన 'డే' గారు మద్రాసులో రెండు నాటుపడవలు మాట్లాడుకుని 1840 ఫిబ్రవరి 18 తేది సాయంత్రం బయలుదేరి తను తన కుటుంబం వొకదాంట్లో కూర్చుని మరొకదాంట్లో తమసామానుపడేసి పడవల్లో బయలుదేరారు. పూర్తిరెండురాత్రులు, వొకపగలు పట్టింది నూట్లూరుపేట చేరడానికి. ఇక్కడదాకా ప్రయాణం సుఖంగానే వుండిందట. ఇక నూట్లూరుపేటనుండి నెల్లూరుకు 60 మైళ్ళు– డొంకమాదిరిగా వుండే రోడ్డుమీద ప్రయాణం చేయాలి. 'డే' గారి భార్య, ఇద్దరు పిల్లలు– వొక పల్లకీలో కూర్చున్నారు; చిన్న మల్కామ్– అతని అయా (నర్సమ్మ) డోలీలాంటి మరో పల్లకీ, మిగతావారు, సామానంతా ఎడ్ల బండ్లమీద సర్దుకున్నారు. ఇదీ చిత్ర ప్రయాణం– మద్రాసునుండి నెల్లూరుకు మొత్తం 108 మైళ్ళు 8 రోజులు పట్టించన్న మాట.

మనదేశంలో ఆ రోజులనాటి ప్రయాణాలనుగూర్చి మల్కామ్‌గారు "ట్రావెల్స్ ఇన్ సౌత్ఇస్టర్నేషియా (బోస్టన్ 1839)" అనే గ్రంథంలో ఇట్లా వేర్కొన్నారు చూడండి.

పల్లకీకి సాధారణంగా 12 మందేసి బోయీలుంటారు. ఒకరాగడా పట్టుకునే అయన, వస్తువులు మోసేకూలీ, పల్లకీని అటట్టూ ఇటట్టూ కల్సి మోసేవారు 10 మంది- (అరుగురు మోస్తుంటే వల్లరు విశ్రాంతి తీసుకుంటూ ప్రతి ముక్కాలు మైలుకూ వంతులు మార్చుకుంటుంటారు.) పల్లకీలోపల పిచ్చి జమఖానం వంచిది తిసుకపోవాలి. చదువుకునేందుకు వున్న కాలు, 'బి' కాచుకునేపాత్ర, మంచినీళ్ళ

—కొరవ 10 వ పేజీలో

దిట్టమైన కట్టడాలు: ప్రభ్యాత నిర్మాణములు-2



మన్నికగల గట్టి రహదార్లకు

శంకర్ సిమెంట్

IS:269

పర్వతంలాంటి శాశ్వతమైన నిర్మాణానికి సాటి

ఐ.ఎస్.ఐ ప్రమాణ చిహ్నంచే పూచీ ఇవ్వబడింది

ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, ధన్ బిల్డింగ్, మద్రాసు-2

23 ఏండ్ల పైబడి పేరు పొందినది — ఇంకను విస్తరిల్లుచున్నది.

ఉచిత సాంకేతిక సలహాలకు ఈ క్రిందివారికి వ్రాయండి: సిమెంట్ సర్వీస్ బ్యూరో, 'డిగ్నిటీ', మద్రాసు-18

IDSIC-1477E

జిల్లాలో క్షామపరిస్థితి

మోపాడు రిజర్వాయర్‌లో నీళ్లులేవు; 15వేల ఎకరాల వరి ఎండిపోయే స్థితి!

మోపాడు ప్రాజెక్టు ఇరిగేషన్ కమిటీ కార్యదర్శి శ్రీ వంటిరెడ్డి శేషయ్య ఇలా వ్రాస్తున్నారు–

రిజర్వాయర్కుక్రింద 15 వేల ఎకరాలు వరి వేశారు. 5 నెలలైంది. ఇక నెలరోజులు నీళ్లుకావాల. నీళ్లులేక పైరు ఎండిపోయే స్థితి ఏర్పడింది. వర్షంకూడాలేదు. రిజర్వాయరులోవున్న వాగులో ఆయిల్ ఇంజన్లు పెట్టి నీళ్లు పంపుచేసిన తూముగుండా పారుదలయిచ్చే వీలున్నది. ఈ విషయం ఒంగోలు, నెల్లూరుజిల్లా అధికార్లకు తెలియ జేశాము. ఈ సదుపాయం కల్గించకుంటే 30 వేలపుట్ల ధాన్యం నష్టమై, శిస్తురెమిషన్ ఇవ్వవలసివస్తుంది. కరవు కాటకాలతో ప్రజలు వలసపోవలసిన అవసరంకూడా కలుగుతుంది. కాబట్టి తక్షణం పై సదుపాయం కల్గించవలసిందిగా కోర్తున్నాము.

పామూరు ప్రాంతం

శ్రీ చిమట లక్ష్మినారాయణ యిలా వ్రాస్తున్నారు–

పామూరులోను, చుట్టుప్రక్క గ్రామాల్లోనువేసిన ముదురుపైరు ఎండిపోతున్నది. పైరకొన్న వేయని రైతులే మేలుగా కన బడుతున్నారు. పామూరు పాతచెరువు గండిపడి అరేండ్లయింది. 400 ఎకరాలు బీడుపడివున్నది. వర్షంకూడాలేదు. కొన్న పైరుకూడా వేయలేదు. ఎలక్షన్ సమీ పిస్తున్నది. రాజకీయనాయకులు మాటలలో నైనా చెరువు గండి పూడ్చగలరేమోనని ఎదురుచూస్తున్నాం!

మోపాడు రిజర్వాయర్కుక్రింద వరి చిర్రు పొట్టమీద వున్నది. చుక్క నీళ్లులేవు. రైతులు దిగులుపడి కూర్చొనివున్నారు. రిజర్వాయరులో నీళ్ళు వున్నప్పుడు జాగ్రత్తగా వాడుకొనివుంటే, ఇప్పుడు ఈ కొరత ఏర్పడివుండేది కాదేమో!

కావలి తాలూకా

బ్రాహ్మణక్రాక నుండి శ్రీ దొర్నాదుల కోటయ్య ఇలా వ్రాస్తున్నారు–

ఒకసంవత్సరం పండితే, పదేళ్ళు ఎండే నాగెల్లా తాలూకా ఇది. ఇదివరలో ఒక గ్రామంలో ఎండినా, ఇంకో గ్రామంలో పండేది. మాగాణిపైర్లు దెబ్బతిన్నా, మెట్ట పైరయినా కొద్దోగొప్పో పండేది. ఈ సం వత్సరం అదీలేదు, ఇదీలేదు. 70 వేల ఎక రాల మాగాణి, 1 లక్ష 50 వేల ఎకరాల మెట్ట ఏ పంటకూ నోచుకోలేదు. ఉన్న గింజగిత్త వ్యవసాయ ఖర్చులకుపెట్టి, రైతులు ఇప్పుడు తిండికి ఇక్కట్లు పడు తున్నారు. రైతులస్థితి ఈ విధంగావుంటే, సన్నజనం సంగతి ఎట్లుంటుందో వూహిం చుకో వచ్చు. ప్రజలు ఇటువంటిదుస్థితిలో వుంటే 'ఒక్క ప్రజానాయకుడూ' అంతు లేడు! మళ్ళీ ఎన్నికలొస్తే అందరూ వేదికల మీద తయారుకావొచ్చారు.

బ్రాహ్మణక్రాక పరిస్థితి

పాత కాంగ్రెస్‌వాది శ్రీ వంటేరు వర దారెడ్డి బ్రాహ్మణక్రాక పరిస్థితిని తెలియ జేస్తున్నారు–

మా గ్రామానికి నాలుగు వర్షాధారపు చెరువులున్నాయి. ఈ సంవత్సరం వర్షాభావంవల్ల పాతిక వరకు చెరువులుకూడా కాలేదు. ఆకొద్దినీరుకూడా 40 రోజులక్రితమే ఎండిపోయింది. ఈ చెరువులక్రింద 3 వేల ఎకరాలవరిసాగుచేయబడి, ఎండిపోయింది.

—కొరవ 11 వ పేజీలో

పల్లెల వార్తావళి

కావలి వార్తలు

మున్సిపల్ బిల్ కలెక్టరు అరెస్టు

కావలి మున్సిపల్ బిల్‌కలెక్టర్లు సి. హరిబాబు, యం. సీతారామయ్య అనే వారు 38 వేలు స్వాహాచేసి దాదాపు రెండు నెలలు అయితే పోలీసువారు ఇప్పుడు హరి బాబును అరెస్టుచేసినారట. సీతారామయ్య పరారు అయినాడట. దీన్నిబట్టి టవున్ పోలీసు ఎంత చురుకుగా పనిచేసేదీ అర్థ మౌతుంది. హరిబాబు తాను వసూలుచేసిన డబ్బు చాలావరకు ఆఫీసు గుమాస్తాలకు, సెక్రటరీగారి సిఫారసు ననుసరించి కంట్రాక్టుదారులకు పంచిపెట్టినానని రిపోర్టువ్రాసి ఇచ్చాడంటున్నారు. ఇంత వరకు ఛేర్మెనుగారీ విషయాన్ని కౌన్సిల్ మీటింగులో పెట్టనేలేదు. ఈ చిదంబర రహస్యమేమిటో తెలియదు.

102 ఏళ్ల వృద్ధుని మరణం

ఇప్పుడూ నూరేళ్లకు మించిన వారు జీవించివున్నారంటే ఆశ్చ ర్యమే! మొన్న 11 తేది నెల్లూరు తాలూకా అక్కంపేటవాసి శ్రీ దొడ్డి సుబ్బారెడ్డి కాలధర్మం చెందాడు. ఆయన వయస్సు 102 సంవత్సరా లట. చనిపోయేవరకు బాగుండి నాడు. ఈయన అర్ధశతాబ్దంపాటు ఆ వూరు గ్రామమునసబుగాకూడా పనిచేసినవాడట.

జవహర్‌భారతి సాంస్కృతికోత్సవాలు

ఈ నెల 5 తేది నుండి 11 తేది వరకు జవహర్‌భారతి విద్యార్థులు ఆరుబయలు రంగస్థలంలో సాంస్కృతికోత్సవాలు జయప్రదంగా జరిపారు. ఉత్సాహవంతు లైన విద్యార్థులు మొత్తంమీద 32 నాటిక లను ప్రదర్శించారు. కీ. శే. కొప్పరపు సుబ్బారావుగారు రచించిన 'అల్లీముత్తా' ప్రదర్శనం కొంతవరకు రక్తికట్టింది. తక్కిన నాటికల్లో చాలవరకు ప్రచార ధోరణే ఎక్కువ ద్యోతకమైంది. ఒక్క క్షణం, చూడు చూడు నీడలు, మంచుతెర, కాల్ ది నెక్స్ట్ విట్నెస్, యుగేయుగే, అనే నాటికలు 'ఏ' గ్రేడు బహుమతులను; తెలుగుగోపం, పిచ్చిరాజు ఇంటర్వ్యూ, సుడిగుండం, రెండు రెళ్ళు ఆరు, సీతా కల్యాణం, రామరాజ్యం, చూడు చూడు నీడలు (మరొకరిది) 'బి' గ్రేడు బహుమతు లందుకున్నవి. కళాశాల విద్యార్థుల్లో పార్టీ తత్వాలు కరుడుగట్టుకొని వుండడంచేత ప్రతిరోజు చిన్నచిన్న ఘర్షణలు, రిజర్వు పోలీసుల సర్దుబాటు అనివార్యమే అయింది. గ్రేడ్లు నిర్ణయంకూడా సరిగా జరగలేదని విద్యార్థులు అసంతృప్తి వెల్ల డిస్తున్నారు.

భారీఎత్తున వక్తృత్వపు పోటీలు

7 తేది జరిగిన అంతఃకళాశాలల వక్తృ త్వపు పోటీలో వేంకటేశ్వర, ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల అను బంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కందుకూరు కళాశాల విద్యా ర్థులు మొదటి బహుమతిని, నెల్లూరు కొన ల్యమ్మ కళాశాల విద్యార్థినులు రెండవ బహుమతిని పొందారు.

మూడో సినిమాహాలు

కావలి తంబళ్లగుంట ప్రక్కన కొత్తగా కట్టిన మూడవ సినిమాహాలు (శ్రీరామ టాకీస్)కు పద్మశ్రీ చిత్తూరు నాగయ్య ప్రారంభోత్సవం చేశారు. రామదాసుగా నటించిన తాను రాముడిపేరుగల థియేట రును ప్రారంభించడం అదృష్టంగా నాగయ్య చమత్కరించారు. తాను ఆర్థిక చిక్కుల్లో కృంగిపోతున్నా తాను ప్రారం భించిన కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగు తుండడంచేత ఈ సినిమాహాలుకూడ కల కాలం వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

గీతా భవనం

రైల్వే ఫీడరురోడ్డులో ఆర్యవైశ్యులు క్రొత్తగా కట్టించిన గీతామందిరానికి కాశ

—కొరవ 12 వ పేజీలో

కూనిరాగాలు



లోకలిస్టు

★ కుమారరాజాగారికి బహిరంగ లేఖ

★★ అవి–యివి: కొన్ని సాంస్కృతిక సభలు

వెంకటగిరి కుమారరాజాగారికి బహి రంగలేఖ– జమీందారీలు రద్దయిపోయిన తర్వాతకూడా ఇంకా రాజాలనడం సబబు గాదేమో కానీ అటు ప్రజల్లోనూ, ఇటు మీవంటి అసలువాళ్లల్లోనూ ఇంకా రాజా లనే మనస్తత్వం కొద్దిగా మిగిలివుంది గనుక మిమ్మల్ని సంబోధించడంలో రాజా అనేపదం వాడడంలో తప్పు లేదేమో. దేశంలో ఇప్పుడు పాత 'రాజాలు' పోయి కొత్తగా మంత్రులనేవాళ్లు వచ్చారు. పాత రాజాలే మేలన్నట్లు వీళ్లు వ్యవహరిస్తు న్నారు–అది వేరేసంగతి. నేనిప్పుడు చెప్ప దల్చుకున్నది అదికాదు.

పూర్‌హవుస్, అందుకు మీ పూర్వీకులు మహాదాశయాలతో వ్రాసిచ్చిపోయిన లక్ష లాది ఆస్తి; అట్లనే మనస్సాక్షికూటమి– అందుకుకూడా వాళ్లు వ్రాసిచ్చిపోయిన వేలాది డబ్బు– ఇదంతా ఇప్పుడేమై పోయిందీ, ఇప్పుడేరకంగాఖర్చవుతున్నదీ, యీ లెక్కాపక్కల్ని నేనిప్పుడు అడగడం లేదు. ఇవి అడిగేవారు, అడిగేరోజులు బహుశా ముందుముందు రావచ్చు. వీటి జోలికి నేనిప్పుడు పోదల్చుకోలేదు.

గతవారమూ ఈవారమూ వొక రిసర్చి స్కాలర్ అనుభవాలంటూ– శ్రీ కె. పురు షోత్తం– మీ వెంకటగిరి పాతసంస్థానంలో వుండే అపురూపమైన పురాతన గ్రంథా లయం గూర్చి అతను వ్రాసిన విషయం గూర్చి మాత్రమే ఇప్పుడు మీకు విన్నవించుకోదల్చాను. ఆ లైబ్రరీ ఇప్పుడు యే హృదయవిదారకమైనస్థితిలో మ్రగ్గిపోతున్నదీ, వానకు తడుస్తూ, బూజు పట్టి చెదలువాతబడి అందులోని పుస్తక సంపద అంతా ఏ విధంగా నాశనమై పోతున్నదీ– అనే అంశాలను గూర్చి ఆయన ఆవేదనాపూర్వకమైన వ్యాసాన్ని చదివే వుంటారనుకుంటాను.

చరిత్ర కలిగిన ఈ లైబ్రరీ ఇట్లా ఎవ రికీ కొరగాకుండా అంతరించిపోవడం మీకు గౌరవప్రదమైన విషయమే నంటారా? మీ పూర్వీకులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి జ్ఞాన జిజ్ఞాసతో సమ కూర్చిపెట్టిపోయిన ఈఅక్షరసంపదఅంతా ఇట్లా అంతరించిపోవడం మీకు సమ్మత కరమేనా? మీరు ఎంత వొకవేళ ఎమ్మెల్సీ అయి రాజకీయరంగంలో తిరుగుతున్నా నాకు తెల్సు–మీ హృదయం ఈవాఙ్మయ రంగంలో తిరుగుతుండేదేనని; ఈ విష యాల్లో మీకు అభిరుచీ, అభినివేశమూ వున్నాయని. మీరు ఆ మధ్య ఇంగ్లీషులో వ్రాసి ప్రచురించిన Sermon on mon keys (కోతులపై వొక కీర్తన) అనే కళా పూర్వకమైనవ్యాసానికి గూర్చి చాలామందికి తెలియకపోయినా ఈ లేఖకునికి మాత్రం తెల్సు. ఇంకా మీరు ఇతర రచనలుకూడా చేసివున్నారనికూడా తెల్సు.

అట్లాంటి మీరు ఇట్లాంటి లైబ్రరీని ఈ అవస్థకు తెచ్చారని తెల్సినపుడు బాధ

—కొరవ 11 వ పేజీలో

శ్రీనివాసులురెడ్డి 'ప్రాక్టీస్'!

కోటసమితి అధ్యక్షులు శ్రీ నల్లప రెడ్డి శ్రీనివాసులురెడ్డి న్యాయశాస్త్ర పట్టభద్రులుగా [illegible] ప్రాక్టీసు పెట్టలేదు గాని ప్రజాసేవలో మాత్రం ప్రాక్టీసు పెట్టివున్నారు! [illegible] గూడూరులో వివిధ శాఖాధికారు లను కలుసుకొని, [illegible] ప్రజల [illegible] విజ్ఞప్తులు సమర్పించడం [illegible] [illegible] ఏ గ్రామం నుండైనా [illegible] లోని అధికారులకు విజ్ఞప్తులు [illegible] [illegible] వారాల్లో ఉదయం 7 గంటలకు గూడూరు [illegible] వద్దకు [illegible] అందరూ కలిసి అధికారులవద్దకు పోవచ్చు నని, ఈ అవకాశాన్ని వినియో గించుకోవలసిందిగా శ్రీనివాసులు రెడ్డిగారు గూడూరు డివిజన్ ప్రజ లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజాసేవకులకు [illegible] తున్న శ్రీనివాసులురెడ్డిని అభినంది స్తున్నాము.

ఎక్కువ దిగుబడినిచ్చే వరి పంగడాలతో అగ్గితెగులు వచ్చింది.
కాని ఇప్పుడు అగ్గితెగులును నివారించడానికి వుంది హినోసాన్
హినోసాన్ మొట్ట మొదటి ఆధునిక అగ్గితెగులు స్ప్రే ఫంగిసైడ్
హినోసాన్ తీవ్ర నష్టాన్ని కల్గించే అగ్గితెగులును రాకుండా చేస్తుంది, మరియు నివారిస్తుంది.
హినోసాన్‌ను ప్రతి ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని చదివి అట్లే వాడండి.
ఎక్కువ దిగుబడులనిచ్చే వరి పండించే రైతులకు హినోసాన్ ఒక వరప్రసాదము



నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు
4/412 (760)



నా కుమార్తె
వల్లావరం ప్రభావతి
తప్పిపోయినది

వ య స్సు 12 సం, ఎత్తు 4 అ. చామన ఛాయ రంగు. ముఖముపై అమ్మవారు మచ్చలుంటాయి. ఈ పాప కనిపించిన వారు ఆమెను నావద్దకు తీసుకొని వచ్చిన వారికి నూటపదహార్లుబహుమతిఇవ్వగలను.

"అమ్మా! నీవు పెళ్ళినప్పటినుంచి నిన్ను చెకిలి చెకిలి బెంగతో వట్టి బ్బు చే సి మంచమెక్కినాను. కొద్దిరోజుల్లో నీవు కన పడకపోతే ప్రాణంతానన్న ఆశకూడాలేదు. కోటేశ్వరరావు వేరే పెళ్ళి, పెళ్ళిచేసు కొన్నాడు. నీకేమొచ్చిందీవేళ. వెంటనే సంతోషంగా తిరిగి రావలసింది. కొత్త యిల్లు మార్చాను. నీకోసం వేయికళ్ళతో ఎదురుచూను నీతల్లి:

వల్లావరం వనజాక్షమ్మ,
(చిల్లర హోమ్)
పాతపోస్టాఫీసురోడ్ - నెల్లూరు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మూలపేట శివాలయము ప్రహారిగోడను ఆనుకొనివుండు దక్షణపు వాకిలి పెంకుటిల్లు అమ్మబడును.

—: వివరములకు :—

పాకు వేంకటరమణయ్య,
గుమాస్తా, వేదసంస్కృత కళాశాల,
నెల్లూరు.

నెల్లూరు మునిసిపాలిటీ

1965 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల అక్టుయొక్క 330 (5) (a) (b) (c) (d) (e) (f) (g) (h) (i) ల శెక్షనుక్రింద ప్రచురింపబడిన మున్సిపల్ కౌన్సిల్ వారి ప్రకటన.

ఇదుమూలమున యావన్మందికి తెలియ చేయడమేమనగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్తు బీఫ్ ఇంజనీరుగారి నెం. 34/73/జె. యస్-68-2 రు గల ఉత్తరువునందు అదేశించినవిధముగా నెల్లూరు మునిసిపల్ కౌన్సిలువారు తమ 31-7-69 నెం. 239 కౌన్సిలు తీర్మానములు. 1965 మునిసిపాలిటీల అక్టుప్రకారము వాటర్ సప్లయి పైలాలను అమలుపరచుటకు తీర్మానించి ప్రజలకు తెలియచేసిన సిముత్తము ప్రచురించడమైనది. ఈ పైలాల విషయమై సలహాలు కాని, అక్షేపణలుకాని యీ ప్రచురణతేదిలగాయతు అరు వారములలోగా వచ్చిన వాటిని నెల్లూరు మునిసిపల్ కౌన్సిలువారు సదరు పైలాలను అమలులోకి తెచ్చుటకు ముందుగా ఆలోచించుదురు. సకాలములో రాని అక్షేపణలు ఆలోచించబడవు. సదరు పైలా కాపీలు మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డుకు, తాలూకా ఆఫీసు, డిస్ట్రిక్టు రిజిష్ట్రారు ఆఫీసు నోటీసుబోర్డులలో ప్రచురించబడమైనది.

జి. రామారావు,
మునిసిపల్ ఇంజనీరు, మరియు
నెల్లూరు శాఖాధికారి.

నెల్లూరు వుచ్చిల్లో
విమర్శకుడు

సోమశిల స్పెషల్ 22 తేది బయలుదేరుతుంది!

17 తేది బయలుదేరవలసిన సోమశిల స్పెషల్‌రైలు శాశ్వతికంగా వాయిదావడి ఎట్టకేలకు 22 తేది బయలుదేరబోతున్నది. ఈ స్పెషల్‌కు 'ప్రయాణికులను' సేకరించడానికి ఎంత కృషిచేయవలసివచ్చిందో; దాన్ని బయలుదేరజేయడానికి అంత శ్రమ పడవలసివచ్చినట్టుంది జి. వ. చేర్మెన్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి. ఒక ప్రైవెట్టుకోసం ప్రత్యేక రైలునే నడవడమనేది కొనియాడదగిన కొత్తవిషయమే అయినా; ఇంత ప్రయాస, ఇంత ఖర్చు అనవసరమేమో ననిపిస్తుంది. దీనికంటే మన శాసన సభ్యులు 11 మంది, ఎం. ఎల్. సి. లు 5 గురు, ఎం. పి. లు ఇద్దరు, సమితి ప్రెసిడెంట్లు 14 మంది– మొత్తం 32 మంది ఒక్కటట్టుగా బయలుదేరి; అవసర మనుకుంటే మన కందుకూరు దివిజ వారిని కూడా తీసికొని హైదరాబాదు, ఢిల్లీలు సందర్శించివుంటే సరిపోయివుండదా అనిపిస్తుంది. నిరుత్సాహపరచడానికి మేమీ మాటలు అనడంలేదు; ప్రదర్శనాత్మకమైన ప్రయత్నంకంటే; ముఖ్యులైన వారితో నిర్మాణాత్మకమైన గట్టికృషి సాగించడం ప్రయోజనకరంకాదా అనిపిస్తుంది. ఎటూ మేగోరె శ్రమపడి ఏర్పాటు చేశాడు; స్పెషల్‌రైలు బయలుదేరబోతున్నది; అందువల్ల ఈ చర్చ అనవసరం.

* * *

సోమశిల స్పెషల్ 22 తేది మధ్యాహ్నం 2 గంటలకు నెల్లూరు స్టేషన్‌లో బయలుదేరుతుందని, యాత్రికులందరూ ప్రయాణానికి సిద్ధమై 21 తేది సాయంత్రానికే నెల్లూరు చేరాలని గోపాలకృష్ణారెడ్డి కోరుతున్నారు.

సోమశిల టిసాఆ స్పెషల్ కార్యక్రమం ఇదీ:–

22 తేది మధ్యాహ్నం 2 గంటలకు నెల్లూరులో బయలుదేరుతుంది; 23 ఉదయం 9 గంటలకు హైదరాబాదు చేరుతుంది, అరోజు సాయంత్రం 5 గంటలకు జూబిలీహాలులో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, తదితర అధికార్లను కలసుకుంటారు, అరాత్రి 9 గంటలకు ఢిల్లీ బయలుదేరుతుంది.

26 తేది ఢిల్లీ చేరుతుంది, అరాత్రి 11-45 కి చండీఘర్ బయలుదేరుతుంది; 27 పగలు 11 గంటలకు చేరుతుంది, అక్కడినుండి అరాత్రే బయలుదేరుతుంది; 28 తేది మ. 12-30 భక్రానంగల్, రాత్రి ఢిల్లీ బయలుదేరుతారు; 29 తేది ఉ. 10 గంటలకు ఢిల్లీ; 30 తేది అగ్రా ప్రయాణం; 31 తేది సా. అగ్రానుండి బొంబయి ప్రయాణం; జనవరి 2 తేది బొంబయి; 4 తేది హైదరాబాదు; 5 తేది సాయంత్రం 5 గంటలకు నెల్లూరు.

–ఇదీ సోమశిల స్పెషల్ ప్రోగ్రాం. అంటే యాత్ర పదిరోజులే నన్నమాట, రైతులు ఇటు తన సోమశిల రాయబారానికి వుపయోగపడ్డట్లు, అటు వారికి దేశం చూపినట్లు– రెండు ప్రయోజనాలతో ఏర్పాటుజేశాడు మేగోరె. తిండి, తిప్పట, తోడు ఇంత సుఖంగా, వేరుగా పోతే వుండవు. ప్రధానిని శంతదగ్గరగా చూడాలన్నా, వినాలన్నా ఇంతకుమించిన అవకాశం లేదు. అందువల్ల సోమశిల రైలుకు వృద్ధ, యువరైతాంగం బాగ ఎగబడుతున్నది. బహుశా ఇంతమంది ముఖ్యులు మున్నెన్నడూ ఒకటిగా ఎక్కడికీ పోయి వుండరు. ఈ రాయబారంవల్ల సోమశిల విషయంలో ఫలితం కలుగనీ కలుగక పోనీకాని; ఇంతమంది రైతులను సమీకరించడంలో మాత్రం మేగోరె విజయం డయ్యాడనే చెప్పాలి!

* * *

సోమశిల ప్రాజెక్టు ఏ దశలోవుందో తెలియదు. అగమ్యగోచరంగావుంది. ఎవరికి తోచినట్లు వారు చెప్తున్నారు, మాట్లాడుతున్నారు. కాని అధికారికంగా తెలుస్తున్న ఒకేఒక వర్తమానం-మొన్న శాసన సభలో బెజవాడ పాపిరెడ్డి వేసిన ప్రశ్నలు, వాటికి ఇరిగేషన్‌మంత్రి శ్రీ సిద్ధారెడ్డిగారిచ్చిన సమాధానాలు. సిద్ధారెడ్డి గారి జవాబును బట్టి సోమశిల "ఎక్కడున్నావే గొంగడి అంటే వేసినబోటనే" అన్నట్టుగావుంది. ఇన్వెస్టిగేషన్ పూర్తి కానిదే ఏ సంగతీ చెప్పలేమని అయన స్పష్టంచేశారు. ఇంకో విషయంకూడా వారి ప్రకటనవల్ల స్పష్టమవుతుంది. ఎంతసీరు లభ్యమవుతుందో అనేదాన్నిబట్టి అయకట్టు డిసైడ్ చేస్తారు– అని అయన చెప్పాడు. (ఈ సంచికలోనే 4 వ పేజీలో ప్రకటిత మైన శాసనసభ ప్రశ్నోత్తరాల వార్తలో 'డిసైడ్' అనడానికి బదులు 'డిజైడ్'అని అచ్చయింది. ఈ పొరపాటును గమనించవలసిందిగా పాఠకులకు మనవి. –సం.) సిద్ధారెడ్డిగారి జవాబులనుబట్టి రెండు విషయాలు మనం తెలుసుకోవలసి వుంటుంది: సోమశిలకోసం ఇన్ని దశాబ్దాలు చేసిన ఆందోళన, కృషి దండగ; అది ఇంకా పరిశీలన దశలోనేవుంది. రెండవది – డెల్టా తాలూకాలు, మెట్ట తాలూకాలు అనే నిర్ణయం జరగలేదు.

సిద్ధారెడ్డిగారి జవాబులనుబట్టి డెల్టా-మెట్ట అనే గుంజులాట ఇక్కడ అనవసరం. ప్రయత్నించుకుంటే మెట్ట తాలూకాలకు కూడా రాకుండాపోయే ప్రసక్తిలేదు. అందువల్ల సోమశిల స్పెషల్ బయలుదేరుతున్న సమయంలో ఈ వివాదానికి స్వస్తి చెప్పడమే వుచితం. సోమశిలకోసం ఢిల్లీకి వచ్చేదేంది అని ఢిల్లీలోనే కొందరుముఖ్యులు అడిగారట; ఇంకా నిజం చెప్పాలంటే, నవ్వారటకూడా! సిద్ధారెడ్డిగారి ప్రకటనను బట్టికూడా ఢిల్లీ రాయబారం దండగేనని పిస్తుంది. కాని మేము అ విధంగా భావించడంలేదు. నాలుగైదొందలమంది రైతులు ఒక్కుమ్మడిగాపోయి ప్రధానికి, ప్లానింగు కమిషన్‌వాళ్లకు చెప్పుకుంటే వృథాపోతుందనుకోము. ఇదివరలో సోమశిల కోసం ఎన్నోసభలు జరిపాము; ఎందరోమంత్రులు మహామంత్రులను పిల్చుకొచ్చి మొరపెట్టుకున్నాము; కేంద్రమంత్రులకు, గవర్నర్లకు ప్రాజెక్టు స్థలాన్ని చూపించాము; ఎన్నో నివేదికలు సమర్పించుకున్నాము. ఇవన్నీ నిష్ప్రయోజనమని వూరుకుండలేదు. ఇప్పుడు సోమశిల స్పెషల్ రాయబారమూ అంతే. దానివల్ల కించిత్ ప్రయోజనమున్నా సంతోషిస్తాము; లేకుంటే దేశం చూచి వస్తారని సంతృప్తిపడదాము. అందువల్ల ప్రాజెక్టు మీకా మాకా అనే బహిరంగ వివాదాలు; సోమశిల రాయబారం దండగనే అభిప్రాయాలు కట్టిపెడదాం. సోమశిల నెల్లూరు కోవూరు వాళ్లకే కాకుండా, మెట్టతాలూకాల వారికికూడా ముఖ్యంగా వుపయోగపడాలని పట్టుబడదాం.

సోమశిలకు సంబంధించి అభివృద్ధివన్ను విధింపు ప్రతిపాదనను కలెక్టరుగారు ప్రభుత్వానికి పంపారట. నెలరోజుల ఇవతల పంపినట్టుంది. దాన్ని ప్రభుత్వం పరిశీలించి గజిట్‌లో ప్రకటించవలసివుంది. ఆ ప్రకటన బరిగిపోతే, సోమశిలకు బలం విరుచి



స్వర్గీయ అక్కన వెంకయ్య కుమార్తె సౌభాగ్యవతి భువనేశ్వరి: సేలం ఇంజనీరింగు కాలేజి అధ్యాపకుడు శ్రీ గోపాలకృష్ణ బి. ఇ., ఎం.ఎస్సి (ఇంజి).

వీరి వివాహం 3 తేది నెల్లూరులో జరిగింది.

నట్టే నంటారు. అగజిట్ ప్రకటనకు ఎదురుచూద్దాం. సోమశిల స్పెషల్‌కు పచ్చజండా చూపుదాం!

నీలం సంజీవరెడ్డి పర్యటన

వ్యతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి జనవరి 2,3,4,5 తేదులలో జిల్లాలో పర్యటిస్తారట. గూడూరు, రాపూరు, ఆత్మకూరు, కావలివంటి పట్టణాలే కాకుండా, ముఖ్యమైన గ్రామాలను కూడా చూస్తారట. నెల్లూరులో మేధావుల సమావేశంకూడా ఒకటి ఏర్పాటు చేయబడుతుందట. కార్యక్రమ వివరం తర్వాత ప్రకటింపబడుతుందని శ్రీ బి. సి. కొండయ్య తెలియజేస్తున్నారు.

సంపన్నులంతా ఇందిరమ్మగారి సోషలిస్టు కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్‌కు మిగిలింది మధ్య, పేద తరగతి ప్రజలు. కాదంటారా?

కరపు రాయబారం

జి. వ. చేర్మెన్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి ఈవారంలో హైదరాబాదులో మన శాసన సభ్యులందరినీ తీసుకొని, జిల్లా దుర్భిక్షం విషయంలో ముఖ్యమంత్రిని కలసుకొని, ఒక నివేదిక సమర్పించాడట.

మెట్టతాలూకాల్లో 10 శాతం, డెల్టాలో 50 శాతంకంటే ఈ సంవత్సరం పంటలుండవు. ఉదయగిరి, ఆత్మకూరు, కావలి తాలూకాల అభివృద్ధి పనులకు 75 లక్షలు కావాలని కలెక్టరు అడిగితే ప్రభుత్వం ఇవ్వలేదు. ఐదేళ్లనాడు ప్రారంభించి అసంపూర్ణంగావున్న మైనర్ ఇరిగేషన్ పనులకు 75-80 లక్షలు కావాలి. జిల్లా వ్యాప్తంగా అభివృద్ధిపనులు తక్షణం ప్రారంభించనిదే, ప్రజలు ప్రాణుకుదెరువుకు ఇతరజిల్లాలకు వలసపోవలసి వుంటుంది. వెనుకబడినప్రాంతాలుగా పరిగణింపబడిన ప్రాంతంలోని తలసరి ఆదాయం ఎంతో తక్కువగావున్నా, ఈజిల్లాలోనిప్రాంతాలను వెనుకబడిన ప్రాంతాలక్రింద చేర్చలేదనే వాదనను పరిశీలింపజేయుటకు వున్నతాధికారసంఘాన్ని నియమించాల. అన్నిజిల్లాలకంటే నెల్లూరుజిల్లా ఎంతో వెనుకబడివుంది. ప్రభుత్వం తమను అనాదరిస్తున్నదనే అభిప్రాయాన్ని జిల్లావాసులలో పోగొట్టవలసిందిగా కోరుతున్నాము. అసంపూర్ణంగావున్న పనులకు, ఇతర అభివృద్ధికార్యాలకు కనీసం 2 కోట్లు కేటాయించ వలసిందిగా కోరుతున్నాము. కాటకానికి గురియైన ప్రాంతాల్లో శిస్తులు, అప్పులవసూళ్ళు వాయిదా వేయసిలసిందిగా విజ్ఞప్తి జేస్తున్నాము. కనిగిరి, నర్వేవల్లి రిజర్వాయర్లక్రింద పైర్లను కాపాడుటకు కె. సి. కెనాలు నీరు దింప వలసిందిగా ప్రార్థిస్తున్నాము.

మేగోరె ప్రభృతులు సమర్పించిన మెమోరాండం సారాంశం ఇది. ఈ నివేదికలో మేగోరెతోబాటు, బెజవాడ పాపిరెడ్డి, పిట్ల వెంకటసుబ్బయ్య, ఓరేవల్లి వెంకటసుబ్బయ్య, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, వి. వి. బి. అర్. కె. యాచేంద్ర, వేమారెడ్డి వెంకురెడ్డి, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, వేగా రామగోపాలరెడ్డి, జి. సుబ్బానాయుడు, ధనెంకుల నరసింహం గారలు సంతకాలు చేశారు.

ఇది పోసిండి: మేగోరె మొన్న శాసన సభ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో మొదటి వాడుగా మాట్లాడాడట. ముఖ్యమంత్రిని చూపుతూ మీరుతప్ప మంత్రుల్లో ఒక్కరైనా నాం నిషాని వుండేవాడొక్కడైనా వున్నాడా చెప్పండి అని అనేశాడట. మంత్రులందరూ ఒకరిముఖం ఒకరు చూసుకున్నారట! వి జి.వ. చేర్మెనూ ఇంత ధైర్యం చేసివుండడు. ముఖ్యమంత్రి అండవుంటే దాలు అనుకొని వుంటాడు మేగోరె!

ధర్మరాజస్వామి అలయం

53 ఎకరాల మాగాణి తూమివున్న నెల్లూరు ధర్మరాజస్వామికి ఈ సంవత్సరం బ్రహ్మోత్సవంకూడా జరగలేదనే అందోళనను వ్యక్తంచేస్తూ; అదాయమంతా ఏమవుతున్నది అని ప్రశ్నిస్తున్నాడు ఒక భక్తుడు. ధర్మకర్తల సంఘం జవాబు చెప్పినా చెప్పకపోయినా, దేవాలయాల ఇదేమిటో విచారించడం బాగుంటుంది.

అయినా మనదేవుళ్లు తమ సొత్తును కూడా కాపాడుకోలేని నోరులేనివాళ్ళయిపోయారేమిటి!

మరణం

కోవూరు తాలూకా గుండాలమ్మపాళెం వాసి శ్రీ సిద్ధారెడ్డి వెంకటసుబ్బారెడ్డి కాలధర్మం చెందారు. వారివయస్సు 80 విభవుంటుంది. వివాదరహితుడైన పెద్దమనిషి శ్రీ వెంకటసుబ్బారెడ్డి. వారి కుటుంబానికి మా సానుభూతి.

మెడవిరుపు

శీతోష్ణస్థితి ప్రతికూలంగావున్న కారణంగా మొలగొలుకులకు మెడవిరుపువచ్చే ప్రమాదమున్నదని, జిల్లా సస్యరక్షణాధికారి శ్రీ ఎం. మాలకొండయ్య హెచ్చరిస్తున్నారు. వెన్నుతీసేదానికి, వెన్నుతీసిన వారం తర్వాత మందులు కొట్టాలట. ఆ వివరాలు వారివల్ల తెలుసుకోవచ్చు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	వుట్టి	670-00
జి. ఇ. వి. 24		510-00
దొంగనంబర్లు	,,	520-00
ఎర్రకేసర్లు	,,	480-00
సజ్జలు (హైబ్రిడ్)	,,	560-00
(దేశ)		600-00
జొన్నలు	,,	700-00
రాగులు	,,	520-00
ఉలవలు	తూము 1 కి	40-00
పిల్లిపెసలు	,,	100-00
పచ్చపెసలు	,,	70-00
మినుములు	,,	75-00
నువ్వులు	,,	90-00
దొరపకాయలు	మణుగు	48-00
వేయినగకాయలు	10 కి.	14-00
,, విత్తనంకాయ	,,	18-00
వేయినగ మాపె	,,	44-50

పెండ్లిండ్లు

నల్లపరెడ్డి - అల్లారెడ్డి

జి. వ. మాజీ ఛైర్మను ఆనేజిమలు ఎలక్ట్రిసిటీబోర్డు మెంబరు అంటాము; శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి తనయ సౌభాగ్యవతి సునితకు; మైకామైనరు, అభ్యుదయకర్షకుడు, అత్యధునాతనమైన 'సవేరా' (మద్రాసు) లాగస్వామి, సొమ్ముడు అయిన శ్రీ అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డిగారి తమ్ముడు, ఫైనల్ ఎం. బి., బి. ఎస్. విద్యార్థి ఆయుష్మంతుడు రాధాకృష్ణారెడ్డికి 13 తేది వుదయం నెల్లూరుటవునుహాల్లో పెండ్లి జరిగింది. మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి వగైరా రాజకీయ మిత్రులందరూ వచ్చారు. అటువైపు నుండి నాగయ్య, కాంతారావు, మిక్కిలినేని, కవి సినారె వగైరా సినీజనం కూడా వచ్చారు. హోజరు నాలుగు వేలట. ఇరువురికీ గిట్టుబాటైన సంబంధం. ఈడు జోడైన జంట-ఇవీ విశేషాలు.

రెండు పెళ్ళిళ్ళు

శ్రీ బొడ్డ చిన్నబ్బాయిరెడ్డి కుమారుడు, విశాఖపట్నం హెచ్ స్టీల్ప్లాంట్లో పనిచేస్తున్న శ్రీ వరదారెడ్డి బి ఎస్‌సి., ఎల్ ఎల్. బి. కి; శ్రీ నాగారెడ్డి వెంకటరామరెడ్డిగారికుమార్తె సౌభాగ్యవతి అమృతవల్లికి-

శ్రీ మాగుంట రాఘవరెడ్డి కుమారుడు శ్రీ సుధాకరరెడ్డికి, శ్రీ నాగారెడ్డి వెంకట్రామరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి స్నేహలతకు-

13 తేది ఉదయం శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహాలు జరిగాయి. మరి రాఘవరెడ్డిగారి ముహూర్తసమయం వచ్చే వరకు, అంత విశాలమైన ఆ ఆవరణం కార్లకు చాలలేదు

ఈ సందర్భంలో రాఘవరెడ్డిగారు 16 తేది రాత్రి 'రేవాల బాగ్' లో విందు ఏర్పాటుచేశారు. వెయిటింగుకు చక్కని షామియానాలో కూర్చోపెట్టారు; విందుకు దగ్గరి మండులో నిల్చోపెట్టారు పలావ్ మొదలు వచ్చేదివరకు, వడ మొదలు పూర్ణగర్భ కుర్మావరకు అన్ని వసందుగా వున్నాయి. ఇది చాల అరుదు. అయితే 'డ్రై' అంది!

పూర్ణ పరిణయం

చిన్నెట్టు - లేసుల వ్యాపారధురీణుడు శ్రీ కోట సుబ్రహ్మణ్యం కుమార్తె సౌభాగ్యవతి రాజేశ్వరి బి ఎస్‌సి. కి, ఇందుకూరుపేట శ్రీ కోరపాటి రామారావు బి ఎస్‌సి.కి జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో 13 తేది పరిణయం జరిగింది.

వివాహం దైవనిర్ణయం అంటారే- ఎంత సత్యమో ననిపిస్తుంటుంది, ఒక్కోసారి.

ఇంద్రగంటి కుమార్తె

అపూర్వమైన గోడపత్రిక 'నగరజ్యోతి' సంపాదకుడు, ఆలిండియా ఖాదీబోర్డు సభ్యుడు, అకుంఠిత దేశభక్తుడు, నిత్యనూతనోత్సాహి శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం కుమార్తె సౌభాగ్యవతి వత్సలకు, కాళహస్తి శ్రీ జి. పార్థసారధికి 3 తేది కాళహస్తిలోనే కళ్యాణం జరిగింది.

గోపాలకృష్ణమూర్తి - సరోజిని

న్యాయవాది, లేబరు నాయకుడు శ్రీ సి. వి. నరసింహం పుత్రుడు, బెంగుళూరు హిందుస్థాన్ మెటలర్జికల్స్ మేనేజింగు పార్టనరు శ్రీ గోపాలకృష్ణమూర్తికి; నెల్లూరు ఎక్సయిజుశాఖీయుడు శ్రీ కొండూరు సుబ్బానాయుడు పుత్రిక సౌభాగ్యవతి సరోజినికి, 4 తేది వధువుయింట వివాహం శాస్త్రోక్తంగా జరిగింది.

పొదిలి బస్‌ఓనరు ఇంటి ముట్టడి- బందిపోట్లట!

8 తేది రాత్రి 2-45గంటల సమయంలో పొదిలిలో బస్ యజమాని శ్రీ వి. రాజేశ్వరరావు ఇంటివద్దకు 8 మంది వచ్చారట. వారి గుసగుసలు విని గుమాస్తా టి. వి. యస్. పంతులు లేచివచ్చి ఎవరూ అని అడిగాడట. పంతుల్ని నాలుగుబాది, కత్తులతో బెదరించి, అతన్ని అచ్చటే నిర్బంధించి, ఒకరిని కావలిపెట్టి తక్కినవాళ్లు మిద్దెమీదకు పోయారట. రాజేశ్వరరావు లేడు; ఆయనభార్య సుబ్బమ్మ గదిలో పడుకొని నిద్రపోతున్నదట. బస్‌డ్రైవర్ని, మీతో మాట్లాడాల అని తలుపుతట్టి పిలిచారట. ఆమె తలుపు తీయలేదట. చంపేస్తాం అని భయపెట్టారట. ఆమె తీసుపొమ్మన్నది. తలుపును బద్దలుకొట్టడానికి పూనుకున్నారట. చుట్టుప్రక్కలవాళ్లు రాబోతే వాళ్లమీద రాళ్లవర్షం కురిపించారట. దాంతో వాళ్లు వెనకడుగువేశారు. సుబ్బమ్మ ఎట్లనో ఇంకోదారిన తప్పించుకొనిపోయి ప్రక్కయింటిలో తలదాచుకున్నదట. దుండగులు ప్రక్కింటిమీదకూడా రాళ్లు వేశారట. అంటా శంకరయ్య అనే ఆయన్ని కొట్టి, ఆయన భార్య మెడలోని బంగారు గొలుసు లాక్కొని, రాళ్లు రువ్వుకుంటూ వెళ్ళిపోయారట.

ఈ ముట్టడి పొదిలిలో భయాందోళనలు కల్గించింది. నక్సలైట్లుగా వుంటారని మొదట అనుమానించారు కాని; బందిపోట్లుగా వుండవచ్చునని పోలిస్ అభిప్రాయపడుతున్నది. స్థానిక పోలిసుమీద ప్రజలకు విశ్వాసం వున్నట్టులేదు. ఒంగోలు ఎస్. పి. గారు వారిలో ధైర్యం కల్గించడం అవసరం.

ఈ ముట్టడి తర్వాత రిజర్వుదళం పొదిలిలో వుంచబడిందట. వాళ్ళొచ్చిన మరురోజే ఇంకో ఇంటి తలుపుతట్టి, ఆ ఇల్లాలి మెడలో బంగారుపుడ లాక్కొని పోయారట

ఢిల్లీ డైరీ

(మొదటిపేజీ కొరవ)

ఇరుగుపొరుగు రాష్ట్రీయులు తీసిన చిత్రాలు చూసేందుకుమనంనోచుకోలేదు. 'నేషనల్ ఇంటెగ్రేషన్' అని గొంతు చించుకొంటాం. ఈ చిత్రం నెల్లూరుకు ఇప్పట్లో వస్తుందా, మనం చూసేయోగం ఇప్పట్లో లభిస్తుందా? అయ్యో, వొక్కరోజు ముందుగా ఢిల్లీ వచ్చి వుంటే ఈ చిత్రం చూచివుందునే -అని బాధపడ్డాను. ఏంచేస్తాం, మనప్రాప్తం ఇంతే అనుకొన్నాను.

ఢిల్లీలో నేను మొట్టమొదట కల్సుకున్న రాజకీయనాయకుడు-ఆచార్య రంగాగారు. రాత్రి చలికి గదిలో ఎలక్ట్రిక్ హీటర్ పెట్టుకుని ఏదో పుస్తకం చదువుతున్నారు. టేబుల్‌మీద మూడునాలుగు గ్రంథాలు వున్నాయి, పార్లమెంటు రిపోర్టులూ అవీ యిటీ గాక. మాక్స్‌వెల్ వ్రాసిన 'ఇండియాస్ చైనా వార్', స్వెత్లానా స్మృతులు, అమెరికన్ ప్రఖ్యాత జర్నలిస్టు 'క్రాఫ్' వ్రాసిన జ్ఞాపకాలు, ఈ సంవత్సరం నోబుల్ బహుమానం పొందిన రష్యన్ రచయిత అలెగ్జాండర్... వ్రాసిన నవల- ఇవి ముందరేసుకొని వున్నారు. ఈ ప్రాయంలోకూడా రంగాగారిలో ఇంత జ్ఞానతృష్ణ కల్గివుండడం ఆశ్చర్యంవేసింది.

జమీన్ రైతు నుంచొచ్చాననంగానే 'రావయ్యారా' అంటూ ఆహ్వానించారు. "ఎవరయ్యా ఆనెల్లూరు పాత చర్చిలు, సమాధులు, క్రిస్టియన్ మిషనరీలు, తిప్పరాజసత్రం -వీట్నిగూర్చి వ్రాస్తున్న బంగోరె, నివేనా, చాలాబాగున్నాయి. మనకిప్పుడు అట్లాంటి చరిత్ర విషయాలు జ్ఞాపకంచేసేవారు కావాలి. అభినందిస్తూ జమీన్‌రైతుకు వొక పుత్తరం వ్రాద్దామనుకొంటున్నాను. ఏదీతీరికేదీ, ఇదుగో రైతు గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారికి సగం వ్రాసివ్రాసి మిగతాది పూర్తిచేద్దామనుకొంటే ఈరోజంతా తీరికలేదు-అంటుండగా ఫోనువచ్చింది వెంకటసుబ్బయ్యగారు కీర్తిశేషులైనారు -అని. పాపం రంగాగారు ఎంతోకుంగిపోయారు. ప్లేనులో పోదామనుకుంటే పైలెట్ల సమ్మె జరుగుతున్నది. ఎట్లాపోయేది -అని ఆందోళనచెందారు.

అంతకుముందే ఎవరో ఫోనుచేశారు- ఏదోమంత్రిగారికి అభినందనపూర్వకమైన విందు, రావాల్సిందంటూ. రంగాగారు జవాబిస్తుండినారు- మీకు తెల్సుగదా మంత్రుల మీటింగులకు, విందులకు నేను హాజరయ్యేవాణ్ణికాదు, ప్లీజ్ ఎక్స్క్యూజ్-అంటూ పెట్టేశారు. మావైపుతిరిగి అన్నారు -We must ignore these ministers, we must boycott them- అని అన్నారు. గో రా గా రు జ్ఞాపకానికొచ్చారు.

తర్వాతరోజు మనమంత్రి రఘునాథరెడ్డిగారికి ఫోనుచేస్తే, ఆయన ఎంతోఆప్యాయంగా ఆహ్వానించారు; స్నేహపూర్వకంగా ఆదరించారు. దక్షిణదేశ్యాను ఆప్యాయతతోకూడిన వారి ఆదరణ మర్యాదనుచూచి ఇంకా వొకరిద్దరు మంత్రులు, ఎం. పీ. లను సందర్శించాను. ఏముంది గర్వకారణం? అంతా దిల్లరరాజకీయాలు! హుందాతనంలేని భాషణలు!

ఒక ఉదంతం చూడండి: 'నెల్లూరు రాజకీయం' గూర్చి ఢిల్లీ ఇండికేట్‌కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చర్చల్లో ప్రస్తావించబడిందని విన్నాను. 'లింక్' పత్రికలో వొక చిన్న వాక్యం- ...for instance, a junior minister who attended the Madras meeting of the Congress Socialist Forum last month did not allow policy matters to deter his adjustments with the Janasangh in his district during the Zillaparishad elections.

ఇదీ ఆ వాక్యం. నవంబరు 1 తేది సంచికలో పడింది- ఆంధ్రప్రదేశ్ వార్తాలేఖలో. దీనర్థం- "మద్రాసు కాంగ్రెసోషలిస్టుఫోరం సభలకు హాజరైన వొక జూనియర్ మంత్రి తన స్వంత జిల్లాలో జి. వ. ఎన్నికల్లో జనసంఘంతో పొత్తు ఏర్పర్చుకుని సర్దుబాట్లు చేసుకొన్నప్పుడు సిద్ధాంత వ్యవహారాలు అడ్డురాలేదు." ఇది స్పష్టంగా నెల్లూరుజిల్లా వ్యవహారమే. సందేహంలేదు. ఇండికేట్ అధ్యక్షుడు, జనసంఘ్ వుపాధ్యక్షుడువున్న జి. వ. నెల్లూరే గదా.

ఎవరో మరి ఢిల్లీలో ఇండికేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ ప్రసక్తితెచ్చారట. మంత్రి రఘురామయ్యగారు వొక చీటీమీద "ఇది రఘునాథరెడ్డిగారి జిల్లాగాబట్టి ఆయనేదీన్నిగూర్చి చెప్పుకోవల్సివుంది"- అని వ్రాసి ఇందిరాగాంధీకి చూపించాడట పాపం, దీనికి రఘునాథరెడ్డిగారెట్లా కారకులవుతారు? నెల్లూరుజిల్లా వ్యవహారాలకు ఆయన కర్తధారిగా లేడుగదా?

ఇక్కడ జూనియర్‌మంత్రి అంటే ఆనం సంజీవరెడ్డి అని వ్యాఖ్యానం చేస్తున్నారు కొందరువ్యాఖ్యాతలు. మరి ఆయన మద్రాసు సభలకు హాజరు కాలేదుగాని హాజరైనట్టే లెక్క- అనికూడా అర్థాలు తీస్తున్నారు. ఇంతకూ ఈ విషయంపై వర్కింగ్‌కమిటీలో చర్చజరిగిందా, జరిగితే ఆ చర్చ సారాంశ మేమిటి - తెల్సుకుందామని ఆ కమిటీ చర్చల్లో పాల్గొన్న వొక మైసూరు నాయకుణ్ణి ఫోనులో అడిగితే- నాకు తెల్సి అట్లాంటిదేమీ చర్చకురాలేదని అన్నారు. బహుశా మీటింగ్ అయిపోయిన తర్వాత ఇష్టాగోష్టి మాటల్లో చర్చకొచ్చిందేమో. ఏరకంగా చర్చ జరిగిందీ ధృవపర్చుకోలేకపోయాను. రఘురామయ్యగారు చీటీ వ్రాసిచ్చిన సంగతిమాత్రం నిజమంటారు. అయినా ఇప్పుడున్న ఈ రాజకీయాల్లో ఎవరు ఎవర్నిమాత్రం ఏం చేయగలుగుతారు?

(ఇంకావుంది)



శ్రీ అల్లారెడ్డి రాధాకృష్ణారెడ్డి (ఫైనల్-ఎం. బి , బి. ఎస్.), సౌభాగ్యవతి నల్లపరెడ్డి సునీత

నెల్లూరు మూలపేట శ్రీ వేణుగోపాలస్వామి
దేవస్థానంవారి అధ్వర్యమున
24-12-70 మొదలు 26-12-70 వరకు
రోజూ సా. 6-30 మొదలు 8-00 గంటలవరకు
కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి మిద్దెమీద
"చిన్మయ మిషన్" వారి "జ్ఞాన యజ్ఞము" జరుగును
శ్రీ స్వామి దయానందజీగారు
ఆధ్యాత్మిక ప్రబోధోపన్యాసములు గావింతురు.
ఎల్లరు విచ్చేయ ప్రార్థన.
—శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థాన
పాలకవర్గము.

REVOLVER
FOR SALE

Revolver - Belgium Make - 5 chamber in original condition

Contact:

C. V. Ramanaiah Chetty,
Stockist ACC Cements,
4/37, Nawabpet, Nellore-2.
Phone: No. 212.

అమ్మబడును

సూళ్ళూరుపేట రామవయ్యపేటలోని 65 అంకణముల స్థలములో అవసరమైన అన్నివసతులతో కట్టబడిన షుమారు 32 అంకణముల పైరాండాకట్టుబడిగల మిద్దె ఇల్లు.

వివరములకు

డాక్టర్ ఎన్. పి. ఎన్.
వేదాంతాచార్యులు
రామమూర్తినగర్ :: నెల్లూరు-3

శంభు, దావూద్, జెమిని
లుంగీలు
★
సరికొత్త డిజైన్లలో
వచ్చియున్నవి.
★
మాడరన్ స్టోర్స్
ట్రంకురోడ్డు :: నెల్లూరు

డీలర్సు: చెన్నై, మెట్టూరు,
D. C. M.

విజయవాడ సబ్ కోర్టులో

(A2) O. P. 143 of 68

కూరాడ హనుమంతరావు alias బాబు —పిటీషనరు.

కూరాడ వెంకటపతిరావు వగయిరా —రెస్పాండెంట్లు.

R 4 బండి రామకృష్ణారావు, మంటపాల వారిపాళెం, R 9 మెట్టా కృష్ణారావు వద్దమన్నాడు, R 10 మెట్టా నారాయణరావు డిటో, R 11 గుడివాడ కోటీశ్వరరావు డిటో, R 12 గుడివాడ నారాయణరావు డిటో.

ఈనెంబరు పావరు పిటిషనుపైనున్నూ వాది నె 492/69 to 494/69 ర్లుగల వారను పిటిషన్లుపైనయున్నూ పై 4, 9, 10, 11, 12 రెస్పాండెంట్లకు పేపరు ప్రచురణద్వారా నోటీసు నియిత్తం 24-12-70 తేదికి వాయిదా వేసినారు. సదరు తేదిఅ జేవణలున్నమొదల వాయిదారోజున పైకోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలయును. లేనిచో ఎక్సుపార్టీగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

—వి. కె. అవధాని, అడ్వకేటు.

పనిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ ని. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.

సోమశిల

(4 వ పేజీకొరవ)

ప్లానింగ్ కమిషన్ ప్రభుత్వం రెకమండ్ చేసిందా? ఏమి బడ్జెటువచ్చింది?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి: ప్లానింగ్ కమిషనుకు 4-వ ప్రణాళికలో పెట్టమని ప్రాయడం జరిగింది. కాని రిప్లయివచ్చే పరిస్థితిలేదు

శ్రీ ఆర్. మహానంద: తమిళనాడు గవర్నమెంటువారికిమంచిసీరుయిస్తే సహకరిస్తామని చెప్పారు. ఈ సందర్భములో ముఖ్యమంత్రిగారుకూడా చెప్పారు. వారితో మాట్లాడుటకు ప్రయత్నం చేస్తారా? దీని ప్రాముఖ్యతనుబట్టి యిది సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి తేవడానికి నెల్లూరు జిల్లా పరిషత్తువారు స్పెషల్ ఇష్యూనులో 500 మంది తెలిగేట్లుతో వెళ్లి చెప్పాలని చూస్తున్నారు. మంత్రిగారుకూడా వచ్చి దాని ప్రాముఖ్యతను గురించిచెప్పి ప్లానులో తీసుకొనుటకు ఫండ్సు కేటాయించే విధానుకు తోడ్పడుతారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి: ఆ ప్లానులో సెంట్రల్ గవర్నమెంటు అదనంగా యిచ్చేదిలేదు. మన ప్లాను సీలింగు యిస్తి గేషనులో పెట్టుకోవచ్చును.

శ్రీ వి. పాపిరెడ్డి: ఈ ప్రాజెక్టుగురించి చేసిన యిన్‌వెస్టిగేషను ఏమైనది?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి: ఇన్‌వెస్టిగేషను ఒకరోజులో అయ్యేదికాదు. సాయిల్స్ పెన్టుకు పంపటం జరుగుతుంది.

శ్రీ వి. పాపిరెడ్డి: 50 సంవత్సరాలనుండి ఇన్‌వెస్టిగేషను జరుగుతుంది. ఇప్పుడు కొత్తగా విరకంగా చేస్తారు?

శ్రీ ఎ. మాధవరావు: ఈ ప్రాజెక్టుకు కావలసిన మొయికి ల్యాండ్ ఎక్విజేషన్ ప్రొసీడింగ్సు స్టార్టుచేసారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి: ల్యాండ్ ఎక్విజిషనుకు ముందు ఇన్‌వెస్టిగేషన్ పూర్తి కావాలి.

శ్రీ డి. నరసింహం: తమిళనాడుకు నీరు యివ్వడం సంగతి దేవుడికెరుక. నెల్లూరుజిల్లాలోవున్న ఆయకట్టువరకైనా నీరు యిచ్చుటకు ఈ సోమశిల ప్రాజెక్టు తయారు చేస్తున్నారా? లేక కొన్ని ప్రాంతాలకు మాత్రమే యిచ్చేందుకు పరిమితంగా చేస్తున్నారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి: ఆ ప్రాంతం, ఈ ప్రాంతం అని లేదు. ఎంత నీరు లభ్యం అవుతుందనే పరిస్థితులనుబట్టి ఆయకట్టు డిసైడ్ చేస్తారు.

శ్రీ ఎన్. వేమయ్య: ఈ ప్రాజెక్టు ఇన్‌వెస్టిగేషన్ జరిగినంతవరకు ఎంత డబ్బు ఖర్చుపెట్టారు? ఇంకా ఇన్‌వెస్టిగేషన్ జరిపించుటకు డబ్బు వున్నదా? అది ఎప్పటిలోగా పూర్తిఅవుతుంది? మద్రాస్ రాష్ట్రం మనరాష్ట్రం సెంట్రల్ గవర్నమెంటుమీద వత్తిడిచేసి త్వరగా దీనిని లేవడానికి ప్రభుత్వంవద్ద పైసా లభ్యవున్నవా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి:- ఇన్‌వెస్టిగేషన్ స్పెషల్ డివిజన్ వేశారు. పని చేస్తున్నారు. సాయిల్సు పెస్టు జరగాలి. డిజైన్సు అవి తయారుకావాలి. వీలయినంత త్వరలో జరుగుతుంది.

శ్రీ వి. పాపిరెడ్డి:- అడాప్ ఎత్తుఎంత?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి:- డామ్ ఎత్తు అనేది డిజైనుమీద వుంటుంది. అది ఫైనలైజు కావాలి.

శ్రీ సి. వి. కె. రావు:- ప్రభుత్వం యిట్టా భావ్యం చేయడం జాగుందా? నెల్లూరు జిల్లాపరిషత్తు చేర్మెన్ ప్రెయిర్‌లో బయలుదేరి ప్రతినిధులతోవచ్చి యిక్కడి తమకుచెప్పి తర్వాత ప్రధానమంత్రితో చెప్పడలచుకున్నారు. మంత్రిగారు వారితో వెళ్ళి ప్రాతినిధ్యం వహించి ప్రధానమంత్రి గారితో చెప్పకూడదా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి:- ఇదివరకు వెళ్ళి చెప్పడం జరిగింది. మనప్లానులో పరిమితులలో ఇన్‌వెస్టిగేషన్ క్రింద చేసుకుంటే చేసుకోమన్నారు. అడబ్బులో కొంత, ఇంకా కొంత వ్యవసాయబెటర్‌మెంటుచేసి చేసుకోవాలి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:- దీనిని పూర్వము కృష్ణా, పెన్నారు అంతర్ భాగంగా పరిశీలన జరిపి మొత్తం ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసి ప్రభుత్వం వద్దవున్నది. ఇప్పుడు ఇన్వెస్టిగేషన్ ఏమంది? మైనరు ఎడ్జస్టుమెంట్సు చేసుకోవాలి. ఇన్‌వెస్టిగేషన్ అనే పేరుచెప్పి వాయిదా వేయటంలో అర్థంలేదు. in all respects it was completely investigated. Everything is ready. There is no need for further investigation. Minor adjustments may be necessary; in view of all these, will it not be possible for the Government to expedite the investigation?

శ్రీ ఎన్. సిద్ధారెడ్డి:- వారు స్వయంగా ఇండియరు. అప్పుడు కృష్ణా, పెన్నారు ప్రాజెక్టులో అటుపోయే పరిస్థితిలో అది జరిగిందేమో తెలియదు. ఇన్‌వెస్టిగేషను పని ప్రారంభించిన తరువాతకూడా ఇన్‌వెస్టిగేషను జరుగుతూ వుండవచ్చు. దీనికి అంతములేదు. ఫైనలుగా శాంక్షను చేయాలనే దృష్టితో ఇన్‌వెస్టిగేషన్ జరుగుతుంది.

వారం...వారం..

(3 వ పేజీకొరవ)

నాయకుడైన నూరుల్ అమిన్‌ద్వారా తెలుస్తున్నది. కరాచీనుంది వెల్వడే 'మార్నింగ్ న్యూస్'లో ఈ వృత్తాంతం వచ్చింది. వీటో కొన్ని పెద్దరాజ్యాలు ఈ దౌర్జన్యపరులకు ద్రవ్యసహాయం బాగా చేస్తున్నవని, ఈ ఉపద్రవాన్ని ఇస్లామి శక్తులన్నీ ఎదుర్కోవలెనని అమీన్ అన్నాడు.

ఎన్నికల సమయంలో ఈ శక్తులు కొంత గడబిడ చేసినా, ఎన్నికల అనంతరం అనేకవిధాల అసంతృప్తిజెందివున్న వారిని పోగుజేసుకుని ఈ శక్తులు చెలరేగే ప్రమాదం వున్నదని అయన హెచ్చరించాడు.

ఇండియాపై దుష్ప్రచారాలు చేసినా, యాహ్యాఖాన్ స్వయంగా తూర్పుకువెళ్ళి తన సుహృద్భావాన్ని ప్రదర్శించినా తూర్పు - పడమరల అగాధం పూడలేదు. తూర్పు - పడమరలకు మధ్య 1600 కిలో మీటర్లదూరం వున్నది. ఈ మధ్యభాగం భారతదేశ ప్రాంతం. మొన్నబిట్రోధలో పరమటివారు వెంటనే అదుకోలేదని తూర్పు వారి అవేదన- మనవు ఇండియాపై దూకినపుడు తూర్పుప్రాంతాన్ని పరమటివారు నిస్సైనికంగా రమారమి వదిలేసి నిస్సహాయం చేశారనేబాధ ఇప్పటికీ మనలంతా వున్నది. వీడుకోట్ల బెంగాలీలు ఇంచుమించు వీరమై తమకు బిహ్నమైన రహమాన్ సాహెబ్ వెనక నిల్చినారు. వైరుధ్యం పరమటనే వున్నది.

తుపాన్ బాధితులకు సాయంకోసం పరమటివారు ఒక వినోద కార్యక్రమం వేయించారు. నగ్నంగా మహిళలు నృత్యంచేశారు. ఇదా చేయవలసిందని ఒక వామపక్షపత్రిక సంపాదకుడు అలంగీర్ కబీర్ ప్రశ్నించాడు. బేగం రజియాఖాన్ అన్నది: "శవాలను ఖననం చేయవలసింది బ్రిటిష్ వారా?" కి. శే. స్పీకర్ కూతురు, మాజీ తూర్పుపాక్ ప్రధాని కోడలు ఈ బేగం రజియాఖాన్.

పరమటి పాక్ ప్రభుత్వం చైనా-రష్యాలకు ఎంబసీలు పంపగా పోయే సమయంలో, తూర్పున వ్యధజెందే జనానికి బాధానివారణకై బ్రిటిష్ వారు, అమెరికన్లు కన్నీంచారు.

ఇక ఇప్పుడు ముగిసిన ఎన్నికల వైనం కొంత విందాం. 12 కోట్ల పాక్ జనాభాలో అయిదుకోట్ల నలభై లక్షలమంది ఓటర్లు 300 మందిని ఎన్నుకోవలసివున్నది. తుపాన్‌బాధిత ప్రాంతంలోని ఎనిమిది నియోజకవర్గాలలో ఎన్నికలు తర్వాత జరుగుతవి. మిగిలిన సీట్లకు ఎన్నికలు జరిగినవి. 13 స్థానాలను అపిమ్మట నామినేట్ చేస్తారు.

అభ్యర్థులు 1566 మంది పోటీచేశారు. 22 పార్టీలు పోటీ చేసినవి. తూర్పున అన్ని స్థానాలకు రహమాన్ అవామిపార్టీ పోటీ పెట్టింది. ఫుట్టో పరమట ప్రజాపార్టీపేరిట అయిదు స్థానాలలో ఒక్కడు పోటీచేశాడు. బాదషాఖాన్ కుమారుడు వలీ తన పార్టీని ఎన్నికల రంగంలోకి దిందాడు.

ఎన్నికైన వారంతాకలిసి ఒక రాజ్యాంగాన్ని 120 రోజులలోపల (నాలుగు మాసాలలో) తయారు చేసి చూపిస్తే, దాని ప్రకారం అధికారాన్ని యాహ్యాఖాన్ హవాలా చేస్తాడు. ఇది మిలిటరీ ఆర్డర్!

ఆ రాజ్యాంగంలో పాక్ ప్రదేశాలకు, యోగక్షేమాలకు భంగకరమయ్యేదేమీ వుండకూడదు, జాబ్దార్!- అని ఆ ఉత్తరువులో వుండనేవున్నది.

అదంతా ఎట్లావున్నా, తూర్పువారి సంగతి మనకింకా తెలియదుగాని, పరమటి వారి మనస్తత్వం మనపట్ల మారలేదు. భారతదేశంపై దూకిలేనేగాని వారికి తృప్తి వున్నట్లులేదు.

ఎన్నికలకుముందు, సరిహద్దులలో మన పటాలాలు పాక్ జనాన్నిపట్టి చంపినవనే అభాండాలువేశారు. అది నిజమని ప్రజలను నమ్మించేందుకు ఆ రాజ్యంలో వున్న మన హైకమిషనర్ను పిలిచి సంజాయిషీసందేశం మనకు పంపించారు, సంజాయిషీ యివ్వదగిన అంశాలేవీ లేవని, అభాండాలు వేయడం మానుకోవలసిందని జవాబు వెళ్ళింది.

కాని, రాజస్థాన్ సరిహద్దువెపున, కాశ్మీర్ వైపునా మళ్ళీ పాక్‌వారి ఎత్తుగడలు కన్పిస్తున్నవి. మన రక్షణశక్తులు అన్నిటికీ సిద్ధంగా వున్నవి.

ఈ పంక్తులు ముగిసేటప్పుడు వచ్చిన వృత్తాంతం: స్వతంత్ర తూర్పుపాకిస్థాన్ జిందాబాద్ అని భాషాని పొలికేకవేశాడు. భారతదేశంలోని బంగాళంవచ్చి ఇందులో కలిసినా స్వాగతమేనన్నాడు.

భాషాని పలుకుబడి ఎంతో దాని ప్రభావం ఎట్లా వుంటుందో ఈ పరిస్థితుల్లో చెప్పలేము.

లోకవృత్తం

(3వవపేజీకొరవ)

మికం-డిక్టేటరీ రెండూ పొసగుతవాలంటే పొసగవలెనని భావింది ప్రజాహితంకోరిన మాన్యులు అపద్ధతిని మెచ్చి దానిని ప్రవేశపెట్టినారు.

ఇందుగో డిక్టేటరీ ఎవరిమీద? ప్రజాస్వామికం ఎవరిది? ప్రజాహితాన్ని ఎదిరించేవారిమీద డిక్టేటరీ సాగుతుంది. డిక్టేటరీని సాగించేవారిలో, ప్రజాసామాన్యంలో ప్రజాస్వామికం వుంటుంది. మొదటిది కుదిరింది. రెండవది అనేక దిక్కులను తెచ్చిపెట్టింది. ఎందుకంటే ప్రజాహితాన్ని, ప్రజల స్థితిని నిర్ణయించేది కమ్యూనిస్టుపార్టీగనక ఆ పార్టీలో ప్రజాస్వామిక మంథా అవశ్యకమైనది. అది వుండివుంటే ట్రాట్‌స్కీ తరిమివేయబడడం, స్టాలిన్ విగ్రహారాధన జరిగేవి కావు. చైనాలో, హంగరీలో, పోలాండ్‌లో, తూర్పు జర్మనీలో, రుమేనియాలో, చెక్ సీమలో, యుగొస్లావియాలో అనేకరకాలైన ఆందోళనలుకమ్యూనిస్టుద్యమాన్నికల వరపెట్టే ఆందోళనలు విదోవాక రకమైనవి- వచ్చేదికావు. ఎర్రటి ప్రపంచంలో ఇంతకంటే ఎక్కువగా ఒకర్నొకరు అర్థం చేసుకునేవారు. అనేకమైన గొడవలు తప్పిపోయేవి.

ఇప్పటి బృందమనేదివచ్చి, ఒకకమ్యూనిస్టు మరొక కమ్యూనిస్టును విమర్శించినందువల్ల, దేశానికి ఉపద్రవం రాదనిరుజువైతే, కమ్యూనిజం ఎర్రటి సీమలలో ఇంకనాళ్లు కాలాలపాటు వుంటుంది. మధ్యలో కొన్ని సంస్కరణలువచ్చి, అది క్రమేపీ సంస్కారం పొందుతుంది. ఈ బృందపు నాయకులు ఇటీవల నోబెల్ ప్రయిజ్ పొందిన అలెగ్జాండర్, సుప్రసిద్ధ అణుశాస్త్రవేత్త సాఖారోవ్ ఇత్యాదులు.

పాతకాలపు కమ్యూనిజం విప్లవానికి పూర్వపుదోరణి విప్లవానంతరం వచ్చిన పరిస్థితులకు సరిపోదని గ్రహించి, దానిని సవరించుకోడానికై పిర్యాదిన ఈ నూత్న బృందాన్ని కోసిగిన్ ప్రభుత్వం, బ్రెజ్నెవ్ పార్టీ ఏ విధంగా ఆదరిస్తుందో చూడవలసియున్నది.

సోక్రటీస్ వంటివారు ఎందరు ఏ రాజ్యంలోవుంటే ఆ రాజ్యం గొప్పది. ఈ పనత నేటి బ్రిటిష్ రాజ్యానికే దక్కివున్నది. ఐతే సోక్రటీసులకు విషపుగిన్నెలే ఇస్తారో, అదరమే ఇస్తారో అయా రాజ్యాల స్వభావాన్నిబట్టి వుంటుంది.

తమ రాజ్యాలలో మార్పుకోరేవారంతా రాపిటలిస్టుల విజంట్లనే భావాన్ని మార్పుకుంటే ఎర్రటిరాజ్యాలకు ప్రగతివుంటుంది.

• • •

అది రష్యాలోపలి సంగతి. వెలుపల దానికి ఎన్నో సమస్యలున్నవి. అందులో పశ్చిమాసియా గడబిడ ఒకటి. ఇక్కడ ప్రథమంలో పిర్యాదైనవారిని వదలి, మిగిలిన వారిని బట్టుకుని యుద్ధందాకా తెచ్చారు. ఇంతలో ప్రథమ పిర్యాదులు మేల్కొని తమశక్తిని ప్రదర్శించేసరికి లోకం పాదాక్రాంతమైనది.

పాలస్తీనావారు ప్రథమ పిర్యాదులు. వారి ఆవాసాలకు అన్యాయం జరిగిందని ప్రపంచసంస్థ సైతం నేడు గుర్తించింది. ఎవరెన్ని పరిష్కారాలకువచ్చినా, పశ్చిమాసియాలో పాలస్తీనా కాందిశీకులకు న్యాయం జరగనిరోజున ఆ ప్రాంతంలో శాంతివుండదు.

• • •

పశ్చిమాసియాలో శాంతికి మునుపటికంటె ఎక్కువగా ఇజ్రాయిలీలు ప్రస్తుతం కావలయపడుతున్నారు. సైకిమాత్రం అమెరికా సాయుధబలాన్ని ఎక్కువగా అపేక్షిస్తూ, అమెరికన్ల ఆమోదాన్ని అందుకై పొందుతున్నారు. రష్యన్లు అరబ్బులకు చేసే సహాయులకు విమాత్రం ఇజ్రాయిలీలకు అమెరికన్లనిచ్చే సహాయులు తగ్గవు.

ఇక తెగించి పోరాడే శక్తులు రెండు ఈ రంగాన-ఒకటి ఇజ్రాయిలీ శూరులు, రెండు పాలస్తీనా కమాండో దళాల వీరులు.

ఇక ఎట్టయినా ఈ రంగాన త్వరలో శాంతి రాకతప్పదు. మధ్యలో ఒకసారి కొంత ఘర్షణ జరిగితే జరగవచ్చునుకాని దీని వ్యవధి అత్యల్పంగా వుంటుంది.

వ. అసియా సమస్య అంతర్జాతీయమై పోయింది. అవిధంగానే అది పరిష్కార మవుతుంది.

• • •

వీత్నాం కూడా అంతర్జాతీయమైనది. ఉత్తరాదివారు తిప్పలుపెట్టడం మానక పోతే అగ్నివర్షం కురిపిస్తాం అని అమెరికా అధ్యక్షుడు హెచ్చరిక చేసినాడు.

వీత్నాంలో వీరిజరిగేదీ ఎవరూ పట్టించుకోరు. మళ్ళీ యుద్ధచర్యలు ఆగినవని తెలిసినపుడే దాననిగూర్చి ఎవరైనా ఆలోచిస్తారు.

అమెరికన్ల హడావిడి, ఎర్రటి రాజ్యాల చీలిక, కంబోడియా అస్థిరత్వం అన్నీకలిసి వీత్నాం తాతివారిని రూపుమాపుతున్నవి.



కొలను బ్రహ్మానందరావు

జగజ్జెట్టీలు స్వదేశం చేరుకున్నారు!

అపానుభవాన్ని వి. రామేశ్వరరావు, రామన్, కెమెరామెన్ కన్నప్ప బాంగ్ కాక్‌లోనే దిక్కుతున్నారని మీకు తెలియ చేసి చాలకాలమైంది.

ఇప్పుడు ఎట్టాగైతేనేం–ముగ్గురూ స్వదేశానికి తిరిగొచ్చికూడా బాలారోజులైంది. అయితే–వారేమైనా విశేషాలు చెప్తారేమో కనుక్కుని మీకు తెలియచేద్దామనుకున్నా గాని వివరాలేమీ వారిదగ్గర్నుంచి రాలేదు. ముగ్గురూ మౌనందాల్చారు.

ఉన్నట్టుండి–ఆ ముగ్గురూ, వారితో పాటు బయలుదేరి బాంగ్‌కాక్‌నుంచి నేరుగా టోక్యోవెళ్లిన నటుడు సత్యనారాయణ, నిర్మాత బి. వి. ఎస్. రాజు కలసి తాయింట్‌గా వుడ్‌లాండ్స్ హోటల్లో యీ మధ్య పత్రికలవారికి పార్టీయిచ్చి, తాము క్షేమంగా వెళ్లివచ్చామని, కాని విదో దిన్న అవాంతరంవచ్చి బాంగ్‌కాక్‌లో నలభైరోజులుండిపోవలసి వచ్చిందని, ఈ సమయం కూడా తమకు బాంగ్‌కాక్‌ను గురించి తెలుసుకునే అవకాశం కలిగించిందని అన్నారు. అంతకన్నా విశేషాలేమీలేవు.

మొత్తానికి వీంజరిగితేనేం–అందరూ మళ్లీ మనమధ్యకు వచ్చారు. అనందిద్దాం.

గోల్డెన్ పిక్చర్స్ ప్రారంభోత్సవం

ఈనెల 12 వేదీ విక్రమ్ స్టుడియోలో గోల్డెన్ పిక్చర్స్‌వారి తొలిసాంఘిక చిత్రానికి ప్రారంభోత్సవం జరిగింది. ఈ వేడుక శ్యామలీకి కొత్తగా కాలుమోపిన పోతిన రాములు, పెగడపూడి వెంకటస్వామి కౌరి, గార్లపాటి కృష్ణమూర్తి యీ చిత్రానికి నిర్మాతలు. కొండిశెట్టి రామారావు నిర్మాణ భారాన్ని మోస్తున్నారు. పైగా ఇందులో ఒక ప్రముఖ పాత్రనుకూడా ధరిస్తున్నారు.

శనివారం ఉదయం శాస్త్రోక్తంగా పూజలిరిపి ముహూర్తం షాట్ ప్రారంభమైంది. కెమెరాముందు హరనాథ్ నిలబడ్డాడు. ప్రముఖ నిర్మాత డూండీ కెమెరా స్విచ్ అన్‌చేయగా, 'అదజన్మ' నిర్మాత బి. వి. ఎస్. రాజు క్లాప్‌కొట్టారు. దర్శకుడు వి.ఎస్. నారాయణ స్టార్ట్ అన్నారు.

ఈ షెడ్యూలులో హరనాథ్, నూతన నటుడు రామారావు, రాజశ్రీ, గీతాంజలి పాల్గొన్నారు. గుమ్మడి, రాజబాబు, రాజనాల, అల్లురామలింగయ్య, నాగయ్య, జమున, సూర్యకాంతం, సంధ్యారాణి ముదలైనవారుకూడా నటిస్తున్న ఈ చిత్రానికి సి. కనకాంబరరాజు కథ, మాటలు సమకూర్చారు.

ప్రారంభోత్సవానికి దాశరథి, సంధ్యారాణి, వి. ఎస్. రంగా, పాత్రికేయులు తదితరులెంతోమంది వచ్చారు. అందరికీ కూల్‌డ్రింకులిచ్చి అనలే చలేస్తుంటే - యింకా చల్లబర్చారు.

అందరికీ మొనగాడు

'మొనగాళ్లు' కోవకు చెందిన చిత్రమే అయినా యీచిత్రకథ విభిన్నమైనది, కొత్త పద్ధతుల్లో చిత్రీకరించబడింది యీ 'అందరికీ మొనగాడు' చిత్రం. దీని నిర్మాత

—కొరవ 10 వ పేజీలో

మరో ఉపాఖ్యానం

శ్రీకృష్ణ విజయంలో డూప్లికేట్ శ్రీకృష్ణుడు!

అనగాఅనగా ఒకరాజు. అతనిపేరు పౌండ్రక వాసుదేవుడు. ఆచారవ్యవహారాలన్నిటిలోనూ శ్రీకృష్ణుని అనుకరిస్తూ వుంటాడు. ఆ అనుకరణ అరని వగతోనే గాని, అభిమానంతోకాదు. శ్రీకృష్ణునకు పోటీగా కృత్రిమ శంఖచక్రములు ధరించి తానే సిసమైన వాసుదేవుడ నంటాడు. అనడంతో సరిపెట్టుకోలేదు. ప్రజలందరూ, తన్ను అవతార దేవునిగా అంగీకరించి, ఆరాధించాలని శాసనం చేశాడు. అంతే గాదు, పొరపాటునగూడా ఎవ్వరూ శ్రీకృష్ణుని వాసుదేవుడని వ్యవహరించరాదని కట్టడివిధించి ఎదురుతిరిగినవారి నందరిని గుదిబండలువేసి యమబాధలు పెడ్తూ వుంటాడు. ఇదీ వనికథ.

అది పౌండ్రకుని దర్బారు. సింహాసన వేదిక బ్రహ్మోత్సవంనాటి గరుగుడివలె, చిత్రవిచిత్రంగావుంది. పౌండ్రకుడు దేవతా మూర్తివలె అలంకరించుకుని కొలువుదీరి వున్నాడు. వాని కిరువైపులా భక్తరాజులు, భక్తపౌరులు అంజలిబద్ధులయి బారులుతీర్చి నిల్చొనివున్నారు. శ్రీమత్ పౌండ్రక వాసుదేవ చరణం. చరణం. సర్వజనాలికి శరణం... శరణం అని స్తోత్రంచేస్తూ అర్చకామాత్యుడు పాదపూజ జరిపి తీర్థం సభికులకు పంచిపెట్టాడు. అంతా చేసి మింగినట్లు సేవించారు తీర్థాన్ని. అందరికీ అర్చావతారాలు అనుగ్రహించమని పౌండ్రకుడు అర్చకామాత్యుని ఆదేశించాడు. భజ, భజ, అంటూ అర్చకామాత్యుడు విగ్రహాల తట్ట చేతికితీసుకున్నాడు. ఇంతలో సైన్యాధిపతి ఒక బడుగుబాపని భార్యాబిడ్డలతో సహా బంధించి సభకు తీసుకవచ్చాడు. భో...భో...భగవాన్! ఇంటికి తీసుకెళ్లి యిచ్చిన తమ అర్చావతారాలను విసిరి పీఠంలో గొట్టారు పీర్లు, అని విన్నవించాడు. ధిక్...ధిక్ సకుటుంబకానన ధిక్కారమా? ప్రభంజనా! ఈ పొగరుబోతుల నక్కడి



కౌముదివారి శ్రీకృష్ణ విజయంలో ఎన్. టి. ఆర్, దేవిక.

కక్కడే కాళ్లుచేతులుగట్టి కారాగారమున పడవేయక మహా సమక్షమునకు కొనివచ్చి తివా?

క్షమించండిభగవాన్! కారాగారాలన్ని కాలుమోపడానికి వీలులేకుండా నిండి వున్నాయి అభక్తులతో.

అయిన...తక్షణం ధన ధాన్య వస్తు వాహన సమేతంగా వారి యావదాస్తిని స్వాధీనము చేసుకొనుము.

వారికున్న ఆస్తల్లా ఆస్తికే భగవాన్. చూడండి వాళ్ళు, వాళ్ళ అవతారాలు... ఎలావున్నాలో!

పౌండ్రకుడు ఎముకలగూళ్ళను ఎగాదిగా జూచాడు. ఎవడీ దరిద్రనారాయణుడు అన్నాడు?

వీడే భగవాన్ కుచేలుడు.

అ! కుచేలుడా! అలుబిడ్డలు ఆకలితో

—కొరవ 10 వ పేజీలో

మెటాసిడ్ కాంబి

రెండు కీటకనాశన మందుల ఫలితాన్ని యిస్తుంది.



సారాన్ని పీల్చే పురుగులు ఎక్కువ అవుతాయనే భయం లేకుండా
మెటాసిడ్ కాంబి ద్రవమును
చల్లండి. మిరప, వత్తి, వరి, ఇతర పంటలను కాపాడుతుంది.



సీరులేని చోట్ల
మెటాసిడ్ కాంబి
పొడి వాడిన ఫలితాన్ని ఇస్తుంది.

మంచి ఫలితాలకు మెటాసిడ్ కాంబి ద్రవము లేక పొడి మందుల ప్రతి ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని బాగా చదివి అక్షరాలా అనుసరించండి.

మెటాసిడ్ కాంబి నమ్మకమైన ఫలితాలను యిస్తుంది.

నాణ్యమైన బేయర్ క్రిమి సంహారక మందులు

BAYER — నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

4/622 (700)

ప్రశ్నోత్తరావళి

కె. విష్ణుప్రసాద్ గూడూరు

ప్ర: ఎస్వీఆర్ – దేవిక నటించే 'రాజకోట రహస్యం' చిత్రం ఏమైంది?

జ: షూటింగ్ జరుగుతోంది.

బి. గోపాల్ వెంకటగిరి

ప్ర: ఎస్వీఆర్ రా రా జు చిత్రం ఎప్పుడు తీస్తారు? అందులో కృష్ణపాత్ర ఎవరు వేస్తారు?

జ: ఇంతవరకూ ఆ విషయమే మళ్ళీ ఆలోచించలేదు. కృష్ణుడు వేషం హరనాథ్ వేయొచ్చు.

శ్యాంప్రసాద్ లింగసముద్రం

ప్ర: పెయ్యిరూపాయలు పాదువుకిస్తే రామారావుతో కల్సి ఫోటో తీసిస్తారట. దాని వల్ల ప్రభుత్వానికిగాని, అటు పాదువు చేసినవానికిగాని ఏమిలాభం?

జ: ఫోటో తీయించుకోవాలనే గ్లామర్ వున్నవారికే అది వర్తిస్తుంది.

ఒ. వెంచయ్య నెల్లూరు

ప్ర: రామారావుగారు ఇకమీదట ప్రజాసేవ చేస్తారని ఒక పత్రికలో చదివాను. ఆయన చేయబోయే ప్రజాసేవవిమిటో తెలియజేస్తారా?

జ: ఇప్పుడు చేయటంశేషని ఆయన అనుకుంటున్నారా? బహుశా ఆయన ఉపన్యాసంలోని అభాగాన్ని సరిగా రిపోర్టు చేయలేదేమో ఆ పత్రిక అని నా అభిప్రాయం. ఎందుకంటే రామారావు యింతకుముందు చేస్తున్నదికూడా ప్రజాసేవేనని అనేకసార్లు అన్నారు. అయితే యింతకన్నా ప్రజలకు యింకా సన్నిహితంగా వెళ్ళాలని అనుకుంటున్నారేమో!

బి. రాజేశ్వరి నెన్నూరుపాడు

ప్ర: 'దసరాబుల్లోడు' విడుదల ఎప్పుడు? అందులో హీరో ఎవరు?

ప్రశ్నోత్తరాలు

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలె

కొలను బ్రహ్మానందరావు,
7–నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాసు–17.

జ: నాగేశ్వరరావు హీరో. సంక్రాంతికి విడుదల.

సిహెచ్. శేషయ్య-సి. కొండూరు

ప్ర: విజయలలిత, విజయనిర్మల అక్కా-చెల్లెళ్ళా?

జ: 'విజయ' అనే పేరునుబట్టి అలా అనుకుంటున్నారా? అ 'విజయ'తో నే తమకు విజయం వచ్చిందని వారి ఉద్దేశ్యం. అంతేగాని నిజంగా అక్కచెల్లెళ్ళుకాదు.

సుబ్బారావు గుంపర్లపాడు

ప్ర: మీరు నాగేశ్వరరావు చిత్రాలు ఎక్కువగా చూస్తారని విన్నాను. నిజమా?

జ: ఆసలు తెలుగు సినిమాలే 'విడి'గా చూడవలసి చూస్తున్నాను!

బి. వెంకటేశ్వర్లు గుంపర్లపాడు

ప్ర: ఈ సంవత్సరం ఎన్. టి. ఆర్. పిక్చర్స్ ఫెయిల్ అగుటకు కారకులు నిర్మాతలా, నటీనటులా?

జ: నిర్మాత డబ్బురావాలనే చిత్రాన్ని తీస్తాడు. కాని కథను ఎన్నుకోటంలో దర్శకుడు, నటీనటుల నిర్ణయంలో లోపం చేసేసరికి చిత్రం ఫెయిలవుతుంటుంది. అయితే దర్శకుడు, నటీనటులు ఈవిషయాన్ని అంగీకరించరు. చిత్రం ఫెయిల్‌కాగానే నిర్మాతను దుమ్మెత్తిపోస్తారు.

అమీర్‌జాన్ గుంపర్లపాడు

ప్ర: కృష్ణ, విజయనిర్మల విడిపోయినారని విన్నాను. నిజమా?

జ: శుద్ధ అబద్ధం.

ఎన్. సీతారామయ్య శానంపూడి

ప్ర: నిర్మల ఆర్ట్ పిక్చర్స్‌వారి 'మల్లెమనసులు' ఎన్నిరీళ్లు పూర్తిఅయ్యాయి?

—కొరవ 10 వ పేజీలో

పిల్లవాడు కనుపించుటలేదు

14 వం. వయసు, దామనదాయు, పేరు కొత్తపల్లి రామయ్య, 3 వ పారం చదువుచున్నాడు, మహమ్మదాపురం హాస్టలులో వుంటూవుండి నవంబరు 30 తేదినుండి కనుపించుటలేదు. పిల్లవాడు వెళ్లిపోవుటకు చెప్పదగిన కారణా లేమి లేవు. ఎవరికైన అచూకీతెలిస్తే దయచేసి క్రింది అడ్రసుకు తెలుపండి, బహుమతి యిస్తాము.

కొత్తపల్లి పెంచలయ్య

వల్లకొండ, టిపినాపి పోస్టు.
వయా కలువాయి, నెల్లూరుజిల్లా.

నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్ కోర్టు ఐ. పి. 8/70

వంటేరు వేణుగోపాలయ్య, ముత్తుకూరు—నెల్లూరా కాలాకా. —రెస్పాండెంటు.

పై నెంబరు దెబారు కాలాకు ముత్తుకూరు గ్రామములోని గుడ్డలకొట్లో వున్న గుడ్డలను తే 28-12-70 దిన ఈ ఆపీసులో పగలు 12 గంటలు మొదలుకొని బహిరంగముగా వేలం వేయబడును. పాటదారులు పాటమొత్తమును వెంటనేచెల్లించి వస్తువులను తీసుకొని పోవలయును.

—సి. సత్యనారాయణమూర్తి,
అఫిషియల్ రిసీవరు.

కావలి డిll ముll కోర్టులో

S C. No. 300 of 70

దిన్ని పోలయ్య —వాది.
పాక్కిని సోమయ్య —ప్రతివాది.

ప్రతివాదికి దావానోటీసుః— యీ నెంబరున వాది ప్రోనోటు బాకీ సి మీద దావాచేసినందుకు సీకు దావా నోటీసుకు గాను తే 21-12-70 దిని వాయిదా వేసినాడు ఆరోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై పీకుగల అక్షేపణలు తెలువు కొనేది. లేనియెడల యీ విషయం సి ఏకోక్షమున తీర్మానించెదరు.

—రబ్బ్యు. రామయ్య, వాదిఅడ్వకేటు.

బాపట్ల సబ్‌కోర్టులో

O. S 37/69.

అగామహమ్మదుభాను రిప్రజెంటెడ్ బై ది జనరల్ పవర్ అఫ్ అట్టర్నీ వీజంటు అబ్దుల్ హమీదుభాను —వాది.
దండె గాయత్రి వగయిరా—ప్రతివాదులు.

వాదితరపు దాఖలుచేసిన పెద్యూలుః- గుంటూరు డి. బాపట్ల నయి డి. బాపట్ల లోని ప్రతివాదులతాలూకు ఆస్తలయి వేలం కావలసిన స్థిరాస్తి వివరముః

బాపట్ల మునిసిపాల్టి పాతవార్డు 16, కొత్తవార్డు నెం. 20, పాత అసెస్మెంటు నెం. 5461, కొత్తఅసెస్మెంటు నెం. 3820. రు. 97-00 లు పన్ను గల డోరు నెం. 8-5-22 రు గల మేడ స్థలము నకు హద్దులు: [తూ] యడమా వెంకటేశ్వర్లు గ. 4 లు వెడల్పుగల గల్లిహద్దు, అ. 41 లు [ద] యడమా వెంకటేశ్వర్లు అ. 150, అం. 6 లు [ప] డిటో వారిస్థలం అ. 7, అం. 6 లు తిరిగి దక్షిణం డిటో వారిస్థలం అ. 35, అం. 9 లు తిరిగి పడమర ప్రతివాదులు న్ను, యడమా వెంకటేశ్వర్లు అమ్మయ్య వగైరాలు నడిచే 11 అడుగుల వెడల్పుగల గల్లి అ. 43 లు [ఉ] దండె కొండయ్య యిల్లు స్థలం హద్దు అ. 86 లు ఈ హద్దులలోని రెండు అంతస్తులుగల 12½ మేడయున్న, యీ మేడకు సంబంధించిన తలువులు ద్వారబంధములుసహా మువారు కిమ్మతు రూ. 5000 లు, సర్కారు పాపు రూ. 20000 లు.

వేలం వాయిదా 21-12-70.

—యం. ఎస్. కోటేశ్వరరావు,
వాది అడ్వకేటు.

నూర్లేళ్ల నాటి నెల్లూరు సంగతులు

(4 వ పేజీతరవ)

పాత్ర వగైరాలు వల్లకీ బయటు తగిలించుకుని పెట్టుకొవాలి. గంటకు నాలుగుమైళ్ళ వేగం. సాయంత్రం పొద్దుపోయిన తర్వాత బయలుదేరితే మరునాటి వుదయం 8-9 గంటలదాకా వుంటుంది ప్రయాణం- మోసే వాళ్ళ బత్తా వొక్కటే అయితే 30 మైళ్ళు: వంతులు మార్చుకునేవైతే 60-70 మైళ్లు పోవచ్చు. బగటిపూట గవర్నమెంటు బ్యావెలర్స్ బంగళాల్లో తిండితిప్పలు- వల్లకీల్లో అట్టనే కూలబడి మైళ్ళ పర్యంతం వ్యయాణం చేయాలంటే- దినుసు, కాళ్ళు పట్టుకపోతాయి. ఇక ఖర్చు అందామా- మైలుకు వల్లకీ మోసినందుకు 25 సెంట్లు- ఇది వ్యయాణికుడికి పెద్దమొత్తమే అయినా; మోసేవారు 10-14 మంది తలా కొంచెం పంచుకొనేందుకు స్వల్ప మే అవుతుంది- మళ్ళీ వాళ్లు ఆ దూరమంతా వెనక్కుతిరిగి పోవల్సివుంటుంది. -ఇదీ అప్పటి ప్రయాణపుతీరు.

మన 'డే'గారుకూడా ఇట్టా తంటాలు పడి నెల్లూరుకు చేరుకున్నారు. నెల్లూరుకు ముందు గూడూరులో ప్రభుత్వ 'రెస్ట్ హవుస్'లో డేగారు దిగివుండగా-అక్కడ నెల్లూరునుండి మద్రాసుకు వెళ్తుండిన కాన్సు మేజర్ అనే అయనను (అప్పుడు మద్రాసు సివిల్ సర్వీసులో పనిచేస్తుండినాయన- బహుశా నెల్లూరుకు- కలెక్టరు స్టోన్‌హవుస్, ఉదయగిరి బాగీర్దారుకు వీర్పడిన వివాదం గూర్చి కమిషనరుగా విచారణజరిపి పూర్తిచేసుకుని తిరిగి వెళ్తున్నాడేమో) కల్సుకోవడం తటస్థించింది. డేగారు మిషనరీ పనులమీద నెల్లూరుకు వెళ్తుండడం విని- తమ మిషన్ స్టేషన్‌కు అనువైన ఎనిమిదెకరాలస్థలం వొకటి నెల్లూర్లో వుందనీ, దానికోసం కలెక్టరుకు అర్జీ పెట్టుకుంటే తప్పక వస్తుందనీ అర్జీపెట్టుకోవల్సిన విధానంగూర్చీ చెప్పివంపాడు- బహుశా కలెక్టరుకు అయన వొకబాటుకూడా వ్రాసిచ్చినట్టే వున్నాడు. ఈ స్థలాన్ని పిరికిప్పించడంలో అప్పటి నెల్లూరు బడ్డిగా వుండిన ఆర్. గ్రాంట్ అనే అయనకూడా సాయంచేసినట్లున్నాడు. ఆస్థలమే- ఇప్పటి ఎ. వి. ఎం. గర్ల్స్‌స్కూలు- లోనస్టార్ చర్చివున్న 8 ఎకరాల కాంపౌండు.

ఇదీ నెల్లూర్లో అమెరికన్ బాప్టిస్టు మిషనరీ సంస్థల ఆవిర్భావానికి వునాది. 'డే' గారి తర్వాత నెల్లూరుకువచ్చిన ఇతర మిషనరీల్లో మరికొందరు- రెవరండ్ స్టీఫెన్ వాన్ హాసిన్ దంపతులు;రెవరెండ్ లిమిన్ జూలిట్ దంపతులు; డేవిడ్ డౌని వగైరాలెంతమందో వున్నారు. ఆ విషయాలన్నీ క్రమంగా తెల్సుకుందాం.

(సశేషం)

శ్రీకృష్ణవిజయం

(9 వ పేజీతరవ)

అలమటించి చస్తున్నా అహోరాత్రాలు, ఆ యదుకృష్ణుని భజనలో ఒళ్లు మరచి కూచునే వెర్రిబాగుల కుచేలుడా?

ప్రభంజనా! అవశ్య మిట్టి మూఢభక్తులు మన పక్షమున వుండుట మంచిది.

మంచిదనే చెవినిల్లు గట్టుకొని ఎంతగానో బోధించాము అణుమాత్రం మారలేదు.

అఁ! మూఢభక్తులు అంత సులభంగా మారరు. మారారో.... ఇక హరిదమంటూ వుండదు. వీమంటావ్ అర్జకామాత్యా?

భజ...భజ... అంటూ వంత పాడాడు అర్జకామాత్యుడు. పౌండ్రకుడు క్షణకాలం విదో ఆలోచించాడు. సింహాసనం నుండి పైకిలేచాడు. అచ్చటి నైవేద్య పళ్ళెరంలోని లడ్డు కొన్ని తీసుకున్నాడు. కుచేలుని పిల్లల్ని సమీపించాడు. బాలలారా! ఇవన్నీ మీకే! తీసుకొండి అంటూ తలా ఒకటి యిచ్చాడు. అరటితో నకనకలాడుతున్నా, అభిమానధనులైన ఆ పిల్లలు మాకు లడ్డూ వద్దు, ప్రసాదం వద్దు, మేం మమ్ము పూజించం, పూజింపమంటే పూజించం, అని విసిరికొట్టారు. పాండ్రకుడు చకితుడయ్యాడు.

ధిక్...ధిక్...కుచేలా! నిదాందనంతో పిల్లల్నిసాడా పాడుచేశావే! భక్తి భావం ఇప్పుడబ్బకపోతే ఇంకెప్పుడబ్బుతుంది. ఎంతసేపూ నిమూర్తత్వం నిదేగాని, ఒక్కనాడైనా వారి భవిష్యత్తు ఆలోచించావా?

అయ్యా! ఎవరి భవిష్యత్తుకు ఎవరు కర్తలు? అన్నిటికీ ఆ జగద్రక్షకుడు శ్రీకృష్ణపరమాత్మే వున్నాడు- అన్నాడు కుచేలుడు.

అఁ...వున్నాడు...వున్నాడు...మూఢభక్తి పెత్రార్థితంగా తన్నేనమ్మి సేవిస్తున్న నిన్నూ, నీ కుటుంబాన్ని నిత్య దరిద్రానికి ఆహుతిచేసి నిరంతరం గోవ ధామిని కేళీకలావ విలాసాల్లో మునిగితేలుతున్నాడు ద్వారకలో.

అపదారం... అపదారం... లీలా మానుష వేషధారియగు వాసుదేవుని మానవమాత్రునిగా గణించి తూలనాడడం మహాపదారం.

ధిక్... ధిక్... నీ అవిమార్శంతో మా సహనాన్ని పరిక్షించకు. ఆ మహాసాధ్విముఖంచాచి వూరకున్నాను అంటూ పౌండ్రకుడు కుచేలుని భార్య వైపు తిరిగాడు. వీమమ్మా! భర్త తప్పుదారినపడితే తిప్పుకోవలసిన బాధ్యత భార్యదికదూ! ఆ యాదవుని నమ్ముకొని బావుకునే దేముంది? మీకు అష్టైశ్వర్యాలు అనుగ్రహిస్తాను. మా దైవత్వాన్ని అంగీకరించమని చెప్పు అని ఆశ్చెబ్బాడు. పతివ్రతాతిలకమైన వామాక్షి ప్రలోభానికి పాల్పడి పతిమార్గానికి అడ్డుపడుతుందా?

పౌండ్రకా ఎంత కటిక దరిద్రంతో బాధపడుతున్నా ఐశ్వర్యంకోసం ఆత్మ నమ్ముకోవడం నేను కాదుగదా కసిగందు లైన నా బిడ్డలుగూడా సహించరు- అని జవాబిచ్చింది.

సహించరా! అయిన మేమునూ సహించము. కుచేలా! అఖరుసారిగా అడుగుతున్నాను. మా దైవత్వం అంగీకరిస్తావా? లేదా?

కుచేలుడు పౌండ్రకుని మూర్ఖత్వానికి లోలోన నవ్వుకున్నాడు. కంఠంలో ప్రాణముండగా నీవంటి కల్లదేవుల గొల్పుట కల్ల...కల్ల...కల్ల... అన్నాడు. పౌండ్రకుడు అగ్రహోదేశుడైనాడు. ప్రభంజనా! ఇక వుపేక్షించరాదు. ఈ శనిగ్రహాన్ని సకుటుంబముగా తొడ్కుకెళ్ళి అశ్వశాలలో బంధించు అని ఆదేశించాడు. ఆ తర్వాత వీమైంది?... అనే విషయాలు... కౌముదీ వారి పౌరాణికచిత్ర ప్రబంధము శ్రీకృష్ణ విజయములో తెల్సుకోవల్సిందే.

——

చిత్రజగత్

(9 వ పేజీతరవ)

దర్శకుడు తొలి గూఢచారి చిత్రానికి దర్శకత్వం వహించిన ఎం. మల్లికార్జునరావు. కృష్ణ, గుమ్మడి, రాజబాబు, ప్రభాకర రెడ్డి, ముక్కామల, భారతి, విజయలలిత, గీతాంజలి, జ్యోతిలక్ష్మి తదితరులు నటిస్తున్నారు.

దొంగవదిల్తే దొరకడు

త్యాగుదొలైన తండ్రి జైలులో వున్నాడు. రోగపీడితురాలైన తల్లి ఎదిగీ ఎదగని పసిగందుల్ని అనాథల్నిచేసి కన్ను మూసింది. ఇద్దరు కొడుకులచేరికి అఖరి బిడ్డను అప్పచెప్తూ 'బాబూ! దెబ్బలు భవిష్యత్తు మీ చేతుల్లో వెడుతున్నా' నంటూ మరణించింది. లోకమంటే తెలియని యీ పిల్లలు న్యాయంగా కష్టించి సంపాదించుకోవాలని కార్మికుడినా, బూటుపాలిష్ చేసినా కాసులివల్సని యీ సంఘంలో అన్యాయానికేపట్టమని గుర్తించారు. దొంగతనాలుచేసి దొరల్లా బ్రతికారు. అస్తిపాస్తులార్జించారు. వెళ్లెలు ప్రేమించిన సబ్‌ఇన్‌స్పెక్టర్‌తోనే వివాహం జరిపించారు. కాని తమ దొంగబ్రతుకు బయటపడితే?– సరిగ్గా అదే జరిగింది. జైల్లోపడ్డారు. అక్కడ్నుంచి తప్పించుకుని బ్యాంకు దోపిడీలు చేశారు. ఇలా కథ జరుగుతుంటుంది. ఆరతి, అదోని లక్ష్మి, ఉదయకుమార్, శ్రీనాథ్, మాస్టర్ రాజ్‌కుమార్, మాస్టర్ ప్రభాకర్ నటించిన యీ చిత్రానికి అనిసెట్టి మాటలు పాటలు సమకూర్చారు.

రౌడీరంగడు

'రౌడీరాణి' మాది యీ పేరు పెట్టారనుకుంటారేమో! పాపం! కనకమేడల అంతకుముందే తన చిత్రానికి 'రౌడీరంగడు' అని పేరుపెట్టుకున్నారు.

'రౌడీ' అన్నారు కాబట్టి ఆ రంగణ్ణి చూస్తేనే నగరమంతా గజగజ వణికిపోతుంది. పోలీసులకు సింహస్వప్నం. గజదొంగలకు పక్కలో బల్లెం.మేధావి అనిపించుకున్న పోలీసుకమిషనర్ రంగారావునే నిలువునా కూల్చివేసిన అసాధ్యుడు రౌడీరంగడు. అంతటి రంగణ్ణి తన ముద్దుమాటలతో కవ్వింపులతో ఆకర్షించింది ఆకట్టుకుంది పోలీసుకమిషనర్ బిడ్డ జేవీ. అబిడ్డకోసం అభేద్యమైన దొంగల స్థావరంలోకి దొరబడ్డాడు రంగడు.

రౌడీరంగడు, పోలీస్ కమిషనర్– రెండుపాత్రలను – ఎస్. వి. రంగారావు ధరిస్తున్నారు. దర్శకుడు నందనరావు, నిర్మాత కనకమేడల. హరనాథ్, విజయనిర్మల, త్యాగరాజు, బాలయ్య, అల్లు రామలింగయ్య, జేవీ శ్రీదేవి నటిస్తున్న ఈ చిత్రం జనవరిలో విడుదలవుతుంది.

ఊర్వశి ప్రారంభం

పూర్ణాపిక్చర్స్ అధినేత విజయవాడలో ఊర్వశి, మేనక అనే రెండు థియేటర్లను నిర్మించారు. ఈనెల 10 తేదీ సాయంకాలం ఆరుంబావుకు 'ఊర్వశి' థియేటర్ను హోం మంత్రి వెంగళరావుగారు ప్రారంభించారు. ఎన్. టి. ఆర్. ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ చేశారు. సమాచారశాఖమంత్రి వాసుదేవరావు అధ్యక్షత వహించారు. కోస్తా ఆంధ్రలో తొలి 70 ఎం. ఎం. థియేటర్ యిది. 'మెకాన్నాస్ గోల్డు' చిత్రం ప్రదర్శించబడుతోంది.

కామరాజు తెలివిగలవాడు కాబట్టి థియేటర్లపైన, హోటల్లపైన సొమ్మును వెచ్చిస్తూ, డిస్ట్రిబ్యూషన్‌శాఖలోనే స్థిరంగా ఉండిపోయారు.

——

ప్రశ్నోత్తరావళి

(9వ పేజీ కొరవ)

మీరన్నట్లు ఈ సారి అయినా ఒంగోలు జాతకం బాగుందా?

బ: సగంకూడా కాలేదని విన్నాను డిస్ట్రిబ్యూషన్ కాగానే పూర్తి అవుతుందని తెలిసింది. ఒంగోలు జాతకం బాగుండాలనే ఆశిద్దాం.

అందె వెంకటేశ్వర్లు నెల్లూరు

ప్ర: నాగేశ్వరరావు చిత్రాలు ఎన్ని విజయవంత మవుతున్నాయో, రామారావువి అన్నిచిత్రాలు విఫల మవుతుండుటకు కారణం?

బ: ఇదొక సిద్ధాంతమా? కాదనుకుంటాను. కాని చిత్రాలు వెబ్బతినేందుకు ముఖ్య కారణం—విడిపడితే దాన్నల్లా ఒప్పుకోవటమే.

సి.వి.భాస్కరవర్మ అలేటిపాడు

ప్ర: 'దిరాగకమా రోషనికమా' అధారంగా తీసిన తెలుగుచిత్రం ఏది? అందులో కథానాయిక ఎవరు?

బ: 'మాబాబు'. సావిత్రి నాయిక.

వి. వి. సుబ్బయ్య నెల్లూరు

ప్ర: 'శ్రీకృష్ణ విజయం' లో హేమమాలిని ఏ పాత్ర వహిస్తున్నది?

బ: ఇంద్రసభలో నాట్యకత్తె.

కె. వి. జి. రావునాయుడు కోట

ప్ర: 'జగత్ కిలాడీలు'లో విలక్షణంగా నటించిన రావు గోపాలరావు 'మూగప్రేమ' అసోసియేట్ డైరెక్టరు రావు గోపాలరావు ఒకరేనా?

బ: ఒకరే.

ఎం. అయ్యరాం మద్రాసు-4

ప్ర: నేను ఏ. ఎవ్. ఆర్. అభిమానిని. కాని శివాజి గణేశన్ వంటి నటుడు మన దేశంలో మరొకరు లేడంటాను.

బ: శివాజీకూడా ఒకనటుడన్నంతవరకే నేను ఒప్పుకుంటాను.

వేమిరెడ్డి మల్లేశ్వరి మినగల్లు

ప్ర: పద్మనాభంవున్న ప్రతిచిత్రంలో గీతాంజలి వుంటుంది. వీమిరహస్యం!

బ: ఆ యిద్దరిదీ ఒకజంట.

పి. రమణయ్య వాకాడు

ప్ర: మిమ్మల్ని ఒక్క సినిమా విషయాలలోనే ప్రశ్నించాలా లేక విద్యావిషయాలు కూడా అడగవచ్చా?

బ: ఇది సినిమా పేపరుకదా!

డి. శ్రీనివాసులు విద్యానగర్

ప్ర: నాగేశ్వరరావు పాతికేళ్ళలో సాధించిన దేమిటి?

బ: అయన్నుగురించి మీరు ఈప్రశ్నవేసే స్థితిని కల్పించటమే!

రజని, రాజేశ్వరి కందుకూరు

ప్ర: శోభన్‌బాబుచెల్లెలు చనిపోయినదటనే, నిజమా?

బ: నిజమే. గుడివాడలో ననుకుంటా.

డి. కోదండరాం నెల్లూరు

ప్ర: 'ధర్మదాత' లో తండ్రిగా నాగేశ్వరరావు నటన చూచినతర్వాత అతడు ప్రపంచ నటుడనే నమ్మకం కల్గింది. మీ అభిప్రాయం?

బ: దేవదాసు, బాటసారి తర్వాత మళ్ళీ అతని నటనను ప్రదర్శించింది 'ధర్మదాత'లోనే! అంతవరకుఅంగీకరిస్తాను.

జి. వెంకటేశ్వర్లు నెల్లూరు

ప్ర: 'పాండురంగ మహాత్మ్యం' లో కృష్ణపాత్రధారి విజయనిర్మల అనుకుంటాను కాదా?

బ: నిజమే

ఎ. వీరారెడ్డి విద్యానగర్

ప్ర: 'మనసు మాంగల్యం' ఎప్పుడు విడుదలవుతుంది?

బ: ఈ నెలాఖరుకు అవుతుంది. రిలీజు ప్రింట్లకు పిలిందొరక్క ఈనెల చాలా చిత్రాలు ఆగిపోయాయి.

——

పంచాంగం

ధరలు

డిశంబరు 13 తేది మొదలు 28 తేది వరకు మార్గశిర అసితపక్షం, యీ పక్షమందు ధాన్యములకు ధర లధికసూచన.

కాలమానం

1971 మార్చి 26 తేదీనరకు సాధారణ సంవత్సరం కాలమానం సర్వవిధాల సరసమగాయుండదము.

డిశంబరుతిథులు

19	శని	షష్ఠి ఉ. 8-36	గం. వ
20	ఆది	సప్తమి ఉ. 10-33	,,
21	సోమ	అష్టమి మ. 12-29	,,
22	మంగళ	నవమి మ. 2-15	,,
23	బుధ	దశమి మ. 3-46	,,
24	గురు	ఏకాదశి సా. 4-55	,,
25	శుక్ర	ద్వాదశి సా. 5-40	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

క్షామం

(5 వ పేజీకొరవ)

వ్యవసాయఖర్చులు పెట్టి, పైరు ఎండిపోయి రైతులు నిరాశ నిస్పృహల్లో వున్నారు. వెయ్యి ఎకరాలలో వర్జీనియాపొగాకు, 200 ఎకరాలలో జొన్న, 100 ఎకరాలలో మిర్చి వేసివున్నారు. అవి ఎండిపోయే స్థితిలో వున్నాయి. అన్ని పైరు పోవడం రైతులకు కోలుకోలేని నష్టం.

తాలూకాలో వీ నాలుగైదు చెరువులలో తప్ప, తక్కిన చెరువుల్లో నీళ్లు లేవు. తాలూకాలో కాటకం తప్పదు. శాశ్వత నీటిపారుదల పథకమైన కావలికాల్వ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి.

వరదారెడ్డిగారు ఈ సంవత్సరం శిస్తు రెమిషన్లు వగైరా సహాయ కార్యక్రమాలను కూడా సూచించారు.

కె. సి. కెనాల్ నీళ్లు కావాలి!

కొరుటూరు (నెల్లూరు తాలూకా) నుండి ఎ. శ్రీరాములు గోడు:

పరిస్థితి చాల ఘోరంగావుంది. నోటి కాడికొచ్చిన మొలగొలుకు పైరు సగం తెగుళ్లతో పోయింది; కొరవ సగం నీళ్ళులేక పోయేట్లుంది. పాయింట్లు లేనివాళ్ళగతి దుర్గతిగావుంది. కాల్వలలోవచ్చే వీటి కొనలకు అందేట్లులేదు. జనవరి ఆఖరు వరకు నీళ్ళు కావాలి. పూటలు వేసుకుని అందరూ నీళ్ళకు బాధపడుతున్నారు. ఇక వారం రోజులకుకూడా నీళ్ళు వుండేట్లులేదు. కె.సి. కెనాల్ నీళ్ళు దింపకుండా పండవు. కలెక్టరుగారు ప్రభుత్వానికి పరిస్థితిని తెలిపి, అనీళ్లు వచ్చేట్లుచూడాలి.

రాపూరు సమితి

రాపూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి ఇలా వ్రాస్తున్నారు—

ఈ సమితిలో 13 పి. డబ్ల్యు. డి. చెరువులు, 84 మైనర్ ఇరిగేషన్ చెరువులు వున్నాయి. ఇవన్నీ వర్షాధారపు చెరువులు. సెప్టంబరు, అక్టోబరు, నవంబరు వర్షాలకు ఇవి నిండుతుంటాయి. మామూలుగా ఈ మూడుమాసాల్లో 605 మి. మీ. వర్షం కురిసేది. ఈ సంవత్సరం 385 మి. మీ. మాత్రమే కురిసింది. అదీ రాపూరు పరిసరాల్లోనే కురిసింది. అందువల్ల చెరువుల్లో వారంరోజులకు సరిపడే నీరు మాత్రమేవుంది.

ప్రతిసంవత్సరం 10 వేల ఎకరాలలో వరి సాగుచేస్తారు. ఈ సంవత్సరం రెండు వేల ఎకరాలలో మాత్రమే వేశారు. అందులో 500 ఎకరాలలో పూర్తి పంట రావచ్చు. ఎనిమిదివేల ఎకరాల మాగాణి భూమి బీడుగా వుండిపోయింది.

జొన్న 24 వేల ఎకరాలలో వేయబడింది. ఇకనైనా వర్షం లేకుంటే పూర్తిగా దెబ్బతిని పోతుంది.

2 వేల ఎకరాలలో మిరపచెట్లు వేయబడినాయి. బావులలో నీరు చాలినంతగా లేవు. వర్షంకురిసి, బావులకు నీరువస్తే తప్ప, మిరపతోటలూ ఎండిపోయే ప్రమాదంవుంది.

పశువుల నీళ్లూ ఎండిపోతున్నవి. పశుగ్రాసానికి అప్పుడే ఇబ్బంది పడుతున్నారు. కూలీలకు పనులులేవు; పట్టణప్రాంతాలకు వలసపోతున్నారు. అసలే మెట్టప్రాంతం; అందులో క్షామం. కరువుపనులు ప్రారంభించాలి; చౌకధాన్యం డిపోలు పెట్టాలి; పశుగ్రాసం వుచితంగా సరఫరాచేయాలి. శిస్తులు, ఋణాల వసూళ్ళు నిలపాలి.

రాపూరు - ముఖ్యమంత్రికి నివేదిక

శాసనమండలి సభ్యుడు శ్రీ దేగా రామగోపాలరెడ్డి, భూమి తనఖా బ్యాంకి అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు గారలు- రాపూరు కాటక పరిస్థితిని వివరిస్తూ, తాలూకాను శాశ్వత క్షామప్రాంతంగా ప్రకటించవలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేస్తూ నివేదిక సమర్పించారు. బావులలో పుష్కలంగా నీళ్ళులేక, ప్రాణాధారమైన నిమ్మతోటలు నిలువునా ఎండిపోయే ప్రమాదం తటస్థించిందని వివరించారు.

శిస్తులు, అన్నిరకాల అప్పు బకాయిల వసూళ్లు ఆపాలని; నిల్చివున్న ఇరిగేషన్ పనులన్నీ ప్రారంభించాలని; రైతులు తమ బావులు లోతుచేసుకొనుటకుగా రాపూరు భూమి తనఖా బ్యాంకి ద్వారా రిగ్గులు, పవర్ డ్రిల్లులు ఇవ్వాలని వీరు సూచించారు.

మరికొన్ని సూచనలు

రాపూరు తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ మలిరెడ్డి జయరామ రెడ్డి తాలూకా కరవు పరిస్థితులను వివరిస్తూ;

ఏం వ్రాయమంటారు

(నారపరెడ్డి)

అయ్యా! యేమి వ్రాయమంటారు
ఈ కాలం రైతుగోడు ఎవరువింటారు
విన్నా మా బాధ ఎవరుతీరుస్తారు
పెట్టుబడిదారీ సోషలిజా న్నెవరుమారుస్తారు

విచ్చి విచ్చి ఎండిన కళ్ళలా
పంటకాలువ లెండిపోయినవి
పుసిగట్టిన కంటిరెప్పల్లా
కాలువకోవలు తెల్లబారిపోయినవి

మాలాడ్పక్క పేదరైతు పొలంలా
తెగులు పురుగులు చేనుమేస్తే
ఎండ కూలిపోతున్న పైరునుజూచి
బిడ్డలౌతున్న పేదరైతు గుండెలా
పంటపొలాలు నెర్రెలువాసినవి

కె. సి. కెనాల్ నీరుతెస్తారు గొప్పవారు
ధనస్వాములు భూస్వాము లీనాడు
సోషలిజం పేదలకు పంచుతున్నట్లు
బక్కరైతుల పొలాలకు పారిస్తారునీరు

ప్రజాస్వామ్యానికి సోషలిజానికి
అంటు గడుతున్నవారు
రైతుస్వామ్యాన్ని సమాధిజేయడానికి
గోతులు త్రవ్వుతున్నారు.

ఇంకా మా గోడు వినిపించమన్నారు
ఆదుస్తారా తీరుస్తారా చెప్పండిమీరు!

కొన్ని అదనపు సూచనలు చేశారు. విద్యుచ్ఛక్తికి సంబంధించి ఆయన సూచన సముచితంగావుంది. మీటర్ రేట్లు, యూనిట్ రేట్లు పాత రేట్లకి తగ్గించాలని; బావులలో తగినంత నీరులేక అవసరమైనంతగా తోడుకునే వీలులేదుకాబట్టి మినిమం గ్యారంటీని సడలించాలని జయరామరెడ్డిగారు కోరుతున్నారు. ఇది చాల అవసరమని మా అభిప్రాయం. గత సంవత్సరంవలెనే రిజర్వు ఫారెస్టు పశువులమేత పుల్లరిని రద్దుపరచాలనికూడా జయరామరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆత్మకూరు తాలూకా

ఆత్మకూరు తాలూకాలో కాటక పరిస్థితి హృదయ విదారకంగా వుందని శ్రీ గంగవరపు తిరుపతినాయుడు వ్రాస్తున్నారు. ఈ విపత్తునుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం అన్నివిధాల సహాయపడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆత్మకూరు తాలూకాను కాటకాలనుండి రక్షించడం ఒక్క సోమశిల ప్రాజెక్టువల్లనే సాధ్యమనిచెప్తూ; ఆ ప్రాజెక్టు పడుతున్న పాట్లను సమీక్షిస్తూ; సోమశిల ప్రస్తుతపు స్కీములో ఆత్మకూరు చేర్చబడ లేదనీ,డ్యాం ఆత్మకూరు తాలూకాలో కట్టి, కాలువలు మాత్రం సంగం నుండి తీయడం; డ్యాం తమది, నీళ్లు ఇంకొకరిది కావడం క్రూరమైన అన్యాయమని; డ్యాం నిర్మించినప్పుడు శ్రీశైలం నీళ్లకోసం వేచివుండకుండా, కాలువలుత్రవ్వి ప్రవాహపు నీళ్ళ చెరువులకు పారించుకునే వీలు కల్పించాలని తిరుపతి నాయుడుగారు కోరుతున్నారు.

ఆత్మకూరు - కొన్ని గ్రామాలు

ఆత్మకూరు తాలూకాలోని కొన్ని గ్రామాల పరిస్థితినిగూర్చి మా విలేఖరి ఇలా వ్రాస్తున్నారు-

వాసిలి చెరువు నిండ లేదు. 15 రోజులకు సరిపడే నీళ్లు వచ్చాయి. నాట్లు జరిగాయి. బొగ్గేరువక్క పైర్లప్రాణం ఇంజన్ల సహాయంతో నిలుపుతున్నారు; తక్కినవంతా ఎండిపోతున్నవి. ఆయిల్‌కు డబ్బు లేదనుకుంటుంటే, శిస్తు నిర్బంధాలు వచ్చి పడ్డాయి.

అత్మకూరు చెరువుకూడా ఎండిపోయింది. వీటి వెంబడి బావుల్లో ఎనిమిదోవంతు పండవచ్చు. మిరపచెట్లు ముడుచుక పోతున్నాయి; జొన్నా అంతే. ఇంకో వారం రోజులుచూచి బొందు కోసుకోవచ్చు

కోలగట్లలో ఫిల్టర్‌పాయింట్ల క్రింద 200 ఎకరాల వరివుంది. ఆయిల్ ఇంజన్ల క్రింద కొంతవుంది. అవి పండవచ్చు.

పెరమన రైతులు పీరాపేటికి ఇంజన్లు పెట్టుకొని తంటాలు పడుతున్నారు. పది రోజులకొక తడి నీరు పెట్టుకుంటున్నారు. తెగుళ్లు పోలేదు, పైరు బాగలేదు. ఈ గ్రామంలో మెట్టసాగు ఎక్కువ. జొన్న వేశారు. ఇకనైనా వర్షలేకుంటే ఆ పంట రాదు.

కుప్పూరుపాడు పరిస్థితి ఘోరం. నాటింది మొదలు నీళ్ళులేవు. కొంత కోసేశారు; కొంత పైరులో పశువులు తోలారు. జొన్న, మిరప సంగతి చెప్పనే పనిలేదు.

జంగాలదొరువు, మదారాబాదు, నీలాయిపాలెం గ్రామాల చెరువులకు నీళ్ళు రాలేదు; పోసిననార్లు ఎండబెట్టుకున్నారు. జొన్న నేలకు క్రుంగదీసుకొని పోతున్నది. ఇంకే ఆధారమూ లేదు. వస్తులే వీరికి గతి.

కొండమీద కొండూరులో అర్ధపంట రావచ్చు. మిరపచేట్లు వేసుకోలేక, నారు అమ్ముకున్నారు. పదునులేక జొన్న గిటకబారి పోతున్నది.

అనంతసాగరం చెరువు క్రింద, వీటి కాల్వలక్రింద పండవచ్చు. అంటే తాలూకాలో ఎనిమిదింట ఏడువంతులు కరవే నన్నమాట. ధాన్యం ధరలు గబగబ పెరిగి పోతున్నాయి. ఈ వారంలోనే పుట్టి 30,40 రూపాయలు పెరిగాయి.

ఉదయగిరి తాలూకా

ఉదయగిరి సమితి అధ్యక్షుడు శ్రీ పి. చెంచురామయ్య ఇలా తెల్పుతున్నారు—

10 వేల ఎకరాల వరి, 20 వేల ఎకరాల జొన్న, 25 వేల ఎకరాల అరుకఉలవ, 2500 ఎకరాల పొగాకు నిలువున ఎండిపోతున్నది. వీ చెరువులోను నీళ్లు లేవు. బావులలో నీళ్లు వున్నాయి కాబట్టి తోటల్లో రాగివేసే అవకాశముంది. కాని అదిస్వల్పం. ప్రజలు తిండిగింజలకు, పశువులు మేతకు ఇక్కట్లు పడవలసిరావచ్చు. ప్రభుత్వం కరవుపనులు ప్రారంభించి సహాయపడాలె.

వెంకటాచలం సమితి

నెల్లూరు తాలూకాలోని నాల్గు డెల్టా సమితి ఇది. శ్రీ సి. వి. శేషారెడ్డి అచ్చటి పరిస్థితి వివరిస్తున్నారు—

సర్వేపల్లి రిజర్వాయ పారుదలవుండే గ్రామాలు;సర్వేపల్లిఫిర్కాలోని ఇడిమేపల్లి, తిక్కవరప్పాడు; కనుపర్తిపాడు మినహా కనుపర్తి ఫిర్కా గ్రామాలు; మనుబోలు, ములుమూడి ఫిర్కాలోని మొత్తం గ్రామాలు ఈ సంవత్సరం తీవ్రమైన క్షామ పరిస్థితులను ఎదుర్కొబోతున్నాయి. మనుబోలు, పిడూరు, పిడూరుపాళెం, బద్వేలి, వెంకనపాళెం వగైరా కండ్లేరు పారుదలగ్రామాల్లో పూర్వం వర్షాభావపు సమయాల్లో కొద్దో గొప్పో వరి పండేది. ఈ సంవత్సరం ఆశలేదు. నాలుడెల్టా గ్రామాల్లో వర్షం తక్కువైన సంవత్సరాల్లో వరి పండక పోయినా, మెట్టపైర్లయినా పండేవి. ఈ సంవత్సరం సకాలంలో వర్షం లేనందువల్ల జొన్న వేయలేదు; వేసింది పదునులేక మొలకెత్తలేదు. అరిక వగైరాలు వెన్ను తిన్నాయి. వేసవినగ సరైన ఫలితం లేదు. కొన్ని చెరువులక్రింద ఆకొర్త వరివేశారు; రసాయనిక ఎరువులు పుష్కలంగావాడారు; పైర్లు ఏపుగా ఎదిగాయి; పొట్టకొచ్చింది. కాని నాశనమైపోతున్నది. రైతులు లోకున ఏడుస్తున్నారు.

ఇదివరకటి కరవు సంవత్సరాల్లో ఈ సంవత్సరంవలె అన్నిపైర్లూ పోలేదు. అదే ఈ సంవత్సరం భయంకర విషయం. ఈ విషమసమయంలో శిస్తు వసూళ్లకు దిగ్బంధించడం న్యాయంకాదు. కనుపూరుకాల్వ పూర్తికానిదే ఈ ప్రాంతానికి క్షామంనుండి విముక్తి లేదు.

సూళ్లూరుపేటతాలూకా

జిల్లాలో ఈసంవత్సరం ఎక్కువవర్షం కురిసింది ఈతాలూకాలోనే. అయితే దొరవారిసత్రం ఇవతలలేదు. తాలూకాలో 50 వేల ఎకరాల్లో వరివుంది; చాలాబాగుంది. ఆఖరున రెండుమూడు తడులు నీరు తగ్గి, పైర్లు బొందుపోతుందా అనే భయసందేహాలున్నాయి. నెర్రికాల్వక్రింద పండవచ్చు నంటారు. దొరవారిసత్రం ఇవతలి గ్రామాలు, అంటే మల్లాం నాయుడుపేట ప్రాంతాలతో పైర్లు దెబ్బతినక తప్పదేమో.

(వార్తలు ఇంకావున్నాయి-చోటులేదు!)

కూనిరాగాలు

లోకలిస్టు

(5 వ పేజీకొరవ)

చరిత్రకారులు మిమ్మల్ని క్షమించరు. పుస్తకాలకు సజీవసమాధి కట్టడం సంస్కృతి అన్పించుకోదు, సంస్కారం అనిపించుకోదు. అంతరించిపోతున్న ఈ లైబ్రరీని రక్షించండి. ప్రయోజనయోగకరంగా చేయండి.

అంతపెద్ద "పూర్ హవుసను నిర్వహించగలిగిన" మీరు ఇంతచిన్న లైబ్రరీని నిర్వహించలేక పోవడం బాధాకరమైన విషయం. ఒకవేళ మీరు అంతగా నిర్వహించలేకపోతే వాటిని నిర్వహించే సంస్థలకైనా దారాదత్తం చేయడం వుచితంగా వుంటుంది. కనీసం అదైనాచేసి పుణ్యం గట్టుకొంటారని ఆశించవచ్చునా?- ఇదీ- బహిరంగలేఖలో మీకు నేను విన్నవించుకోదల్చింది. చిత్తగించవలెను. ఇంతే సంగతులు- ఇట్లు- 'లోకలిస్టు'.

• • •

మనదేశంలో పత్రికల్లోని స్థలాన్ని రాజకీయ నాయకులు ఆక్రమిస్తున్నంతగా సాంస్కృతికవ్యక్తులు ఆక్రమించకపోవడం నాళవిధంగా అన్యాయమే. ఈ పరిణామాన్ని మనమెవరమూ ఇప్పట్లో అరికట్ట లేమేమో.

మూడువారాలక్రితం నటరాజరామకృష్ణ గారు నెల్లూరువస్తే అందుకు సంబంధించిన వార్తనే మేము ప్రచురించలేకపోయాము నెల్లూర్లో ఏదో నాట్యం అంటూ పుగులాడ్తున్నాడు నవ్యభారతీయుడు రాజారావు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీని మొదట్నుండీ గుత్తకుతీసుకునినడుపుతున్న పనల సూర్యచంద్రరావుగారి అధ్యక్షతన శ్రీ నటరాజ రామకృష్ణకు సన్మానం చేయించారు నవ్యభారతీయులు. రామకృష్ణగారు మాట్లాడుతూ- నృత్యలోకానికి, నృత్యపాఠానికి బాటలువేసి నాకు మొదటిసారిగా మార్గాన్ని చూపింది నెల్లూరు- అన్నారు. ఎవరికితెల్సు ఇప్పుడీ నెల్లూరు పాతచరిత్ర?

ఈ సందర్భంగానే నృత్యపోటీల్లో విజేతలైన కామ్రేడ్ అనంతరామయ్యగారి అమ్మాయి సమతా, సీతాలక్ష్మిలకు వర్రా కనకదుర్గగారు బహుమతులు అందజేశారు

• • •

ప్రతిసంవత్సరం సైన్సు ఎగ్జిబిషన్ అని జరిగేది ఈ సంవత్సరం సైన్సుఫేర్ అన్నారు. జిల్లాలోని ఉత్సాహవంతులైన సైన్సుటీచర్లున్న హైస్కూళ్లు చాలామటుకు వచ్చి కొన్ని సైన్సు ఎక్స్‌పెరిమెంట్లు చేసుకొచ్చి ప్రదర్శనలో పెట్టారు. వి. ఆర్. హైస్కూలు ఆవరణంలో నాలుగురోజుల పాటు ఈ 'సైన్సు సంత' జరిగింది. అసామగా వేలంవెర్రిగావచ్చి ఈ అపూర్వ సామూహిక ప్రదర్శనాన్ని తిలకించేందుకు జనం వాళకు తొక్కిడిగా రావందాడిగావచ్చారు. సైంటిఫిక్ స్పిరిట్‌కు ఇదెంత వరకూ దోహదంచేసిందో ఏమోగానీ తీరిగ్గా అభిరుచితో చూడాలనుకున్నవారి కలవకాశం లేకపోయింది. తిరువళ్ళికిగా వుండింది ఆ తొక్కిడి వాతావరణం.

ఉన్నంతలో మంచి ఇంప్రూవైజ్‌డ్ ఎక్స్‌పెరిమెంట్లు పెట్టారుకొందరు. బుచ్చిరెడ్డిపాళెం హైస్కూలు, కావలి, గూడూరు, అల్లూరువాళ్ళవి బాగుందినా యున్నారు. బుచ్చిటీచరు ఎం. బాలసుబ్బారావుగారు- హారతికర్పూరం వెలిగించగానే ఆటోమేటిక్‌గా తెర తొలిగే ఏర్పాటు, రేడియో బ్రాడ్‌కాస్టింగ్ వగైరాలు- వీటి వెనుకవున్న సైంటిఫిక్ ప్రిన్సిపుల్ ఎందరు గ్రాహ్యం చేసుకున్నారో ఏమోకానీ - చూడడానికి మాత్రం ఇట్లాంటివి, మరికొన్ని బాగుండినాయి. ఉన్నంతలో ఈమాత్రం ప్రతిభను ప్రదర్శించినసైన్సుమిత్రులను అభినందిద్దాం.

వి. ఆర్. హైస్కూలువారు ప్లేగ్రౌండ్స్‌లో అపోలో-11 నమూనాను తడికలతో కట్టిచూపారు. సైన్సును ఇంత క్రూడ్‌గా చూపడం మన దౌర్భాగ్యం. ఈ తడికల నమూనా తయారీకి 280 రూపాయలు ఖర్చుపెట్టడం అంతకంటే అన్యాయం.

చాకతోటచెట్లు

విక్రయ ప్రకటన

ఒంగోలుజిల్లా, కందుకూరు తాలూకా, ఉలవపాడు గ్రామములో వేంచేసియుండు శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానమునకు హక్కుఅనుభవమగుచుండు కరేడు గ్రామ సర్వే నెం 1287/1-2-3 లలో య 63-00 ట్లు భూమిలో పాలిభాగమునకు వేయబడి బాగుగా పెరిగిన చాకచెట్లను ఉలవపాడు గ్రామంలో 29-1-71 తేదిన మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానం ఆఫీసువద్ద బహిరంగ యాలంలో విక్రయించబడును. పాటదార్లు పై 4 పాట్లు భూమికి ప్లాటు 1-కి రూ 1000 లు, (అక్షరములా వెయ్యి రూపాయలు) డిపాజిట్టు చెల్లించవలసియుండును. యాలం షరత్తులు దేవస్థానము ధర్మకర్తగారిని అడిగి తెలుసుకొనవచ్చును.

దేవరపల్లి వరదాయమ్మ,
హెరిడిటరీ ధర్మకర్త.

నర్సీపట్నం డి॥ ము॥ కోర్టులో

E P. 179 of 70 O. S. 77 of 69

మామిడి కళ్యాణం —డి. హో.
కసవరాజు రామునాయుడు —జె.డి.ఆర్.
కసవరాజు రామునాయుడు S/o కన్నయ్య సా॥ కొరిశసింగి, నర్సీపట్నం తాలూకా, విశాఖజిల్లా.

పైనెంబరు అమలులో డి. హో. జప్తి షెడ్యూలు విక్రయ ప్రకటనముక్క పరతులను నిర్ణయించుటకుగాను 19-1-71 తేదికి పైకోర్టులో వాయిదా అయివున్నది. కాగా ఆరోజున నీకేదైనా అక్షేపణలున్న యెడల పైకోర్టువారిసముఖ హాజరై ఆరోజు ఉదయం 11 గం.కు తెలుపుకొనవలెను. లేనియెడల నీవుగైరుహాజరుగా తీర్పుకాగలదు.

—వి. వి. మల్లిఖార్జునరావు.
డిక్రీహోల్డరు అడ్వకేటు.

శివారెడ్డి పద్యాలు

మాగుంట

ఎదుట రావలంటె బాధ యనిపిస్తా,
దరిదినాలు పైన దవ్వగాలి,
కాని కొన్నికొన్ని కార్యాల విషయాల్లొ
పోకపోతె పిల్ల పాకుజెప్పి-

కన్నుగవకు విందు కళ్యాణకూటమ్ము
వేల్పుజలం నాకు కాలుమోప
పిలుగాల అట్టె వినుపిడి వెగసింది
కార్తమోత, నాటుకవిక మేత.

వెన్నెలసోగకు, పింగడ
జున్నుపాలు స్నేహాలతకు జోడుయాడు సం
పన్నుంజెన్న సుధాకరు
దన్నట, భూలోకస్వర్గమంటె యిదిరా!

దొడ్ల

దొడ్ల వేణిరెడ్డి గొరబిడ్డ వరదయ్య
అందమైన లిద్ది అమృతవల్లి,
మల్లెమాలతల మంచిసంబంధమ్ము
వేడివేడికాఫి వెచ్చదనము.

ఆస్తిపాస్తులున్న నైశ్వర్యమంతున్న
అతివిద్దలంటె అగు గుండె,
ఐక్యశోభలయ్యె కలమేలుకున్నావు
వెంకరామిరెడ్డి! ఎంతొనయము.

సరిగంచు పేటురవికలు,
విరిమల్లెలు, వాలుజడలు, వెన్నెలజనిత
నిరసించు ముద్దుమోములు
అరరే ఏమందు పెళ్లి యౌన్నత్యమ్ముల్!

నల్లపరెడ్డి

ముద్దుల రాధాకృష్ణుడు,
సద్దచరిత మా సునీత సూసాద్యా పి
దిద్దుకు వొకటే అచ్చెర
వుద్దె లలేవుంది కాఫి వుప్మాదేంటి!

కవిక నాకెగాదు కాఫీ పలారాల
పైన ఆశ, మోజు పాలకులకు
ఆంధ్రమంత్రులకును ఆపేక్ష, హైస్కూల్లొ
తలుపుదెబ్బ చూశ తప్పుదేశ!

అందలమ్ములేదు, ఆలివేణి గనుపీదు,
కంకణాలు వలుగు కానరావు,
వొక్కపూట పెళ్ళి వున్నట్లె తిన్నట్లె
ముదిరి నాగరికము ముందుకొచ్చె!

కీ. శే. పొన్నలూరు

పొన్నలూరుదాత పోయినాడు చెయిజారి,
ఆప్తబంధు బిదిక అరిగె దివిక,
విడవలూరు శోక అడుగంటిపోయినట్టె,
అంతరించినట్టె కొంతకొంత.

కీ. శే. దరిమడుగు కామయ్య

భారవి రచయిత, కవితా
ధారలు స్రవియించు మాదు
'దరిమడు'గయ్యో!
జేరెనె స్వర్గము, మృత్యువు
జారి బడినె యింతలోనె జానెనెలనువుల్.
—శివారెడ్డి.

★ ★ ★

పండితుడు సత్కవీంద్రుడు
నిండు యశోధనుడు పూజ
నీయుడు మా మి
త్రుండు దరిమడుగు కామయ
యుండుండని మాకు చెప్పి
యుర్వర బాసెన్.
చదియించినావు భారవి పండితులుమెచ్చి
ప్రస్తుతింపగ రసబంధురముగ;
బోధించినావు సంపూర్ణ విజ్ఞానము
విద్యార్థిలోకంబు వినుతులెసగ;
స్థాపించినాడవు శక్తిసామర్థ్యము
లొప్పించ నొకపెద్ద విద్యుద్వనము;

వదసినాడవు కొంతప్రాయంబు మందిరిన
పిదప నాశ్వర మంచిపిల్లవాండ్ర;
గౌరవంబు ప్రియము కరుణయు మున్మిరి
గొనగ జూచినావు కూర్మినన్ను;
నిన్ను విడువలేక నీతోడ రాలేక
నిలిచియున్నవాడ నేలమీద.

పుస్తకంబు శిష్య పుంజంబు విడనాడి
వనము పిల్లవాండ్ర వదలిపెట్టి
స్వర్గ సుఖముగోరి చన నీకు మనసెట్లు
లొప్పెనయ్య మాకు జెప్పవయ్య.

—చల్లా రాజభూపాలరెడ్డి.

ఈవారం విశేషాలు

(2వ పేజీ తరువాయి)

ఈరోజు (శుక్రవారం) వార్తనుబట్టి మరో ఆరుగురు చనిపోయినట్లు, వీరిలో వొక వున్నతాధికారి బాయిలర్స్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టరు ఎస్. కె. ఘోష్ అనే ఆయన నక్సలైట్ల కత్తిపోట్లకు హరీ మన్నాడు.

కామరాజ్, నేనూ వొకటి

కామరాజు-నేనూ వొకటి. ఇకమీదట మేమిద్దరం కల్సి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కల్సిపనిచేస్తాం-అన్నారు మొన్న రాజాజీ తన 93 వపిట. నమ్మినవిష యాన్ని గాంధీజీతప్ప మన దేశంలో ఇంకెవ్వరూ ఇంత ధైర్యంగా ప్రకటించ లేరేమో.

వీళ్లిద్దరూ ఇటీవలవరకు ఉత్తర దక్షిణ ధృవాలు. రాజాజీ మద్రాసు ముఖ్యమంత్రి కాకుండా ప్రతిఘటించినవాడు కామరాజ్. కామరాజ్ బలాన్ని అడ్డుకోవ్రయత్నించిన వాడు. రాజాజీ విషయంలో గాంధీజీకూడా కామరాజ్‌ను అభిశంసించిన సందర్భం లేకపోలేదు. 'క్లిక్' అనేమాట మొదట వచ్చింది- ఈ రాజాజీ-కామరాజ్ రాజ కీయాల్లోనే. ఇంతటి రాజకీయ బద్ధశత్రు వులుగా వుండిన రాజాజీ-కామరాజ్‌లు మేమిద్దరం వొకటే అంటున్నారంటే ఆశ్చర్యంగానేవుంది. ఇందిరమ్మకు ఎదు రుగా పోరాటం ఎంత తీవ్రస్థాయిలో జరగబోయేదీ విదితంకాగలదు. ఇట్లా ప్రకటించగలిగిన సహృదయత-స్వార్థ రాహిత్యత-చిత్తశుద్ధి రాజాజీకే చెల్లింది.

రాజీనామాలు, అవీయివీ

ఇటీవల లక్నోలో సిండికేట్ కాంగ్రెస్ వాళ్లు- స్వతంత్ర, జనసంఘంతోకల్సి ఐక్య సంఘటన ఏర్పర్చే విషయమై ఆమోదిం చిన రాజకీయ తీర్మానం విషయమై గుజ రాత్‌లో పెద్దయెత్తున వొక 'రియాక్షన్' వచ్చింది. ఇద్దరు మంత్రులు జస్వంత్ మెహతా, చిమన్‌భాయ్‌పటేల్ రాజీనామా లిచ్చారు. కేంద్రంలో మాజీవాణిజ్యమంత్రిగా వుండిన మనూభాయ్‌షాకూడా సిండికేట్‌కు రాజీనామా ఇచ్చాడు. మరో మాజీ కేంద్ర మంత్రి తైఖల్లాల్‌హాథీకూడా ఇదే త్రోవ తొక్కబోతాడంటారు. సౌరాష్ట్రలోకూడా పెద్దయెత్తున రాజీనామాలు యిచ్చారు. వీళ్లంతా క్రమంగా మళ్ళీ ఇండికేట్‌కే వెళ్తారు, సందేహంలేదు. ఈ దెబ్బతో గుజ రాత్‌లోని సిండికేట్ హితేంద్రదేశాయ్ ప్రభుత్వం గోయిందాకొట్టదుగదా.

బీహార్‌లో ముఖ్యమంత్రి దరోగాప్రసాద్ రాయ్ గోయిందాకొట్టినట్లే. ఇద్దరుమంత్రులు రాజీనామా యిచ్చారు- ఒక జార్ఖండ్ మంత్రి, బికెడీ మంత్రి రాజీనామాయిచ్చి తప్పుకున్నారు. బికెడీలు దరోగారాయ్‌ని సపోర్టు చేయంపొమ్మంటున్నారు. పోటీ పి. ఎస్. పి. వాళ్లు, శోషితదళ్‌వాళ్లు వగైరాలంతాకల్సి మంత్రివార్గానికి వ్యతి రేకంగా 'మినీ ఫ్రంట్' ఏర్పాటుచేసి వున్నారు. దరోగాప్రసాద్‌పై విశ్వాస తీర్మానం ఈరోజోరేపో అసెంబ్లీలోచర్చకు రానున్నది.

ఇండికేట్ కాంగ్రెస్‌నుంచి కేంద్ర మాజీ ముఖ్యమంత్రి భానుప్రకాశ్ సింగ్ రాజీనామా యిచ్చాడు, సిండికేట్లో చేర్తారో ఏమో. ఏమిటో ఈ రాజీనామా పరం పరలతో పార్లమెంటు పరిస్థితి అగమ్య గోచరంగా వుంది.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివా దమై మూడేళ్లక్రితం వచ్చిన మహాజన కమిటీ రిపోర్టు ఈరోజు పార్లమెంటుకు సమర్పించబడుతున్నదట. ఔరా! ఇందిరా గాంధీ రాజకీయాలు.

జనవాణి

(2 వ పేజీతరువాయి)

ఆర్. సి. ఎస్. అనే వుత్తమతరగతి యోగ్యతాపత్రంగా ఇచ్చేపద్ధతి ఆరంభ మైంది.

మన ఈ శస్త్ర వైద్యుడు 'ఈస్టు ఇండియా కంపెనీ' వారి వైద్యశాఖలో అసి స్టెంట్ సర్జనుగా 1797 లోనే ప్రవేశించి 1799 లో ఇంగ్లీషువారికి టిప్పుసుల్తానుకూ మధ్య జరిగిన మైసూరు యుద్ధకాలంలో రణరంగంలో పాల్గొనివున్న సర్జన్. 1805 లో వీరికి 'సర్జన్' అనే వున్నత పదవి వొసగబడింది. మద్రాసు రాష్ట్రం లోని సైనిక వైద్యశాల జాబితాలో ఈయన పేరు 'సర్ జాన్ గ్రాంట్' అని వ్రాయబడి వుండడంగమనార్హం. ఈతను నెల్లూరుకు ఎందుకు వచ్చిందీ ఏ కారణం వలన 1814 జనవరి 24 తేదిన మరణించినదీ, ఈయన్నుగూర్చిన ఇతర వివరాలను సేక రించవల్సివుంది.

హైదరాబాదు —డి. వి. సుబ్బారెడ్డి

▲

తిరుమల–గూడూరు బస్సులులేవు!

అయ్యా నవంబరు 20 తేదినుండి తిరు మల–గూడూరు బస్సులులేవు. కారణం ఏమిటో బోధపడ్డంలేదు. గూడూరు యాత్రికులు బాధపడ్తున్నారు.

చెన్నూరు —డా॥ టి. ఆనందరావు

▲

శ్రీహరికోట పునరావాసం

శ్రీహరికోట దీవుల్లో కేంద్రప్రభుత్వం వారు కొన్నికోట్ల ఖర్చుతో రాకెట్ కేంద్రాన్ని నెలకొల్పబోతున్నారు. ఇది సంతోషించతగిన వార్తే. కాని ఇక్కడ అనాదిగా స్థిరనివాసమేర్పర్చుకున్న ప్రజల పునరావాస విషయంలో ప్రభుత్వం వుదా రంగా వ్యవహరించకపోవడం మంచిది కాదు.

ఈ ప్రాజెక్టు ప్రారంభదశలోను, ముగి సిన తర్వాతను యీ కేంద్రంలో ఎంతో మందికి ఉద్యోగాలు లభించవచ్చు. పునరా వాసంలో వొకభాగంగా యీ దీవుల్లోని ప్రజలకు కొందరికైనా యీ కేంద్రంలో వుద్యోగాలు (కనీసం నాన్‌స్కిల్డ్) వారి అర్హతలనుబట్టి యివ్వగలిగితే బాగుంటుంది గదా.

ఈ కేంద్రానికి సంబంధించి ఆఫీసు గుమాస్తా వుద్యోగాలు మొదలు నిపుణులు కూడా కావాలంటూ పత్రికల్లో ప్రకటనలు జరుగుతూనే వున్నాయి. వీటిల్లో ఎవరికి వుద్యోగావకాశాలు ఏర్పడబోతాయో చూడాలి. స్థానిక ప్రజలకు కనీసం క్రింది తరగతి వుద్యోగాలు లభించేట్లు చేసేందుకు మన నాయకమ్మన్యులేమైనా కృషి చేస్తు న్నారా? చేతులు కాలినతర్వాత ఆకులు పట్టుకుని లాభంలేదు. ఇప్పటినుండి కల వెల్పుకోవడం అవసరం.

మద్రాసు —ఎన్. ఆర్. రెడ్డి.

పల్లెలు

(5 వ పేజీ తరువాయి)

పొదిలి కరవురాయబారం

పొదిలి సమితి సమావేశం 9 తేది ఎస్. కాశిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. బడ్జెట్‌ను బి. డి. ఓ. శ్రీ బి. జె. శామ్యూల్ ప్రవేశపెట్టారు; సభ్యులు ఆమోదించారు.

సమితి ప్రాంతంలో కరవు పరిస్థితిని సమీక్షించి, సమితి ఏరియాను శాశ్వత క్షామప్రాంతంగా ప్రకటించి, కరవు నివా రణ పనులు చేపట్టి, ప్రజలను కరవుబారి నుండి కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

9 తేది పొదిలి తాలూకాలోని వేలాది రైతులు కూలీలు పొదిలిలో మకాంచేసి వుండిన ఒంగోలు కలెక్టరు శ్రీ పి. కె. దొర స్వామిని కలసుకొని, కాటక పరిస్థితులు వివరించి, వినతి పత్రాలు ఇచ్చుకున్నారు. కందుకూరు ఆర్. డి. ఓ. శ్రీ పి. ఎస్. వరప్రసాదరావుకూడా కలెక్టరుతో బి వుండినారు.

పొదిలిని క్షామప్రాంతంగా ప్రకటించా లని; నాగార్జునసాగర్ కుడికాల్వ మట్టి పనులు ప్రారంభించి, ప్రజలకు భృతి కల్పించవలసిందని; తిస్తురెమిషన్ ఇచ్చి, అప్పులవసూళ్ళు ఆపవలసిందని ప్రజలు కలెక్టరుగారికి విజ్ఞప్తిచేశారు. —బి. వి.

కందుకూరు వార్తలు

శ్రీ కేశవదాస్‌జీ 6 తేది కందుకూరు విచ్చేశారు. శ్రీ మానుగుంట ఆదినారాయణ రెడ్డిగారి 'సౌభాగ్య' విశ్రాంతి భవనంనుండి కేశవదాస్‌జీ జనార్దనస్వామి ఆలయానికి వుత్సవంగా తీసుకపోబడినారు. ఆలయం వద్ద సదాశివశాస్త్రి, పద్మనాభశాస్త్రిగారల స్వస్తివచనాలతో, పూర్ణకుంభంతో దేవాల యాధికారులు స్వామీజీని సన్మానించారు. జనార్దనస్వామి దర్శనానంతరం స్వామీజీ కాలేజి ఆవరణంలో ఏర్పాటుచేయబడిన బహిరంగసభకు వచ్చారు.

హారతి సమర్పణంతో కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ రేబాల లక్ష్మీనరసా రెడ్డిగారు స్వామీజీని సదస్యులకుపరిచయం చేశారు. ఆహ్వానసంఘం పక్షంగా శ్రీ ఎం. రఘురామశాస్త్రి కేశవదాస్‌జీకి సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ దివి పిచ్చయ్య చౌదరి పంచాయతీ పౌరసన్మానం జరి పారు. ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణస్వామి, కాలేజి అధ్యాపకులు విద్యార్థులు, ఇతర విద్యాసంస్థలవారు కేశవదాస్‌జీని పూల మాలలతో పూజించారు. ఆహ్వాన సంఘం పక్షంగా శ్రీ బొట్లగూడూరు వెంకటేశ్వర్లు రూ 250 లు, శ్రీ బత్తిన నరసింహులు నాయుడు రూ 116 లతో స్వామీజీని సత్కరించారు.

కేశవదాస్‌జీ భక్తి విశిష్టతనుగూర్చి రామాయణ కథలను వుదహరిస్తూ సమ్మోహనంగా వుపన్యసించారు. క్రమ శిక్షణతో, ఆధ్యాత్మిక చింతనతో మానవ జాతి ఔన్నత్యానికి తోడ్పడమని ప్రబో ధించారు.

కందుకూరు స్టేట్ బ్యాంకి రైతులకు అమోఘంగా సేవ చేస్తున్న దనిచెప్తూ, ఏజంటు శ్రీ ఎస్. కుప్పుస్వామి, ఫీల్డ్ ఆఫీ సరు శ్రీ ఎ. రాధాకృష్ణయ్య తదితర సిబ్బందిని అభినందిస్తున్నాడు- ఒకన్యాయ వాది.

ఈ సంవత్సరం క్రాప్ లోన్ల క్రింద షుమారు 19 లక్షలు, టరమ్ లోన్లక్రింద 12 లక్షలు ఇవ్వబడినాయని; 1500 మంది రైతులకు ఋణసౌకర్యం కల్గించబడిందని, 25 గ్రామాలవారు సహాయం పొందగలిగా రని; దత్తతతీసుకున్న పూళ్ళపాలెంలోనే $2\frac{1}{2}$ లక్షల వరపతి సౌకర్యం కల్గించ బడిందని; మాగాణి రైతులు అంతముందుకు రాకపోయినా, పొగాకు రైతులు స్టేట్ బ్యాంకి సహాయాన్ని బాగవుపయోగించుకో గలిగారని తెల్పుతూ; స్టేట్‌బ్యాంకి ఈ సహాయంవల్ల 5 రూపాయల వడ్డీకి అప్పు తెచ్చుకొనేబాధ రైతులకు తప్పిపోయిందని ఆ న్యాయవాది వ్రాస్తున్నారు. ట్రాక్టర్లు, ఇంజన్ల కొనుగోలుకు; బావుల త్రవ్వకానికి; బ్యారన్ల నిర్మాణానికికూడా బ్యాంకి అప్పు లివ్వాలని వారు కోరుతున్నారు

బ్యాంకికి ప్రస్తుత భవనం చాలదని; ఇన్‌స్పెక్షనుకు అనువుగా ఒకజీపు మం జూరు చేయాలని; సిబ్బందిని పెంచవలసి వున్నదని సలహాయిస్తున్నాడు.

సూళ్ళూరుపేట సమితి

సమితి సర్వసభ్య సమావేశం శ్రీ బద్దె పూడి పేరారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. బి. డి. ఓ. శ్రీ రామ పిచ్చిరెడ్డి బడ్జెటును ప్రతిపాదించగా ఆమోదించబడింది.

కావలి, ఆత్మకూరు, ఉదయగిరి తాలూ కాల వలెనే సూళ్లూరుపేటనుకూడా వెనుక బడిన తాలూకాక్రింద పరిగణించి, దాని అభివృద్ధికి ఆర్థికసహాయం చేయవలసిందిగా కలెక్టరుగారిని కోరుతూ తీర్మానించబడింది. సమితిప్రాంతంలో రెండు పశువైద్యశాలలు నెలకొల్పుటకు నిర్ణయించబడింది. కేనాటి సుబ్బారెడ్డి (మావిళ్ళపాడు), పెల్లేటి శేషా రెడ్డి (శ్రీదనమల్లి), లింగారెడ్డి పీరాస్వామి రెడ్డి (యేకొల్లు), వాకాటి సుబ్రహ్మణ్యంరెడ్డి (మీజూరు), టి. సుందరరామరెడ్డి (వెన్న వరత్తూరు) గారలు పశువుల ఆస్పత్రి తమ గ్రామంలో నెలకొల్పేట్లయితే, రూ 1500లు విరాళము, వుచిత భవనవసతి సమ కూర్చుటకు ముందుకువచ్చారు.

కోడూరు వార్త

పేదసాద ఇళ్ళపన్నులు రైట్‌ఆఫ్ చేసి నందుకు బిల్లుకలెక్టరును డి. పి. ఓ గారు పదిమందిలో పట్టుకొని నానా దుర్భాష లాడారు అని ఒకవిచారం. అతను సెవన్తు ఫారం పాసై, బి. ఎ. ప్రయివేటుగా చదువుతున్న వ్యక్తి. అటువంటివాణ్ణి ఆవిధంగా అంత అమర్యాదకరంగా మాట్లాడడం భావ్యమా అని ప్రశ్న.

మమ్మల్నేమి తీర్పు చెప్పమంటారు చెప్పండి!

అవీ - ఇవీ

● తూర్పు కంభంపాడును గూర్చి 'జమీన్‌రైతు' లో వచ్చినవార్త కాస్తసత్ఫలి తాన్ని కల్గించిందని "ఒకపౌరుడు" వ్రాస్తు న్నాడు. సంతోషం!

● కోవూరు సమితి బడ్జెట్ గత 17 తేది ప్రవేశపెట్టబడి ఆమోదింపబడింది. ఎం. ఎల్. సి. సింగరాజు రామకృష్ణయ్య గారు, కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ల ప్రభావం సమితి బడ్జెటుమీద పడింద న్నారు. కమ్యూనిస్టు సభ్యులు ఎం. కృష్ణ ప్రసాద్, జి. రామచంద్రారెడ్డి, ఎం. చిదం బరం గారలు అభివృద్ధి కార్యక్రమాలకంటే, సిబ్బందిజీతాలకే మొత్తంఎక్కువే అన్నారు. అంతకుముందు తెలిసినట్టులేదు పాపం! జిల్లా వెటరినరి ఆఫీసరు డాక్టరు మధుసూ దనరావుకూడా వుపన్యసించారు.

● కలిచేడు పంచాయతీ కొత్త అధ్యక్షు డైనా గ్రామాభివృద్ధి కార్యాలపట్ల శ్రద్ధ వహించాలని ఒక కార్డు విజ్ఞప్తి. అంటే పాత ప్రెసిడెంటు ఏమి చేయలేదనా?

● కోవూరుతాలూకా కొత్తపంగల్లులో పంచాయతీ ఎన్నిక పర్యవసానంగా జరి గిన కొట్లాటలలో చక్కా పిచ్చయ్య దావుకు కారకులని 37 మందిమీద మోపబడిన నేరాన్ని జిల్లా సెషన్సుజడ్జి శ్రీ కె. వెంకట రంగయ్యగారు విచారించి, రుజువుకాలేదని కొట్టివేశారు. ప్రాసిక్యూషనుకు శ్రీ కొండా రామచంద్రారెడ్డి ముద్దాయిల పక్షంగా శ్రీ వి. వి. రమణారెడ్డి, శ్రీ వి. అనంత రామయ్య వాదించారు.